www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి

ఆదివారం | 13-1-2019 | పేజీలు: 16 + 20 + 32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: రూ. 8.00 | సంపుటి: 59 సంచిక: 269 | శ్రీవిళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు, పుష్యమాసం, శుక్లపక్షం; తిథి: సప్తమి రా. 11.43 తదుపరి అష్టమి; నక్షత్రం: ఉత్తరాభాద్ర ఉ. 11.07 తదుపరి రేవతి; వర్జ్యం: రా. 12.00-1.43; దుర్ముహూర్తం: సా. 4.26-5.10; అమృతఘడియలు: తె. ఉ. 7.35; రాహుకాలం: సా. 4.30-6.00; సూర్యోదయం: 6.54; సూర్యాస్తమయం: 5.54 | విజయవాడ సిటీ*

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai



మైదాన్
MYDAN
విజయవాడ • ఆదివారం 13 జనవరి 2019

ఫార్ములా వన్ కార్ రేసింగ్‌ల గురించి తెలుసు.. మోటార్ సైకిల్ పోటీల గురించి తెలుసు.. సైకిల్ రేసింగ్‌ల గురించి తెలుసు.. వాటర్ సర్ఫింగ్ గురించీ తెలుసు.. కానీ కార్లు, మోటార్ సైకిళ్లు ఎడారుల్లో ఇసుక దిబ్బల గుండా, కొండకోనల్లో రాళ్ల నడుమ, జర్రున జారిపోయే బురదలో సాగుతూ, క్షణక్షణం ప్రమాదం అంచున సాగే రేస్ ఒకటుంది. అదే డకార్ ర్యాలీ. కార్లు, బైక్‌లు, క్వాడ్‌లు, యూటీవీలు, ట్రక్కుల విభాగాల్లో జరిగే ఈ రేస్ అంటే ప్రాణాలతో చెలగాటమే.

ప్రాణాలతో చెలగాటం





క్వాడ్ రేస్

(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)

డకార్ రేస్

సాధారణంగా కారు లేదా మోటార్ బైక్‌ల రేస్‌లు జరుగుతుంటాయి. కానీ ఐదు రకాల వాహనాలతో వందలాది మంది రేసర్లు తలపడడమే డకార్ ర్యాలీ ప్రత్యేకత. ఫ్రెంచ్ మీడియా గ్రూప్ ఈపీఏ (ఎడిషన్స్ ఫిలిప్పే అమౌరీ)కి చెందిన అమౌరీ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ (ఏఎంఓ) ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే డకార్ ర్యాలీ పూర్తిగా ఆఫ్ రోడ్ రేస్.

ఆవిర్భావం ఇలా..

ఫ్రెంచ్ మోటార్ సైకిల్ రేసర్ థియరీ సబిన్ ఆలోచన నుంచి పుట్టిందే ఈ డకార్ ర్యాలీ. 1976లో సబిన్.. అబిద్జో ర్యాలీలో పాల్గొంటున్న సమయంలో ఆఫ్రికా ప్రాంతంలోని తెనెరె ఏడారిలో తప్పిపోయాడు. అది అతడికి ఎంతో థ్రిల్లింగ్‌గా అనిపించింది. మాడు అదరగొట్టే ఎండ, కిలోమీటర్ల మేర ఇసుక, బైక్‌లు దూసుకుపోతుండగా వెనుక ఇసుక తుపాను మాదిరి దుమ్ము, తోటి రేసర్లు తప్ప మరో మనిషి కన్పించని ఒళ్లు గగుర్పొడిచే పరిస్థితి. ఇవన్నీ సబిన్‌కు ఎంతో నచ్చాయి. దాంతో రేస్‌లకు ఎడారిని మించిన ప్రాంతం మరొకటి లేదన్న నిర్ణయానికొచ్చాడు. అలా 1979లో రూపుదిద్దుకొందీ డకార్ ర్యాలీ. ఆ ఏడాది తొలిసారి పారిస్ నుంచి సెనెగల్ రాజధాని, అట్లాంటిక్ సముద్ర తీర ప్రాంతమైన డకార్ వరకూ 10వేల కిలో మీటర్లు సాగింది డకార్ ర్యాలీ. మొదట దీనిని పారిస్-డకార్ ర్యాలీగా పిలిచారు. తర్వాత డకార్ ర్యాలీగా స్థిరపడిపోయింది. ఆరంభ సీజన్‌లో 182 వాహనాలతో ర్యాలీ మొదలైనా డకార్ చేరుకొనేసరికి కేవలం 74 మంది రేసర్లే పోటీలో మిగిలారు. ఇక అప్పటినుంచి ఇప్పటిదాకా మధ్యలో 2008లో మినహా డకార్ ర్యాలీ నిర్విఘ్నంగా సాగుతోంది. టెర్రరిస్ట్ దాడులు జరిగే అవకాశముందన్న హెచ్చరికతో 2008లో రేస్‌ను నిలిపివేశారు. ఆ మరుసటి ఏడాది నుంచి డకార్ ర్యాలీ దక్షిణ అమెరికాకు మారింది. 10 రోజుల పాటు సాగే ఈ ర్యాలీలో రోజుకు దాదాపు 800 నుంచి 900 కి.మీ.ల మేర రేస్ జరుగుతుంది.

ఏయే విభాగాల్లో..

మొట్టమొదటి (1979) ర్యాలీ కార్లు, బైక్‌లు, ట్రక్కులతో మూడు విభాగాల్లో మొదలైంది. 2009లో క్వాడ్స్ విభాగం (నాలుగు చక్రాల మోటార్ సైకిల్), 2017లో యూటీవీలు వచ్చి చేరడంతో ఇప్పుడు మొత్తం ఐదు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నారు.

పోటీ తీవ్రం..

ఈ రేస్‌లో పోటీ డ్రైవర్ల నడుమే అయినా..అసలు పోటీ మాత్రం ఆయా వాహనాల తయారీ సంస్థల మధ్యేనని చెప్పాలి. ఐదు విభాగాల్లో ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు యమహా, హోండా, మెర్సిడెజ్ బెంజ్, వోల్వో, రేంజ్ రోవర్, మిత్సుబిషి, ప్యూజో, ఫోక్స్‌వ్యాగన్‌ల వాహనాలను ఉపయోగిస్తుంటారు. తమ రేసర్ పోడియం ఫినిష్ చేస్తే తమకు అంత పేరు వస్తుందని ఆయా కంపెనీలు భావిస్తుంటాయి.



కార్ రేస్

బైక్‌లో మనోడు సంతోష్..



ప్రపంచంలోని అతి సంక్లిష్టమైన ఈ డకార్ ర్యాలీలో భారత్‌కు చెందిన సీఎస్ సంతోష్ ఐదోసారి (2019)బరిలోకి దిగాడు. అయితే ఈసారి ఐదో దశలో అతని బైక్ క్రాష్ కావడంతో పోటీనుంచి వైదొలగాల్సివచ్చింది. అతన్ని హెలికాప్టర్‌లో ఆస్పత్రికి తరలించారు. కోలుకున్న అనంతరం అతన్ని భారత్‌కు పంపుతారు. బెంగళూరుకు చెందిన 35 ఏళ్ల సంతోష్ భారత్‌లో ఫాస్టెస్ట్ టు వీలర్ రేసర్‌గా ఖ్యాతిగాంచాడు. 2015 డకార్ ర్యాలీలో సంతోష్ 36వ స్థానంలో నిలిచి సత్తా చాటాడు. 2016లో మోటార్‌సైకిల్ మొరాయించడంతో మధ్యలోనే వైదొలిగాడు. 2017లో 47వ స్థానం పొందిన అతడు.. గత ఏడాది మరింత మెరుగ్గా 34వ స్థానం సాధించాడు.

2008లో టెర్రరిస్ట్‌ల వార్నింగ్

2007లో క్రిస్మస్ సందర్భంగా వాయువ్య ఆఫ్రికాలోని మరుటేనియాలో ఐదుగురు ఫ్రెంచ్ పర్యాటకులను ఉగ్రవాదులు హత్యచేశారు. 2008లో డకార్ ర్యాలీ మరుటేనియాలో సాగాల్సి ఉంది. డకార్ రేస్‌ను వలసవాదుల వికృత క్రీడగా అభివర్ణిస్తూ దానిపై దాడులు చేస్తామని ఒసామా బిన్ లాడెన్ ఆధ్వర్యంలోని ఆల్‌ఖైదా తీవ్రవాద సంస్థ హెచ్చరించడంతో ఆ ఏడాది ర్యాలీని నిలిపివేశారు. మరోవైపు ఒసామా బిన్‌లాడెన్ కుమారుడు ఒమర్ ఒసామా బిన్ లాడెన్ తనను 'శాంతి రాయబారి'గా ప్రకటించుకుంటూ డకార్ ర్యాలీకి వ్యతిరేకంగా ఉత్తర ఆఫ్రికాలో 4,800 కి.మీ.ల 'హార్స్ రేస్' నిర్వహించనున్నట్టు ప్రకటించాడు.

రేస్‌పై విమర్శలు

ఆఫ్రికా దేశాల్లో ఈ రేస్ నిర్వహించడంపట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. రేసర్లు, ర్యాలీతో సంబంధం ఉన్న ఇతరులు వస్తువులు, సామగ్రి కొనుగోలు చేయడం ద్వారా ఆఫ్రికా దేశాలకు గణనీయంగా ఆదాయం వస్తుందని అంచనా వేశారు. కానీ అలా జరగకపోగా.. వందలాది రేసింగ్ వాహనాలతో దుమ్ము రేగి పర్యావరణానికి హాని తేవడంతోపాటు కొన్ని సందర్భాల్లో వాహనాలు ఢీకొని ప్రజలు ప్రాణాలు కోల్పోవడంతో డకార్ ర్యాలీపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. 2014 ర్యాలీ వల్ల చిలీలోని పురావస్తు కట్టడాలు ధ్వంసం కావడంపై అప్పట్లో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. అంతేనా ఈ ర్యాలీ వల్ల ఆఫ్రికాలోని కొన్ని అరుదైన జాతుల వారికి నష్టం కలుగుతోందన్న ఆందోళనలూ వ్యక్తమవుతున్నాయి.



ట్రక్ రేస్

చర్యలు తీసుకున్నా..

ప్రమాదాలు అంతకంతకూ పెరుగుతుండడంతో ర్యాలీ నిర్వాహకులు రక్షణ చర్యలు చేపట్టారు. వాహనాల వేగాన్ని తగ్గించడం, వాహనాల్లో ఇంధనం నింపుకొనే సమయంలో కచ్చితంగా డ్రైవర్లు విశ్రాంతి తీసుకోవడం, వాహనాల ఇంధన సామర్థ్యాన్ని తగ్గించడం వంటి చర్యలు తీసుకున్నారు. అయినా.. 2018 ర్యాలీలో కారుకు నిప్పంటుకొని ఇద్దరు అర్జెంటీనా డ్రైవర్లు గాయపడ్డారు. వాహన ప్రమాదంలో గాయపడ్డ స్పెయిన్ రైడర్ ర్యాలీ మధ్యలో రిటైరయ్యాడు.



దుర్ఘటనలు ఎన్నో..

⇨ డకార్ రేస్ ప్రారంభం నుంచి ముగింపు వరకూ అనుక్షణం ప్రమాదాల మయం. ఈ రేసుల్లో ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయ్.

⇨ 2003లో మితిమీరిన వేగంతో వెళుతున్న కారు బోల్తాపడి ఫ్రెంచ్ డ్రైవర్ బ్రూనో కావీ దుర్మరణం పాలయ్యాడు.

⇨ 2005లో జోస్ మాన్యువెల్ పెరేజ్ అనే స్పెయిన్ మోటార్‌సైక్లిస్ట్ రేస్‌లో బోల్తా పడడంతో తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

⇨ 2006లో ఆస్ట్రేలియన్ మోటార్ సైక్లిస్ట్ ఆండీ 250 కి.మీ. వేగంతో వెళుతుండగా ప్రమాదం జరిగి మరణించాడు.

⇨ 2007లో 29 ఏళ్ల సౌతాఫ్రికన్ మోటార్ రేసర్ ఎల్మెర్ సిమోన్స్, ఎరిక్ అబిజౌక్స్ రేస్ మధ్యలో జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారు.

వీక్షకుల ప్రాణాలకూ ముప్పు

రేస్ డ్రైవర్లే కాదు.. పోటీలను వీక్షిస్తున్న ప్రజలు కూడా ప్రాణాలు కోల్పోయిన సందర్భాలున్నాయి. రేస్ వాహనాలు మీదికి దూసుకొచ్చి, నడిచి వెళుతున్న వారిని ఢీకొనడంతో కొన్నిసార్లు వీక్షకులు ప్రాణాలు విడిచారు. 1988లో మాలిలో ఓ 10 ఏళ్ల బాలిక రోడ్డు దాటుతుండగా రేస్ బైక్ ఢీకొని దుర్మరణం చెందింది. 2006లో లాత్వియా రేసర్ కారు ఢీకొని 10 ఏళ్ల బాలుడు మరణించాడు. ఇలాంటి ఘటనలు ఇంకా ఎన్నో ఉన్నాయి.



బైక్ రేస్

రేస్‌లో మజాయే వేరు..

ఫార్ములా వన్ కార్ రేస్‌లు, బైక్ రేసులు అద్దంలా మెరిసిపోయే ట్రాక్‌ల మీద జరుగుతాయి. వంకలు తిరుగుతుండే ట్రాక్‌పై ఒడుపుగా వాహనాన్ని నడపడం ఎంతో సులువు. కానీ డకార్ రేస్ అలా కాదు. రేసర్ల నైపుణ్యానికి, శారీరక, మానసిక దృఢత్వానికి సవాలు విసురుతాయి. ఎడారిలో కనుచూపు మేర తానుతప్ప మరో మనిషి కనిపించని పరిస్థితిలో వాహనాన్ని నడపడం ఆషామాషీ కాదు. కొండలు, గుట్టల్లో పదునైన రాళ్లు.. ఏమాత్రం ఏమరుపాటుగా డ్రైవ్ చేసినా ప్రాణాలు గాల్లో కలిసినట్టే. అలాంటి క్లిష్ట మార్గాలను దాటుకొంటూ, బురదలో జారిపడకుండా నేర్పుగా డ్రైవ్ చేసుకొంటూ పోడియం ఫినిష్ చేయాలంటే ఎంతో నైపుణ్యం, అంతకుమించి గుండెధైర్యం కావాలి. అలాంటి వారే ఈ రేసుల్లో విజేతలుగా నిలుస్తారు. ఇంతటి ప్రమాదకర రేసుల్లో మహిళలు కూడా పోటీపడుతుండడం విశేషం.



యూటీవీ రేస్

థాచర్ కుమారుడి అదృశ్యం

బ్రిటన్ ప్రధాని మార్గరెట్ థాచర్ కుమారుడు మార్క్ థాచర్ అతడి కో-డ్రైవర్ అనె చార్లొటె, వారి కారు మెకానిక్ 1982 రేస్ సందర్భంగా అదృశ్యం కావడం సంచలనం రేపింది. కారు స్టీరింగ్ రిపేర్ కోసం వారు రేస్ మధ్యలో ఆగిపోవడంతో దారి తప్పారు. మార్క్, అతడి సహచరులకోసం తీవ్రంగా వెతికినా జాడ లేకపోవడంతో ఆ ముగ్గురు తప్పిపోయినట్టు రేస్ నిర్వాహకులు ప్రకటించడం ప్రపంచ వ్యాప్తంగా కలకలం సృష్టించింది. చివరకు అల్జీరియా మిలిటరీ విమానం వారి జాడను కనుగొనడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.



ఈ ఏడాది..

ఇక ఈ ఏడాది రేసుల విషయానికొస్తే...7వ తేదీన పోటీలు మొదలయ్యాయి. ఐదు విభాగాల్లో మొత్తం 338 మంది బరిలోకి దిగారు. ర్యాలీ 10 దశల్లో దాదాపు 9 వేల కి.మీ.మేర పెరూలో జరగనుంది.



5 విభాగాల్లో 2018 విజేతలు

గత ఏడాది ఐదు విభాగాల్లో 335 మంది రేస్‌లు పాల్గొనగా.. 14 దశల్లో పోటీలు జరిగాయి. అయితే చివరి దశకు వచ్చేసరికి 184మందే పోటీలో మిగిలారు. పెరూ రాజధాని లిమాలో ప్రారంభమైన ర్యాలీ అర్జెంటీనాలోని కొర్డోబాలో ముగిసింది.

కార్లు: కార్లోస్ సెయిన్జ్ (స్పెయిన్)
బైక్‌లు: మథియాస్ వాక్నర్ (ఆస్ట్రియా)
ట్రక్‌లు: ఎడ్వర్డ్ నికొలాయెవ్, ఎవజెని యకోవ్లెవ్, రిబకోవ్ (రష్యా)
క్వాడ్స్: ఇగ్నాసియో కసాలె (చిలీ)
యూటీవీలు: రీనాల్డో వరేలా, గుస్తావో గుగెల్మిన్ (బ్రెజిల్)

కూతురు కోసం క్రికెట్ గ్రౌండ్!

అభినవ్ బింద్రా.. భారత ఒలింపిక్ చరిత్రలో వ్యక్తిగత విభాగంలో తొలి స్వర్ణం సాధించిన షూటర్. ఆ ఘనత అందుకోవడం వెనుక అతడి కఠోర సాధన ఎంత ఉందో..ఆ ప్రాక్టీస్ చేసేందుకు అత్యంత ఖరీదైన షూటింగ్ రేంజ్‌ను ఏర్పాటు చేసిన అతడి తండ్రి ప్రోత్సాహం అంతకు రెండింతలుంది. బింద్రా తండ్రి లానే.. మరో తండ్రి తన కూతురు సాధన చేసేందుకు ఏకంగా ఓ క్రికెట్ గ్రౌండ్‌నే అందుబాటులోకి తెచ్చాడు. అందుకోసం అతడు తన ఆస్తిని తెగనమ్మాడు. అతడే న్యూజిలాండ్ పర్యటనకు భారత టీ-20 జట్టుకు ఎంపికైన ఓపెనింగ్ బ్యాట్స్‌వుమన్ ప్రియా పూనియా తండ్రి సురేంద్ర పూనియా.





తల్లిదండ్రులతో ప్రియ

సర్వే ఆఫ్ ఇండియా ఉద్యోగి అయిన తండ్రి తన కోసం చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకున్నప్పుడు ప్రియ కళ్లు చెమర్చాయి. క్రికెట్ అంటే ఆమెకు ప్రాణం. ఆ మక్కువను గమనించిన సురేంద్ర ఎక్కడికో వెళ్లి ఆమె ప్రాక్టీస్ చేయడంకన్నా ఇంటి వద్దే ఆ సౌకర్యం కల్పిస్తే మేటి క్రికెటర్‌గా రూపుదిద్దుకొనే అవకాశం ఉందని భావించాడు. ఆలోచన వచ్చిందే తడవు.. 2010లో తన ఆస్తిని అమ్మి బ్యాంకు లోను కూడా తీసుకొని జైపూర్ శివార్లలో రూ. 22 లక్షలతో దాదాపు అరెకరం విస్తీర్ణం కలిగిన ఓ ప్లాటు కొని దాన్ని క్రికెట్ గ్రౌండ్‌గా తీర్చిదిద్దాడు. ఆ గ్రౌండ్‌లో కఠోరంగా శ్రమించిన ప్రియకు తగిన ఫలితం లభించి టీమిండియాలో చోటు దక్కించుకుంది. వాస్తవంగా 2015లో దేశవాళీ పోటీల్లో అద్భుతంగా రాణించడంతో ఆమె అప్పట్లోనే భారత జట్టులో స్థానం లభిస్తుందని భావించింది. చోటు లభించకపోవడంతో నిరాశ చెందినా.. మరింత పట్టుదలగా సాధన చేసి ఎట్టకేలకు తన కలను సాకారం చేసుకుంది. రాజస్థాన్‌లోని చురూకు చెందిన ప్రియ.. దేశవాళీల్లో ఢిల్లీకి ప్రాతినిధ్యం వహిస్తోంది. గత రెండు సీజన్లలో ఆమె నిలకడైన ప్రదర్శనతో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచింది. వన్డే జట్టులో స్థానం లభిస్తుందని ప్రియ భావించింది. కానీ టీ-20 టీమ్‌లో చోటు కల్పించడంతో ఆమె ఆశ్చర్యపోయింది. బహుశా అలవోకగా సిక్సర్లు కొట్టే తన నైపుణ్యంవల్లే సెలెక్టర్లు టీ-20ల్లో తనకు అవకాశం కల్పించివుంటారని అంటోంది. అంతర్జాతీయ స్థాయిలో అందివచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటానని ఆమె ఆత్మవిశ్వాసంతో చెప్పింది.

(ఆంధ్రజ్యోతి క్రీడా విభాగం)

ప్రియా పూనియా



www.andhrajyothy.com
విజయవాడ సిటీ*

ఆంధ్రజ్యోతి

ఆదివారం | 13-1-2019

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai





పండగొచ్చింది

రాష్ట్రం సంక్రాంతి శోభను సంతరించుకుంది. సొంత ఊళ్లకు వస్తున్న వారితో పల్లెలు కళకళలాడుతున్నాయి. పందెం కోళ్లు కాళ్లు దువ్వుతున్నాయి. పోటీల కోసం రాష్ట్రం నలుచెరగులా బరులు సిద్ధమవుతున్నాయి. పండగను సంబరంగా జరుపుకొనేందుకు చిన్నాపెద్దా సిద్ధమవుతున్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన వేడుకల్లో డీజీపీ ఠాకూర్ దంపతులు ఇలా సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు. **6**



ట్రంప్‌పై పోటీ చేస్తా: తులసి

16

అతివలదే ఆధిక్యం

5

రాష్ట్రంలో 3.69 కోట్ల మంది ఓటర్లు

వారిలో 1.86 కోట్ల మంది మహిళలే



వినోద బాధలు!

టీవీ చానళ్ల 'పెయిడ్' గాధలు

'నచ్చిన'వాటి పేరిట గిచ్చుడు

ఫిబ్రవరి నుంచి మారే పద్ధతి

ఇప్పుడు రూ.150-200 ధరకే

అన్ని రకాల చానళ్ల ప్రసారం

ఇకపై వాటికి 500లపైనే భారం

తెలుగువి ఎంచుకున్నా రూ.300

ఇక... హిందీ, ఇంగ్లీష్ మూవీస్, కిడ్స్, ఇన్ఫోటైన్‌మెంట్ మాటేమిటి?

ఆ పల్లెలో కేబుల్ బిల్లు నెలకు వంద! కొన్ని ఇంగ్లీషు, హిందీ చానళ్లు మినహాయిస్తే... అన్నిరకాల తెలుగు చానళ్లు, స్పోర్ట్స్ చానళ్లను పల్లె జనం ఎంచక్కా చూసేవాళ్లు! వచ్చే నెల నుంచి రూ.250 కట్టాలని కేబులాయన చెప్పి వెళ్లాడు!

ఆ నగరంలో కేబుల్ టీవీ బిల్లు రూ.200. తెలుగు చానళ్లతో పాటు... ఇంగ్లిషు, హిందీ, స్పోర్ట్స్, డిస్కవరీ లాంటి ఇన్ఫోటైన్‌మెంట్ చానళ్లూ... వస్తాయి! 'సర్, ఇప్పుడు మీకు వస్తున్న చానళ్లు యాజిటీజ్‌గా చూడాలంటే వచ్చే నెల నుంచి నాలుగొందలకు పైనే అవుతుంది! 'సర్. మీ డీటీహెచ్ రూ.400 ప్లాన్‌లో

మిగతా 11వ పేజీలో...



చంద్రాభిషేకం

రెట్టింపు పింఛను పండగ తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం అందరిలో హర్షం నింపింది. పండుటాకులు సహా ప్రతి వర్గానికీ అందుతున్న లబ్ధిని పెంచడంతో సంక్రాంతి ఉత్సాహం డబుల్ అయ్యింది. శనివారం అనంతపురంలో సీఎం చిత్రపటానికి చంద్రదండు నేతలు, వృద్ధులు ఇలా పుష్పాభిషేకం జరిపారు.

చేతల్లో ఏపీ!

పల్లెకు పోదాం



వచ్చి.. పోవడం తప్ప వాహనాలు పెద్దగా ఆగని విజయవాడ రామవరప్పాడు రింగు ఒక్కసారిగా భారీ ట్రాఫిక్‌లో చిక్కుకొంది. పండక్కి హైదరాబాద్ నుంచి పోటెత్తిన వాహనాలతో కొన్ని గంటలపాటు స్తంభించింది.

రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్‌లు కిటకిట

వారాంతరమూ కావడంతో మరింత తాకిడి

దారులన్నీ బెజవాడకే.. అంతటా జన్ సాధా'రన్'

అదనంగా 100 బస్సులేసినా తగ్గని ఒత్తిడి

విమాన టికెట్ల ధరలకు రెక్కలు **6**



విజయవాడ బస్టాండ్‌లో దొరికిన బస్సు ఎక్కేందుకు పోటాపోటీ

ధనిక రాష్ట్రాలను మించి చేస్తున్నాం: సీఎం

ఒక్కరోజే లక్ష కోట్ల పెట్టుబడులు తెచ్చా

అది జగన్ దోచుకొన్న సొమ్మంత

సంక్షేమం, ప్రగతి, పెట్టుబడుల్లో మిగులు రాష్ట్రాలను మించి పురోగతి

ఇవన్నీ కేసీఆర్, మోదీ చేయరేం?

అధికారులు చెప్పినా, రాష్ట్రానికి నిధులివ్వని మోదీని ప్రశ్నించరేం?

రాష్ట్ర బీజేపీదీ, జగన్‌దీ అదే తీరు

వైఎస్ 200 పింఛన్‌ని 2వేలు చేశా

మాకా నవరత్నాల అవసరమేంటి?

కాపు కోటాపై ఏం చేయాలా అని ఆలోచిస్తున్నాం: సీఎం చంద్రబాబు

అమరావతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ వంటి ధనిక రాష్ట్రాలు, మిగులు రాష్ట్రాలు చేయలేనివి లోటులో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో చేసి చూపిస్తున్నామని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు వ్యాఖ్యానించారు. శనివారం సాయంత్రం ఆయన ఇక్కడ ప్రజా వేదిక భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "పేదలకు పింఛన్ దేశంలో ఇంతవరకూ రూ. రెండు వేలు ఎవరూ ఇవ్వలేదు. మేం ఈ నెల నుంచి ఇస్తున్నాం. డ్వాక్రా సంఘాల సభ్యులకు రూ. పది వేలు చొప్పున ఇచ్చాం. రైతు రుణ మాఫీ తెలంగాణలో రూ. లక్ష చేస్తే

మిగతా 14వ పేజీలో...



కూచిపూడి సొబగు

ఐకానిక్ వంతెనకు శంకుస్థాపన **13**

జన్మభూమికి జయం

ఇది రాష్ట్ర ప్రజల విజయం.. 61శాతం మంది సంతృప్తి

ఎన్నికల ముందు జరిపినా ఆదరించి ఆశీర్వదించారు

నేనే తప్పూ చేయనందునే చిన్న అపశ్రుతీ జరగలేదు **14**

సీఎస్ నుంచి ఉద్యోగిదాకా లక్షల మంది కదిలారు: సీఎం

కోడికత్తి కేసు ఎన్‌ఐఏకా?

ప్రభుత్వ సంస్థల స్వయంప్రతిపత్తిని కాలరాస్తారా? **6**

మోదీకి బాబు ఘాటు లేఖ

బహుజన సమాజ్‌వాదీ

యూపీలో కొత్త పొత్తు పొడుపు

25 ఏళ్ల తర్వాత చేతులు కలిపిన బీఎస్పీ-ఎస్పీ.. చెరి 38 సీట్లలో పోటీ

కాంగ్రెస్‌తో పొత్తుకు నో.. రాహుల్, సోనియాగాంధీకి సీట్లు వదిలారు **16**

కాంగ్రెస్‌కు, బీజేపీకి తేడా లేదు: మాయా





సీబీఐ ఎందుకు వద్దు?

అంత భయపడే తప్పు ఏం చేశారు? **16**

రేపు మిగతా సంస్థలూ వద్దంటారు

చంద్రబాబుపై మోదీ విసుర్లు

మహాకూటమి విఫలమే: ప్రధాని

ఆర్టీసీలో అంతర్ జిల్లాల బదిలీలు

ఏళ్ల తరబడి ఎదురు చూపులకు మోక్షం **11**

ఈయూ, ఎన్‌ఎంయూ నేతల హర్షం







కృష్ణా జిల్లాలో వానకు తడిసిన వరి పనలను పరిశీలిస్తున్న రైతులు (ఫైల్)



ఇప్పటికీ పొలాల్లో తడిసి ఉన్న వరి కుప్పలు

అమ్మితే అరువు.. ఉంచితే బరువు

ఇదీ ధాన్యం రైతుల దైన్యం

'పెథాయ్' దెబ్బ నుంచి కోలుకోని అన్నదాత

కుప్పల్లో తడిసిన ధాన్యాన్ని కొనే దిక్కులేదు

తక్కువ ధరకు అడుగుతున్న వ్యాపారులు

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): అమ్మితే అరువు.. ఉంచితే బరువు అన్న చందంగా ఉంది.. పెథాయ్ తుఫానుకు దెబ్బతిన్న అన్నదాతల పరిస్థితి. కోస్తా జిల్లాల కర్షకులను 'పెథాయ్' తుఫాన్ ప్రభావం ఇంకా వెంటాడుతూనే ఉంది. గత నెల సంభవించిన తుఫాన్ దెబ్బ నుంచి కౌలు రైతులూ కోలుకోలేకపోతున్నారు. శ్రీకాకుళం నుంచి గుంటూరు జిల్లా వరకు పెథాయ్ తుఫాన్ వల్ల వరి పంటకు తీరని నష్టమే

మిగతా 16వ పేజీలో...

ఏప్రిల్ 20 నుంచి ఎంసెట్

22 వరకూ ఇంజనీరింగ్..

24న అగ్రికల్చర్ పరీక్ష **6**

10 నుంచి ఒంటి గంటదాకా

మ.2:30 నుంచి 5:30 దాకా

ఏప్రిల్ 26న ఐసెట్.. మే 6న ఎడ్‌సెట్

అన్ని పరీక్షలు ఆన్‌లైన్‌లోనే

ప్రతి 20 నిమిషాలకు వేలి ముద్ర

బినామీలకు 'లాగిన్' చెక్


గతంలో రోజుకి ఓసారి వేస్తే చాలు

రేషన్ అక్రమాల కట్టడికి నిర్ణయం **13**

డీలర్లకు 30 అదనపు కమీషన్

10 శాతం అదనపు పింఛనుపై ఉత్తర్వులు

11



పాలక కులాలకు రిజర్వేషన్లా?



సామాజిక వివక్షకు, చిన్నచూపుకు గురవుతున్న కులాలకు సాధికారతనిచ్చి సామాజిక హోదా పెంచాలనే లక్ష్యంతో ఆరంభమైన రిజర్వేషన్లు నేడు రాజకీయ నాయకుల చేతిలో గురితప్పాయి. వాటి పవిత్ర ఆశయం దెబ్బతిన్నది. ఇది ఎదుగుతున్న సమాజం లక్షణం కాదు. అగ్రకుల పేదలకు 10 శాతం కోటా రిజర్వేషన్ల సిద్ధాంతానికి వ్యతిరేకం. రిజర్వేషన్లకు ప్రాతిపదిక సామాజిక వెనుకబాటు తనమే తప్ప ఆర్థికం కాదు. రిజర్వేషన్లు పేదరిక నిర్మూలన పథకాలు కావు. అగ్రకుల రిజర్వేషన్లు రాజ్యాంగ మౌలిక విలువలకు విరుద్ధం. సున్నితమైన రిజర్వేషన్ల అంశాన్ని బి.జె.పి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నది. సిద్ధాంతాలు, వాస్తవాల ప్రాతిపదికన కార్యక్రమాలు ఉండాలే తప్ప, సమాజంలో అసంతృప్తికి గురవుతున్న వర్గాలకు ఇలా ఎర వేయడం ప్రభుత్వానికి ఉండవలసిన లక్షణం కాదు.

ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లకు సిద్ధాంతపరమైన పునాది ఉంది. రాజ్యాంగం ప్రకారం విద్యా, ఉద్యోగ రంగాలలో ప్రాతినిధ్యం లేని కులాలకు, సామాజిక వెనుకబాటు తనం ప్రాతిపదికగా రిజర్వేషన్లు ఇవ్వాలి. అనేక కమిషన్లు, సుప్రీంకోర్టు తీర్పులు, హైకోర్టు తీర్పులు రిజర్వేషన్లకు సాంఘిక వెనుకబాటు తనాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని చెప్పాయి. అగ్రకుల పేదలకు రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికన, దేని ఆధారంగా ఇస్తారు? ఉద్యోగాలలో వారికి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం లేదని ఇస్తారా, లేక సామాజిక, గౌరవం లేదని ఇస్తారా? అగ్రకుల రిజర్వేషన్లకు సరైన భూమిక లేదు. రిజర్వేషన్ల పారామీటర్ వీరికి వర్తించదు. ఆర్థికస్థితి బాగుచేయాలంటే రుణాలు, సబ్సిడీలు, స్కీములతో వీరిని అభివృద్ధి చేయవచ్చు. కాని రిజర్వేషన్ల లక్ష్యం ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చడం కాదు. సామాజిక హోదా లేని కారణంగా వివక్షకు గురవుతున్న కులాలకు ఉద్యోగాల్లో స్థానం కల్పించి తద్వారా అధికారంలో చోటు ఇచ్చి వారి సాంఘిక హోదా పెంచాలనేది రిజర్వేషన్ల ప్రధాన లక్ష్యం. రిజర్వేషన్ల ద్వారా ఉన్నత స్థాయి ఉద్యోగాలలో చేరితే ఈ వర్గాల హోదా పెరుగుతుంది. మన సమాజంలో ఒక వ్యక్తిని కులం దృష్టితో తక్కువ చూపు చూస్తారే తప్ప, ఆర్థిక ప్రతిపాదికగా చూడరు. బి.సి కులాల్లోని చాకలి, మంగలి, వడ్డెర, కురుమ, బుడుబుక్కల, దాసరి, మేదరి, గొల్ల, పిచ్చుకుంట్ల, కుమ్మరి తదితర కులాలవారినీ, ఎస్సీ లోని మాల, మాదిగ తదితర కులాలవారిలో ఎవరైనా ధనవంతులు, భూస్వాములు ఉన్నా వారిని సమాజం అంటరానివారిగానే చూస్తుంది. వారికి హోదా, గౌరవం దక్కదు. అదే అగ్రకులాల్లో పేదవారిని సైతం గ్రామాలలో గౌరవంగానే చూస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో సాంఘిక వ్యత్యాసాలు పోవాలంటే దిగువకులాలకు హోదా, పదవులు దక్కాలి. ఉన్నత పదవుల ద్వారా అధికారంలోకి వస్తే ఈ కులాల సాంఘిక హోదా పెరుగుతుంది. రిజర్వేషన్ల నుండి వచ్చిన కులాల వారు కలెక్టర్ గానో, డిప్యూటీ కలెక్టర్ గానో, ప్రొఫెసర్ గానో ఎంపికైతే వారిని అగ్ర కులాలవారితో సమానంగా గౌరవిస్తారు. ఇంట్లో కుర్చీలు వేసి కుర్చోపెడుతారు. అధికారానికీ సాంఘిక హోదాకు అవినాభావ సంబంధం ఉంది. అందుకే రిజర్వేషన్లు పెట్టారు. మన సమాజంలో 'ఆర్థికస్థితి' శాశ్వతం కాదు. 'కులం' శాశ్వతం. ఈ రోజు పేద వారు రేపు కోటీశ్వరులు కావచ్చు, కోటీశ్వరులు బిచ్చగాళ్ళు కావచ్చు. కాని తక్కువ కులం వారు అగ్రకులస్థులు కాలేరు. ఇది ఘనీభవించిన సత్యం.

ఉద్యోగాలలో, ప్రభుత్వపదవులలో ప్రాతినిధ్యం లేని కులాలకు, వర్గాలకు జనాభా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలన్నది రిజర్వేషన్ల మరో లక్ష్యం. మండల్ నివేదిక ప్రకారం బి.సిలకు గ్రేడ్ 1 స్థాయి ఉద్యోగాలలో 1994 వరకు 2 శాతం దాటలేదు. గ్రేడు 2 స్థాయి ఉద్యోగాలలో 4 శాతం దాటలేదు. న్యాయ వ్యవస్థలో, ముఖ్యంగా సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీలలో బి.సిల ప్రాతినిధ్యం 2 శాతం దాటడం లేదు. జిల్లా కలెక్టర్లలో ఏ ఒక్క బీసీ కనిపించరు. ఉన్నత ఉద్యోగాలలో వారి వాటా ఈనాటికీ 14 శాతం దాటలేదు. రాజకీయ రంగాల్లో 12% మించి ప్రాతినిధ్యం లేదు. దేశంలోని 2600 బీసీ కులాల్లో 2550 బిసి కులాల వారు ఇంత వరకు అసెంబ్లీ, పార్లమెంటులో అడుగు పెట్టలేదు. 29 గవర్నర్ పదవులలో ఒక్క గవర్నర్ పదవి కూడా బీసీలకు ఇవ్వలేదు. మోదీ తప్ప భారత రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, స్పీకర్, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి లాంటి పదవులు బి.సిలకు రాలేదు. ఇలా అన్ని రాజకీయ అధికార పదవులలో 50% కోటా ఇవ్వవలసిన అవసరాన్ని ఈ రోజు బీజేపీ పరోక్షంగా బీసీలకు గుర్తు చేస్తోంది. దేశ జనాభాలో మైనార్టీలు పోగా అగ్రకులాల వారు 15 శాతం మాత్రమే. అగ్ర కులాలకు ఉద్యోగాలలో వారి జనాభాకు మించి 5 నుంచి 6 రెట్ల వరకు ప్రాతినిధ్యం ఉన్నది. మండల్ కమీషన్, కాకా కాలేల్కర్ కమిషన్ నివేదికల ప్రకారం గ్రేడ్ 1 ఉద్యోగాలలో 1980 నాటికీ వీరి ప్రాతినిధ్యం 89 శాతం ఉండగా 1994 నాటికి 80 కు తగ్గింది. గ్రేడు 2 స్థాయి ఉద్యోగాలలో 60 శాతం కు పైగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులుగా 98 శాతం అగ్రకులాల వారే ఉన్నారు. కేంద్ర క్యాబినెట్లలో 70 శాతం పదవులు అగ్రకులాలవారికే. ఇలా 80 శాతం పదవులు పొందుతున్న 15 శాతం వారికే కొత్తగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ఉన్న శాస్త్రీయత, హేతుబద్ధత ఏమిటి? ఇది చరిత్రను వక్రీకరించడం కాదా? దేశ సంపద, పరిశ్రమలు, డబ్బు, వ్యాపారం, వాణిజ్యం, కాంట్రాక్టులు, అధికారం అగ్రకులాల చేతుల్లో 90 శాతం రిజర్వయ్యే ఉంది. వీటిని కూడా అన్ని కులాల వారికీ జనాభా దామాషా ప్రకారం రిజర్వు చేస్తే దేశంలో ప్రజలందరు ఆకలి, పేదరికం నుంచి విముక్తులు అవుతారు కదా! వీటిని కూడా అన్ని సామాజిక వర్గాలకు ఎందుకు విభజించరాదు?

> **80 శాతం పదవులు పొందుతున్న 15 శాతం జనాభాకు కొత్తగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ఉన్న శాస్త్రీయత, హేతుబద్ధత ఏమిటి? దేశ సంపద, పరిశ్రమలు, డబ్బు, వ్యాపారం, వాణిజ్యం, కాంట్రాక్టులు, అధికారం అగ్రకులాల చేతుల్లో 90 శాతం రిజర్వయ్యే ఉంది. వీటిని కూడా అన్ని కులాల వారికీ జనాభా దామాషా ప్రకారం రిజర్వు చేస్తే దేశంలో ప్రజలందరు ఆకలి, పేదరికం నుంచి విముక్తులు అవుతారు. వీటిని అన్ని సామాజిక వర్గాలకు ఎందుకు విభజించరాదు?**

విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో 54 శాతం జనాభా ఉన్న బీసీల అభివృద్ధికి ఏ మాత్రం కృషి చేయకుండా అగ్రకుల పేదలకు రిజర్వేషన్లు కల్పించి ప్రజల మధ్య సామాజిక ఉద్రిక్తతలు పెంచడానికి ప్రయత్నిస్తున్నారే తప్ప నిజమైన అభివృద్ధికి కాదు. రిజర్వేషన్లు వంటి సున్నితమైన అంశాన్ని కదిలిస్తే సామాజిక ఉద్రిక్తతకు, ఘర్షణలకు దారి తీస్తుంది. అగ్రకుల పేదలకు విద్య, ఉద్యోగ, రంగాలలో రిజర్వేషన్లు కల్పించడంతో, తమకు రాజకీయ రంగంలో జనాభా ప్రకారం 54% అసెంబ్లీ, పార్లమెంటు రిజర్వేషన్లు కావాలని బీసీలు కోరడం అనివార్యం. బి.సి లకు రాజ్యాధికారంలో న్యాయమైన వాటా ఇచ్చిన నాడే ఈ వర్గాలు సాంఘిక, ఆర్థిక, పారిశ్రామిక, వాణిజ్య, వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందుతారు. ఆకలి, పేదరికం, బాధలు తెలిసిన వారు అధికారంలోకి వస్తే తప్ప సమాజంలో మౌలికమైన మార్పు రాదు. శ్రామిక కులాలైన బీసీలకు న్యాయబద్ధంగా వాటా ఇచ్చినప్పుడే దేశంలో దోపిడీ ,పీడన, వివక్ష, అక్రమాలకు తావు లేని సమాజ నిర్మాణం జరుగుతుంది. కానీ, అగ్రకుల ఆధీనంలో పార్టీలు గాని రాజ్యాధికారం గాని బీసీలకు వారి వాటా వారికి జనాభా ప్రకారం ఇవ్వడానికి సిద్ధంగా లేవు. గొర్రెలు, బర్రెలు ఇస్తారు కానీ పార్లమెంట్ సీటు ఇవ్వడానికి సిద్ధంగా లేరు. కానీ, అగ్రకుల పేదలకోసం అనుకున్నదే తడవుగా మంత్రివర్గ నిర్ణయాలు, రాజ్యాంగ సవరణలు చకచకా జరిగిపోతాయి. వడ్డించే వాడు మనవాడైతే పంక్తిలో ఎక్కడవున్నా లాభమే.

ఒక వైపు ఉద్యోగాలను తగ్గిస్తూ, ఉన్నవి భర్తీ చేయకుండా వదిలివేస్తూ, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ, ప్రభుత్వ సంస్థలలో వాలంటరీ రిటైర్మెంట్ అమలు చేస్తూ అగ్రకులాలకు రిజర్వేషన్లు పెట్టడం వలన ఉపయోగం ఏమిటి? ఉద్యోగాలే లేనప్పుడు రిజర్వేషన్లు ఎందుకు? లేని ఉద్యోగాలకు రిజర్వేషన్లు కల్పించడమంటే అగ్ర కులాలను మభ్యపెట్టడం కాదా.? కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో, రైల్వేలో ఖాళీలుగా ఏర్పడ్డ 14 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయాలి. అగ్రకులాల లోని పేదవారిని అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ఉంటే రాయితీలు, సబ్సిడీలు, స్వయం ఉపాధి పథకాలు, గృహాలు అందించి ఈ వర్గాలలో ఉన్న పేదవారిని అభివృద్ధి చేయాలి. అలాంటి నిర్మాణాత్మకమైన అభివృద్ధి చర్యలు తీసుకోకుండా కేవలం రెండు వర్గాల మధ్య ఉద్రిక్తతలు సృష్టిస్తూ, ఒకరిమీదకు మరొకరిని ఉసిగొల్పి ద్వేషాలు రెచ్చగొట్టి, రాజకీయ పబ్బం గడుపుకోవడం తగదు. కులాల ప్రాతిపదికగా రిజర్వేషన్లు ఇవ్వడం వలన సమాజం దెబ్బతింటుందని, చీలికలు ఏర్పడి జాతి సమగ్రతకు ముప్పు వస్తుందనీ, సమాజంలో ఐక్యత దెబ్బతింటుందనీ ఇంతకాలం వాదించిన బీజేపీ నేడు అవతారం మార్చడం ఆశ్చర్యం. రిజర్వేషన్ల సమస్య ఎప్పుడూ సామాజిక ఉద్రిక్తతలను సృష్టిస్తూనే ఉన్నది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు విభజించాలి. బీసీలకు 54% అగ్రకులాలకు 15%, మైనారిటీలకు 8% , ఎస్సీలకు 17 శాతం, ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్లు ఇస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుంది. బీజేపీకి ఏ మాత్రం సామాజిక శాంతి, సామరస్యాల పట్ల చిత్తశుద్ధి ఉన్నా, ఈ పని చేసి చూపాలి.

■ ఆర్.కృష్ణయ్య
అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం

చెవిలో చిన్నమాట

మనం మారితేనే సంక్రాంతి!!

పొద్దున్నే నడకకు బయల్దేరా! నిన్ననే కొనుక్కున్న బ్రాండెడ్ కొత్త షూలు వేసుకోవడంతో ఉత్సాహంగా ఉన్నా! కొద్ది దూరం బాగానే నడిచా. అంతలోనే బూట్లు వదులైనట్టు అనిపించింది. ఆగి చూస్తే షూ లేసు ముడి విడిపోయి ఉంది. బిగించుకుని నడవడం మొదలుపెట్టా. పది అడుగులు వేయగానే షూ మళ్లీ వదులైంది. వంగి చూస్తే లేసు వదులు. మరోసారి బిగించి కట్టా! నాలుగడుగులు వేయకముందే మళ్లీ అంతే! ఫుట్‌పాత్ మీద కూర్చుని లేసు బిగించుకుంటున్న నా వైపు మా ఆవిడ ఓ చూపు దూసింది. 'వీళ్ల అమ్మానాన్నా ఈయన గారికి షూ లేసు ఎలా కట్టుకోవాలో కూడా నేర్పించినట్టు లేరు. నా ఖర్మ' అంటూ ఆమె కళ్లు తిట్టుకున్నట్టు కనిపించింది. తల దించుకుని.. లేదా వంచుకుని.. మళ్లీ మళ్లీ లేసు కట్టుకుంటూ, కాళ్లను నెట్టుకుంటూ నిరుత్సాహంగా నడక సాగించా! లేసు వదులైనప్పుడల్లా నాలో ఒకటే అసహనం! "నైలాన్ లేసు మృదువుగా ఉండడం వల్లే జారి ముడి ఊసిపోతోందా? అయినా అంతపెద్ద షూ కంపెనీ వాడికి లేసు దేంతో తయారు చేయాలో తెలియకపోతే ఎలా? డబ్బులు మాత్రం బాగా గుంజుతారు. తిడుతూ కంపెనీ సీఈవోకి మెయిల్ పంపిస్తా" అనుకుంటూ ఎలాగోలా నడక ముగించి ఇంటికి చేరా! మెయిల్ పెట్టడం కోసం ల్యాప్‌టాప్ తీసుకున్నప్పుడు అనిపించింది... తప్పు లేసుదా? లేక నా పొరపాటు ఏమైనా ఉందా? అని. ఎందుకైనా మంచిదని గూగులమ్మను 'హౌ టు టై షూ లేస్' అని అడిగా! క్షణాల్లో జవాబు సిద్ధం. నైలాన్ లేసు ఒక కొనను దూ(సుడు)ముడి వేస్తున్నప్పుడు రెండో కొసను ఉచ్చు పైనుంచి తీస్తారా? లేక కింద నుంచి తీస్తారా? అన్నది ముఖ్యం. పైనుంచి తీస్తే ముడి గట్టిగా పడదు. కింది నుంచి తీస్తే ముడి గట్టిగా పడుతుంది అని అరటిపండు వొలిచి పెట్టినట్టు చెప్పింది గూగులమ్మ! ఓహో అయితే తప్పు నాదేనన్నమాట. నేనే ముడి సరిగా వేయడం లేదన్న మాట! మళ్లీ షూ వేసుకుని, గూగులమ్మ చెప్పినట్టు లేసు ముడేసి నడిచి చూసా. వదులు కాలేదు!

ఇటీవల బిజినెస్ లైన్ పత్రికలో ప్రకాశ్ అయ్యర్ రాసిన సన్నివేశమిది. దీనికి కొనసాగింపుగా షూ లేసు నాకు చెప్పిన పాఠాలు అంటూ ఆయనిలా రాశారు. 1. అనేక ఏళ్ల నుంచి ఇలాగే చేస్తున్నాం (ఇలాగే లేసు కట్టుకుంటున్నా) అనే ఒకే ఒక కారణం వల్ల మనం చేసే ఏ పనీ రైట్ కాదు. కచ్చితంగా అంతకంటే మంచి మార్గం మరొకటి ఉండొచ్చు. అయితే దాన్ని నేర్చుకోవాలని మనం అనుకోవాలి. 2. ఏదైనా తప్పు జరిగితే దానికి కారణం వేరే వాళ్లే (బూట్ల కంపెనీయే) అని మనకు వెంటనే ఒక సాకు దొరుకుతుంది. కానీ అది నిజం కాదేమో అనుకునేంత ఓపిక ఉండాలి. తప్పు మనదే కావచ్చు అని ఒప్పుకునే ధైర్యం కూడా అవసరం. సమస్యకు కారణాన్ని గుర్తించి పరిష్కారాన్ని కనుగొనే చొరవ చూపగలగాలి. 3. జీవితంలో మనం ఓ పద్ధతికి అలవాటుపడతాం. అది మార్చుకోవాలంటే ప్రాణం పోయినట్టు అనిపిస్తుంది. మార్పు కఠినంగా ఉంటుంది. ఒక రకంగా అలవాటైన పనిని వేరే తీరుగా చేయడమనేది అనుకున్నదానికన్నా కష్టం. కానీ కొంత టైం తీసుకుని ఆలోచించి, ప్రయత్నిస్తే మార్పు సాధ్యమవుతుంది. 4. అన్నింటికంటే ముఖ్యంగా చిన్నచిన్న మార్పులే పెద్ద సౌకర్యాన్ని తీసుకొస్తాయి. లేసును పైనుంచి బిగించాలా? కింది నుంచా? అన్నదాన్ని బట్టే ముడి గట్టిగా ఉండాలా? వదులుగానా? అన్నది నిర్ణయమవుతుంది!

షూలేసు పాఠాలు చదివిన తర్వాత దీన్నుంచి మనం కూడా నాలుగు పాఠాలు నేర్చుకోవాలేమో అనిపించింది.

1. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మనం... అరువు తెచ్చుకున్న ఒక రకమైన జీవన విధానానికి అలవాటుపడ్డాం. దానికి ఆధునికత అని పేరు పెట్టుకున్నాం. 70 ఏళ్లుగా అదే అలవాటైంది కనుక... అదే కరెక్టని అనుకుంటున్నాం. ఇలాగే బతకాలేమో, ఇలా బతకడమే కరెక్టేమో అని భ్రమిస్తున్నాం. కానీ ఎలాంటి దేశం మనది? వేదాన్ని జీవన సంవిధానంగా మార్చుకున్న జాతి మనది. వేటగాడిని వేదర్షి వాల్మీకిని చేసిన చరిత మనది. వెన్నెముకను వజ్రాయుధంగా మలచిన యుక్తి మనది. గడ్డి పోచను ఆత్మ బలంతో అస్త్రంగా తీర్చిదిద్దిన మహిళా శక్తి మనది. భగవంతుడే జగద్గురువై గీత మార్చిన రాత మనది. శూన్యం (సున్నా)తో పరిపూర్ణత్వాన్ని ప్రకటించిన ఘనత మనది. పోపుల డబ్బాలో ఆయుర్వేద సారాన్ని కూర్చిన నైపుణ్యం మనది. వాకిట్లో చల్లే కళ్లాపి, ఇంటిముందరి వేపచెట్టు, గుమ్మానికి కట్టిన మామిడి తోరణం, పెరట్లో పెరిగిన తులసి, వంటింట్లో నలిగిన పసుపు, కాళ్లకు వేలాడే పట్టీలు, దొడ్లో ఉండే ఆవుపాలు, సంక్రాంతికి చేసే పిండి వంటలు... మనం వాడే ప్రతిదీ ఔషధమే, అద్భుతమే, అమృతమే. ఒకరికొకరుగా బతికే గ్రామీణ జీవనం, పెద్దా చిన్నా కలసి పెరిగే సమష్టి జీవనం, భయభక్తులు నేర్పే గురుకుల విద్య, అబ్బుర పరిచే ఆధ్యాత్మిక సంపద, ప్రకృతిని పూజించే వేడుకలు, చెట్టును పుట్టను కూడా ఆరాధించే జీవనం, పరాధీనం కాకుండా కడుపు నింపే చేతివృత్తి, ఉద్రుతలూపే జానపదం. మన వారసత్వంలో ప్రతిదీ ఎంతో గొప్పది. మన సంస్కృతి, మన సంస్కృతం, మన మతం, మన అభిమతం, మన ఆయుర్వేదం, మన యోగా, మన విలువలు, మన అలవాట్లు అన్నీ కావాలని నిర్లక్ష్యానికి గురైనప్పుడు, మనవి కాని మరేవో మనమీద మానసికంగా రుద్దబడినప్పుడు, మన భారత వైభవాన్ని కాకుండా వైఫల్యాలనే తరగతి గదుల్లో పాఠాలుగా బోధిస్తున్నప్పుడు, 70 ఏళ్లుగా చేస్తున్న తప్పులే ఒప్పులుగా కనిపించే దృష్టిలోపం సహజం. ప్రస్తుతం మనం అనుసరిస్తున్న పద్ధతి సరికాదని గుర్తించాల్సిన సమయం ఇది. 2. జరిగిన తప్పుకు మనం 600 ఏళ్ల ముస్లిం పాలననో, 200 ఏళ్ల బ్రిటిష్ పాలననో వేలెత్తి చూపిస్తుంటాం. కానీ బ్రిటిష్ పాలనలో మగ్గిన అనేక దేశాలు, జాతులు తర్వాత తమను తాము పునరావిష్కరించుకున్నాయి. మూలాల్లోకి వెళ్లి సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకున్నాయి. మనం మాత్రం భౌతికంగా స్వాతంత్ర్యం పొందామే తప్ప మానసికంగా బానిసలుగానే బతుకుతున్నాం. అది ఇంగ్లిషు భావజాలానికి దాస్యం కావచ్చు. అధికారం లౌకికవాదానికి గులాంగిరీ కావచ్చు. రాజకీయాల చెలగాటాన్ని ఎదిరించలేని దౌర్బల్యంలో మనం చిక్కుకున్నాం. ప్రజలుగా తప్పు చేస్తున్నాం అని అంగీకరించాల్సిన తరుణమిది. 3. డెబ్భై ఏళ్లుగా ఒక పద్ధతికి అలవాటయ్యాం. కానీ ఆ జీవన శైలి మనకేమిచ్చింది. కడుపు నిండా గాలైనా పీల్చలేని కాలుష్య భరితసమాజాన్ని... రోజూ పొద్దున్నే గోళీలు మింగక తప్పని రోగగ్రస్త శరీరాన్ని... చుట్టూ అందరూ ఉన్నా ఎవరికెవరూ ఏమీగాని ఏకాకి ఒంటరి జీవితాన్ని! మళ్లీ దీన్ని మార్చుకోలేమా? మార్పు కష్టంగానే ఉంటుంది. మారడం కఠినమే అనిపిస్తుంది. కానీ మారక తప్పదు. ప్రయత్నిస్తే మార్పు అసంభవమేమీ కాదు. 4. మార్పెప్పుడూ చిన్నగానే మొదలవుతుంది. పొద్దున లేచి నడిచే నడక ఆర్థరైటిస్‌ను ఆపవచ్చు. వెనకటి సిరి ధాన్యాల వంట షుగర్ నుంచి కాపాడవచ్చు. కొద్దిసేపు చేసే యోగా బీపీ రాకుండా ఆపవచ్చు. ఐదు నిముషాల సూర్య నమస్కారం డీ విటమిన్ లోపాన్ని అరికట్టవచ్చు. ఇంజక్షన్‌తో కాకుండా ప్రేమతో పశువును సాదితే బీ 12 కష్టాలు తీరవచ్చు. పరోపకారం సహకార సమాజాన్ని మళ్లీ నిర్మించవచ్చు. మార్పు చిన్నదే. కానీ మొదలంటూ పెడితే అది అనేక లాభాల కూర్పు అవుతుంది.

> **సంక్రాంతికి మూలం మార్పు. సమ్యక్ క్రాంతి సంక్రాంతి అని వ్యుత్పత్తి. మంచి అభివృద్ధిలోకి మారడం సంక్రాంతి. సంక్రమణం అంటేనే మార్పు. సూర్యుడు ధనూరాశి నుంచి మకర రాశికి మారే రోజు సంక్రాంతి. దక్షిణాయనమనే చెడు రోజుల నుంచి ఉత్తరాయనమనే మంచికి మారే రోజు సంక్రాంతి. మరి ఈ సంక్రాంతికైనా మనం మార్పుకు శ్రీకారం చుడుదామా?!!**



చివరాఖరు: ఇది సంక్రాంతి. సంక్రాంతికి మూలం మార్పు. సమ్యక్ క్రాంతి సంక్రాంతి అని వ్యుత్పత్తి. మంచి అభివృద్ధిలోకి మారడం సంక్రాంతి. సంక్రమణం అంటేనే మార్పు. సూర్యుడు ధనుర్రాశి నుంచి మకర రాశికి మారే రోజు సంక్రాంతి. దక్షిణాయనమనే చెడు రోజుల నుంచి ఉత్తరాయనమనే మంచికి మారే రోజు సంక్రాంతి. మరి ఈ సంక్రాంతికైనా మనం మార్పుకు శ్రీకారం చుడుదామా?!!

■ కృ.తి.
kruthi1972@gmail.com

విశిష్ట రాజకీయవేత్త డాక్టర్ చెన్నారెడ్డి

ఆయన ఆవేశపరుడే కావచ్చు కానీ అంతకుమించిన ఆలోచనాపరుడు కూడా. ఆయన ఆందోళన కారుడే కావచ్చు కానీ, అంతకు మించిన పరిపాలనాదక్షుడు. ఆయన పలుకు ఒక్కొక్కప్పుడు ములుకుగా కనిపించవచ్చు కానీ ఆయన మనస్సు నవనీత సదృశం. ఆయన ఒక్కొక్కప్పుడు కోపిష్టిగా కనిపించవచ్చు కానీ, గర్విష్టి మాత్రం కాదు. ఆ కోపమైనా, తాను ప్రజలకు మంచి దనుకొన్నపని కానప్పుడు కలిగే తాపమే; త్వరగా పని కావాలన్న తన తపనను ఇతరులు గుర్తించలేదన్న తాపత్రయమే. ఇవి పరస్పర విరుద్ధమైన గుణాలు కావచ్చు కానీ, డాక్టర్ మర్రి చెన్నారెడ్డిలోని ప్రత్యేకత అదే; ఆయన విశిష్టత కూడా అదే.

పట్టుదలకు చెన్నారెడ్డి పెట్టింది పేరు. తాను అనుకొన్నది సాధించవలసిందే; తాను ఆశించింది అందుకొనవలసిందే. అది చిన్ననాటి నుంచి ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. మెరమెచ్చుల కోసం ఆయన మాట్లాడరు; ముక్కుకు సూటిగా మాట్లాడడం ఆయన స్వభావం. ఆడిన మాటలకు అతుక్కుని ఉండటం రాజకీయ వేత్తలకు సాధారణంగా అలవాటు లేకపోయినా, చెప్పింది చేయడమే చెన్నారెడ్డి ప్రత్యేకత. ఆయన చేసేది ఒక్కొక్కప్పుడు చెప్పకుండా చేయడం కూడా ఆయన మిత్రులకు అనుభవమే.

డాక్టర్ చెన్నారెడ్డి బహు భాషావేత్త. తెలుగులోను, ఇంగ్లీషులోను, ఉర్దూలోను ఆయన గొప్ప వక్త. ఈ భాషలలో దేనిలోనైనా గంటల తరబడి శ్రోతలను వుర్రూతలూగిస్తూ ఉపన్యసించగల నేర్పరి. ఉర్దూలోను, హిందీలోను మహోపన్యాసకుడు కావడం వల్ల ఆయన ఉత్తరాది వారికి ఉత్తరాది నాయకులకు ఇష్టుడు. ఉత్తరాది వారినే ఒకసారి ఆయన తన ఉర్దూ వచో విభవంతో నిరుత్తరులను చేశారు. మరాఠీ, కన్నడ, తమిళ భాషలు కూడా ఆయన అర్థం చేసుకోగలరు.


డాక్టరు చెన్నారెడ్డి 1919 జనవరి 13వ తేదీన ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని అత్రాఫ్‌బల్దా జిల్లా సిరిపురం గ్రామంలో జన్మించారు. తండ్రి లక్ష్మారెడ్డి; తల్లి శంకరమ్మ. తలిదండ్రులకు ఆయన ఏకైక పుత్రుడు. చిన్ననాటి నుండి చెన్నారెడ్డి ఏక సంథాగ్రాహి. బాల్యం నుంచి ఆయన సంస్థా నిర్మాణ దక్షుడు. తొమ్మిది సంవత్సరాల వయస్సులోనే యువజన వక్తృత్వ సంఘాన్ని స్థాపించి, యువకులకు విజ్ఞానాన్ని, వక్తృత్వాన్ని అలవరచడానికి ఆయన కృషి చేశారు. అందువల్లనే కాబోలు, ఆయన మూడు, నాలుగు భాషలలో గొప్ప వక్తగా భాసిల్లుతున్నారు. రాజకీయ వ్యాప్తిలోను, ప్రజలలో విజ్ఞాన ప్రచారంలోను గ్రంథాలయాలు నిర్వహించగల పాత్రను ఆనాడే ఆయన గుర్తించి, తమ యువజన సంఘం ఆధ్వర్యాన వసూలు చేసిన విరాళాలతో ఒక గ్రంథాలయాన్ని నెలకొల్పారు.

ఆయన ఉస్మానియా యూనివర్సిటి నుంచి 1941లో ఎమ్.బి.బి.యస్. డిగ్రీ తీసుకొని, కొద్దికాలం ప్రభుత్వ ఉద్యోగం చేశారు. తరువాత దాదాపు అయిదు సంవత్సరాల పాటు రెండు నర్సింగ్ హోమ్‌లు స్థాపించి, డాక్టర్‌గా ప్రాక్టీస్ చేశారు. నాడు ఆయన రోగులకు చేసిన నిస్వార్థ సేవ ఆ తర్వాత ఆయనకు శ్రీరామరక్ష అయింది. అయితే, ఆ యువ చెన్నారెడ్డిలో రాజకీయ చైతన్యం వురకలు వేస్తున్నది. వైద్య వృత్తి దేశ సేవకు అవరోధంగా కనిపించింది మంచి ప్రాక్టీసు వున్న ఆవృత్తికి పెద్దలందరు వారించినా ఆయన స్వస్తి చెప్పి, రాజకీయరంగంలో ప్రవేశించారు.

1948లో హైదరాబాద్ సంస్థానం విమోచనకు పూర్వం రజాకార్లు విజృభించి, అమాయక ప్రజానీకంపై విచ్చిలవిడిగా దాడులు సాగిస్తూ హింసాకాండ ప్రారంభించగా, ఎందరో హైదరాబాద్ సంస్థాన ప్రజలు ఆంధ్రప్రాంతంలోకి వచ్చారు అట్టి వారికి ధైర్యం చెబుతూ, నిజాం ప్రభుత్వ నిరంకుశత్వాన్ని, రజాకార్ల దౌర్జన్యాలను ఎదుర్కొంటూ డాక్టర్ చెన్నారెడ్డి విజయవాడ నుంచి ఆ రోజులలో 'హైదరాబాద్' అనే తెలుగు వార పత్రికకు సంపాదకత్వం వహించి, నడిపారు. హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనమైన తరువాత 1950లో తాత్కాలిక పార్లమెంటులో డాక్టర్ చెన్నారెడ్డి సభ్యుడైనారు. అప్పటికి ఆయన వయస్సు 32 సంవత్సరాలే. అయితే, ఆ చిన్న వయస్సులోనే ఆయన నెహ్రూ, పటేల్ మున్నగు జాతీయ నాయకుల దృష్టిలోకి వెళ్లారు. అందువల్లనే పార్లమెంటు సమావేశాలకు వెళ్ళిన వారం రోజులకే కాంగ్రెసు పార్లమెటరీ పార్టీకి ఆయన 'విప్' అయినారు.

1952లో జరిగిన ఎన్నికలలో డాక్టర్ చెన్నారెడ్డి హైదరాబాద్ అసెంబ్లీకి ఎన్నికైనారు. బూర్గుల మంత్రివర్గంలో ఆయన సివిల్ సప్లయిస్, వ్యవసాయ శాఖ మంత్రి అయినారు. వ్యవసాయ మంత్రిగా ఆయన అప్పుడే కొన్ని అంతర్జాతీయ సమావేశాలలో పాల్గొన్నారు. 1956 నవంబర్‌లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడేటప్పుడు ఆయన హైదరాబాద్ రాష్ట్రంలో మంత్రిగా వున్నారు. 1957, 1962 జనరల్ ఎన్నికల మధ్యకాలంలో ఆయన మంత్రిగా లేరు. అయితే, ఆనాటి రాజకీయ పరిణామాలన్నింటిలో ఆయన ప్రముఖ పాత్ర వహిస్తూ ఉండేవారు. 1962 ఎన్నికల తరువాత ఆయన సంజీవరెడ్డి మంత్రివర్గంలో ప్లానింగ్ శాఖమంత్రిగా వున్నారు. 1964లో బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గంలో ఆయన ఆర్థిక శాఖమంత్రి.

ఇక్కడ ఒకమాట చెప్పాలి. నెహ్రూ అన్నా, ఆయన ఆశయాలు, లక్ష్యాలు అన్నా చెన్నారెడ్డికి బాల్యం నుంచి అపారమైన అభిమానం, ఆసక్తి. అందువల్ల సహజంగా ఆయనకు శ్రీమతి గాంధీపట్ల, ఆమె రాజకీయ కార్యక్రమాల పట్ల ఎనలేని విశ్వాసం. చెన్నారెడ్డి చొరవ, బహుభాషా ప్రవేశం, రాజకీయ దక్షత, పరిపాలనా సామర్థ్యం, శ్రీమతి ఇందిరాగాంధీ దృష్టికి వెళ్లగా, 1967లో ఆయన కేంద్రంలో అత్యంత కీలకమైన ఉక్కు శాఖామంత్రి అయినారు. కేంద్రమంత్రిగా ఆయన తన పరిపాలనా సామర్థ్య ముద్రను కేంద్ర ప్రభుత్వ యంత్రాంగంపై వేశారు. రాష్ట్ర స్థాయిలోనే కాక, జాతీయ స్థాయిలో సయితం తన సామర్థ్యాన్ని ప్రదర్శించగలనని ఆయన నిరూపించుకున్నారు. అయితే, 1967 ఎన్నికలలో చెన్నారెడ్డి ఎన్నిక కొన్ని సాంకేతిక కారణాలవల్ల చెల్లదని కోర్టు తీర్పురాగానే, ఆయన ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారు.



> **డాక్టర్‌గా 'కత్తి' పట్టవలసిన చెన్నారెడ్డి రాజకీయవేత్తగా 'కర్ర' పట్టుకున్నారు. ఆయన ప్రజల నాడి తెలిసిన డాక్టర్. ప్రజల నాడి, వేడి తెలిసిన రాజకీయవేత్త. కీలెరిగి వాతపెట్టగల 'రాజకీయ వైద్యుడు'. డాక్టర్‌గా చికిత్స చేయడం ఆయనకు ఎంత బాగా అవగతమో, పరిపాలకుడుగా ఏ సమస్యకు ఏ పరిష్కారమార్గమో బాగా ఎరిగినవారు. ఇంతటి బహుముఖ ప్రజ్ఞాన్వితులైన రాజకీయవేత్తలు చాలా అరుదు.**

1974లో చెన్నారెడ్డి యు.పి. గవర్నర్‌గా నియుక్తులైనారు. ఇది సాధారణ విషయం కాదు. భారతదేశంలో అన్నింటికంటే పెద్ద రాష్ట్రం అందులోను తన సొంత రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌కి చెన్నారెడ్డిని గవర్నర్‌గా ఆనాటి ప్రధాని శ్రీమతి గాంధీ నియమించడం ఆయన పట్ల ఆమెకు గల గౌరవానికి, నమ్మకానికి నిదర్శనం. ఆయన యు.పి.లోని హిందూ, ముస్లిం ఆదరాభిమానాలను చూరగొన్నారు. గవర్నర్‌గా ఉన్నా కూడా ఆయన తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేసేవారు. ఉత్తరప్రదేశ్‌లో సాంస్కృతిక, దైవసంబంధ కార్యాలలో కూడా ఆయన ఆ రాష్ట్ర వాసివలె పాల్గొన్నందున యు.పి. ప్రజలు ఆయనను తన మనిషిగా భావించారు.

1977 అక్టోబర్‌లో యు.పి. గవర్నర్ పదవిని విరమించి వచ్చిన డాక్టర్ చెన్నారెడ్డి మరి అయిదు నెలల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కాగలరని ఎవ్వరూ భావించలేదు. సరైన సమయంలో సరైన నిర్ణయం చేయడంలో ఆయనకు ఆయనేసాటి. తనకు మొదటి నుంచి అపార విశ్వాసం గల శ్రీమతి గాంధీ నాయకత్వంలో పనిచేయడానికి ఆయన నిశ్చయించుకున్నారు.

ఆయన నిర్ణయం సరైనదేనని 1978 ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల ఫలితాలు నిర్ణయించాయి. ఆ ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ)కి అఖండ విజయం చేకూరింది.

రాష్ట్రమంత్రిగా, కేంద్రమంత్రిగా, గవర్నర్‌గా విశేషమైన పరిపాలనా దక్షత, అయిదు దశాబ్దాలకు పైగా రాజకీయానుభవం, వక్తృత్వ గరిమ, వచో విభవం, వ్యూహరచనా దక్షత, కార్యదీక్ష గల చెన్నారెడ్డి సహజంగానే 1978లో ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. కాంగ్రెసులో అసమ్మతి వర్గం అంటూ ఎప్పుడూ వుంటుంది. తత్ఫలితంగా 1980 అక్టోబర్‌లో చెన్నారెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయవలసి వచ్చింది. అప్పటిలో త్వరత్వరగా ముఖ్యమంత్రులను మార్చడం వల్లనే ప్రజలలో అసంతృప్తి కలిగి, 1983లో అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోయిందన్న అభిప్రాయం ఇప్పటికీ చాలా మందికి వుంది. చెన్నారెడ్డికి ముఖ్యమంత్రి పదవి ముఖ్యం కాదు. తన అభిప్రాయానికి అడ్డు వచ్చినప్పుడు ఆయన పదవిని తృణప్రాయంగా పరిత్యజిస్తారు. పంజాబ్ గవర్నర్ పదవిలో కూడా ఆయన ఎక్కువకాలం వుండలేదు.

1989లో ఆయన పి.సి.సి.(ఐ) అధ్యక్ష పదవిని స్వీకరించారు. ఆయన నాయకత్వంలో అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు (ఐ) అఖండ విజయం సాధించింది. కాంగ్రెసు (ఐ) కి 175 స్థానాలు వస్తాయని ఎన్నికలకు ముందే ఆయన జోస్యం చెప్పారు. ఖచ్చితంగా అదే జరిగింది. 1978లోను, 1989లోను, ఆయన పి.సి.సి. (ఐ) అధ్యక్షులుగా వుండగానే (ఐ) రెండుసార్లు అధికారంలోకి రావడం విశేషం. 1989లో ఆయన తిరగి రెండవసారి ముఖ్యమంత్రిత్వం స్వీకరించారు. ముఖ్యమంత్రితోపాటే అసమ్మతి కూడా కాంగ్రెసులో వెన్నంటి వుంటుంది కదా!1990 డిసెంబర్‌లో డాక్టర్ చెన్నారెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రిగా వున్న కాలంలో ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. ప్రపంచ బ్యాంకు నుంచి పెద్ద మొత్తంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు సేకరించగలిగారు.

1992లో ఆయన రాజస్థాన్ గవర్నర్‌గా నియుక్తులైనారు. ఆ తరువాత 1993 నుంచి తమిళనాడు గవర్నరు. గవర్నర్ పదవిలోవున్నా ఆయన 'రబ్బరు స్టాంప్ గవర్నర్' కాదు. ఆ పదవిపై ఆయన 'స్టాంప్' వుంటుంది. రాజస్థాన్ గవర్నర్‌గా వున్నా, తర్వాత తమిళనాడు గవర్నర్‌గా వున్నా ఆయన 'సంచలనాత్మక' గవర్నరే!సాధారణంగా మర్రి చెట్టు కింద ఏమొక్కా ఎదగదంటారు. కానీ, ఈ 'మర్రి' ఎదిగేవారికి ప్రోత్సాహిస్తుంది. వారు ఎదగడానికి దోహదం చేస్తుంది.డాక్టర్‌గా 'కత్తి' పట్టవలసిన చెన్నారెడ్డి రాజకీయవేత్తగా 'కర్ర' పట్టుకున్నారు. ఆయన ప్రజల నాడి తెలిసిన డాక్టర్. ప్రజల నాడి, వేడి తెలిసిన రాజకీయవేత్త. కీలెరిగి వాతపెట్టగల 'రాజకీయ వైద్యుడు'. డాక్టర్‌గా చికిత్స చేయడం ఆయనకు ఎంత బాగా అవగతమో, పరిపాలకుడుగా ఏ సమస్యకు ఏ పరిష్కారమార్గమో బాగా ఎరిగినవారు. ఇంతటి బహుముఖ ప్రజ్ఞాన్వితులైన రాజకీయవేత్తలు చాలా అరుదు.

■ తుర్లపాటి కుటుంబరావు

(నేడు మర్రి చెన్నారెడ్డి శత జయంతి. 1994లో చెన్నారెడ్డి 75వ జన్మదినోత్సవ సావనీర్‌లో ప్రచురితమైన వ్యాసంలోని కొన్ని భాగాలు ఇవి)

అతివలదే ఆధిక్యం

రాష్ట్రంలో 3.69 కోట్ల మంది ఓటర్లు

- వారిలో 1.86 కోట్ల మంది మహిళలే
- తుది జాబితాలో తొలి వరుసలో వారే
- తూర్పు, గుంటూరులో అధిక ఓటర్లు
- విజయనగరం జిల్లాలో అత్యల్పంగా...
- జాబితా విడుదల చేసిన సిసోడియా

అమరావతి, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మరికొద్ది నెలల్లో జరగబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళా ఓటర్లే కీలకం కానున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సంఘం విడుదల చేసిన ప్రత్యేక సమగ్ర సవరణ-2019 (స్పెషల్ సమ్మరీ రివిజన్-ఎస్.ఎస్.ఆర్.) ఓటర్ల తుది జాబితాలో అతివల ఆధిక్యం స్పష్టంగా కనిపించింది. జిల్లాల వారీగా ఈ జాబితాలను ఈసీ శనివారం విడుదల చేసింది. రాష్ట్రంలో సిద్ధమయిన ఓటర్ల తుది జాబితాను రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆర్పీ.సిసోడియా విడుదల చేశారు. రాష్ట్రంలో 3,69,33,091 మంది ఓటర్లుగా నమోదయ్యారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో (డ్రాఫ్ట్ పబ్లికేషన్‌లో) 3,51,95,260 మంది ఓటర్లు ఉండగా, తాజా జాబితా ప్రకారం 17,37,831మంది పెరిగారు. గతంలో మహిళా ఓటర్లు 1,77,33,676 మంది ఉండగా, ఆ సంఖ్య 1,86,04,742కి చేరింది. గతం లో 1,74,58,240గా ఉన్న పురుషులసంఖ్య 1,83,24,588కి పెరిగింది. థర్డ్ జెండర్స్ సంఖ్య 3,344 నుంచి 3,761కి చేరింది. ఎస్.ఎస్.ఆర్. జాబితా ప్రకారం అదనంగా 17,37,831 మంది ఓటర్లగా నమోదయ్యారు. వారిలో 8,71,066 మంది మహిళలు, 8,66,348 మంది పురుషులు, 417మంది థర్డ్ జెండర్స్ ఉన్నారు. 2,511 మంది ఎన్ఆర్ఐలు ఓటర్లుగా నమోదయ్యారు. 3,86,894 ఓట్లను తొలగించారు.

ఎస్.ఎస్.ఆర్. జాబితా ప్రకారం రాష్ట్రంలో ఓటర్లు వీరే...

జిల్లా	పురుషులు	మహిళలు	థర్డ్ జెండర్లు	మొత్తం
శ్రీకాకుళం	10,35,623	10,28,460	247	20,64,330
విజయనగరం	8,58,327	8,75,222	118	17,33,667
విశాఖపట్నం	1631161	1648709	158	32,80,028
తూ.గోదావరి	19,94,639	20,18,747	384	40,13,770
ప.గోదావరి	15,08,403	15,49,155	364	30,57,922
కృష్ణా	16,33,595	16,69,703	294	33,03,592
గుంటూరు	18,38,179	19,07,471	422	37,46,072
ప్రకాశం	12,43,411	12,51,823	149	24,95,383
నెల్లూరు	10,82,690	11,23,624	338	22,06,652
కడప	10,15,964	10,40,400	296	20,56,660
కర్నూలు	14,39,183	14,51,258	443	28,90,884
అనంతపురం	15,39,936	15,18,769	204	30,58,909
చిత్తూరు	15,03,47	715,21,401	344	30,25,2222
మొత్తం	1,83,24,58	81,86,04,742	3761	3,69,33,091

జిల్లాల్లో పెరిగారు..

రాష్ట్రంలోని 13 జిల్లాల్లోనూ ఓటర్ల సంఖ్య పెరిగింది. కృష్ణా జిల్లాలో అత్యధికంగా 2,52,470 మంది కొత్త ఓటర్లు చేరగా, విజయనగరం జిల్లాలో అతి తక్కువగా 55,170 మంది నమోదయ్యారు. తూర్పుగోదావరి, కర్నూలు జిల్లాలు తప్ప మిగిలిన 11 జిల్లాల్లో మహిళా ఓటర్లు పెరిగారు. కృష్ణా జిల్లాలో అత్యధికంగా 1,29,244 మంది మహిళలు కొత్త ఓటర్లుగా నమోదు అయ్యారు. మహిళా ఓటర్లు అత్యధికంగా కలిగిన జిల్లాగా తూర్పుగోదావరి నిలిచింది. ఆ జిల్లాలో 20,18,747 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. రెండో స్థానంలో ఉన్న గుంటూరులో 19,07,471 మంది ఉన్నారు. అత్యల్పంగా విజయనగరం జిల్లాలో 8,75,222 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

పురుషుల్లో 'తూర్పు' టాప్...

రాష్ట్రంలో పురుష ఓటర్లసంఖ్య 1,83,24,588గా నమోదయింది. గతంలో ఈ సంఖ్య 1,74,58,240 ఉంది. పురుష ఓటర్లు కర్నూలు జిల్లాలో గతంలో కన్నా 68,326 మంది పెరగ్గా, తూర్పుగోదావరి జిల్లాలో 84,666 మంది ఎక్కువ ఉన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో అత్యధికంగా 19,94,639 పురుష ఓటర్లు నమోదు అయ్యారు. రెండో స్థానంలో ఉన్న గుంటూరులో 18,38,179 మంది ఉండగా, అత్యల్పంగా విజయనగరంలో 8,58,327 మంది పురుష ఓటర్లు ఉన్నారు.

తొలి ఓటు..5,39,804

ఓటర్లలో 18-19 ఏళ్ల మధ్య ఉన్నవారు 5,39,804 మందిగా ఎన్నికల సంఘం తేల్చింది. వారిలో పురుషులు 3,11,059 మంది, మహిళలు 2,28,625, థర్డ్ జెండర్స్ 120 మంది ఉన్నారు. ఓటు హక్కు కోసం 25,12,906 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వారిలో 21,24,525 మందికి రాష్ట్రఎన్నికల సంఘం ఓటు హక్కు కల్పించింది. వారిలోనే ఫస్ట్ టైమ్ ఓటు హక్కు వినియోగించుకునేవారు 5,39,804 మంది ఉన్నారు.

ఆన్‌లైన్‌లో ఓటర్ల తుది జాబితా..

"ఓటర్ల తుది జాబితాను ఆన్‌లైన్‌లో ఉంచాం. ఆ జాబితాలో తమ పేర్లు ఉన్నదిలేనిది వెబ్‌సైట్‌లో ఓటర్లు చూసుకోవచ్చు. తప్పొప్పులు ఉంటే వెంటనే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తాం"

- సిసోడియా, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి











నమస్కారం ఎలా చేయాలంటే..

పరంజ్యోతి Paramjyothi

వినయం నమస్కారం చేత ఆవిష్కృతమవుతుంది. ఆ నమస్కారం ఎవరికి పడితే వారికి, ఎలా పడితే అలా చేయడం శాస్త్రం నిషేధించింది. ఇంట్లో తల్లిదండ్రులకు ఒక్కటే నమస్కారం.. అదీ రోజులో ఒక్కసారే చేయాలి. వారికి నమస్కరించినప్పుడు కోరిక కోరరాదు. ఆ సమయంలో నోరు విప్పి ఏదీ అడగరాదు. ఈశ్వరుడి ఆలయంలోకి వెళ్లినప్పుడు నాలుగుమార్లు నమస్కారం చేయాలి. ఒక్కసారి నమస్కారం చేసి దేవాలయాన్ని విడిచిపెట్టరాదు. గుడిలోకి వెళ్తూ మొదట మానసిక నమస్కారం చేయాలి. లోపలికి వెళ్లాక..

వృషస్య వృషణం స్పృష్ట్వా శృంగమధ్యే సదాశివమ్
దృష్ట్వాక్షణం నరోయాతి కైలాసే శివసన్నిధమ్

..అని, కుడిచేత్తో నంది అవయవమును పట్టుకుని ఎడంచేయి బొటనవేలు, చూపుడువేలు శృంగముల మీద వేసి, శివలింగం మీద కవచం పెట్టి ఉండకపోతే వాటి మధ్యలోంచి శివలింగాన్ని చూడాలి. అలా చూస్తున్నప్పుడే శివునకు మనస్సుతో ఒక నమస్కారం చేయాలి. నిలబడి ఒక నమస్కారం చేయాలి. ఆలయంలో దర్శనం అయిన తర్వాత బయటకు వచ్చి కూర్చుని మనసులో ఈశ్వర ప్రతిబింబాన్ని చూస్తూ ఒక నమస్కారం చేయాలి. అలా ఈశ్వరుని దర్శనానికి వెళ్లినప్పుడు నాలుగు నమస్కారాలు చేయాలి. ఈశ్వరాలయం నందు మన కోర్కెలు చెప్పవచ్చు. కానీ, అస్తమానూ కోర్కెల గురించి వెళ్లకూడదు. మీకు ఏదైనా ఆపద వచ్చినట్లయితే దాని గురించి ముందు ఈశ్వరునకు నివేదించుకోవాలి. 'ఈశ్వరా.. నాకు ఈ ఆపద వచ్చింది. నేను నిన్ను నమ్మి ఉన్నవాడిని. ఈ ఆపద తీర్చుకోవడానికి ఫలానా వారి దగ్గరకు వెళ్తున్నాను. వారియందు నీవు ప్రకాశించి వారు నన్ను చూడగానే.. నాయందు వాత్సల్యం పెల్లుబికి నా కష్టాన్ని తీర్చే మనసు వారియందు ప్రకాశింపజెయ్యి' అని నమస్కరించి, అప్పుడు మీరు ఎవరి దగ్గరకు వెళ్లాలనుకున్నారో వాళ్ల దగ్గరకు వెళ్లి, వాళ్లల్లో కూడా ఈశ్వరుడే ఉన్నాడనుకుని మాట్లాడాలి. అప్పుడు.. మీకు ఆ ప్రకాశం దొరుకుతుంది. అలాగే.. సన్యాసి కనపడినప్పుడు కూడా నాలుగుసార్లు నమస్కరించాలి. సన్యాసికి ఒక్క నమస్కారం చేసి కూర్చోకూడదు. వారికి నమస్కరించేటప్పుడు 'ఓం నారాయణాయ నారాయణాయ నమో నారాయణాయ' అని నమస్కరించాలి. వారికి నాలుగుసార్లు ఎందుకు నమస్కరించాలంటే.. వారు జాగృత్, స్వప్న, సుషుప్తి అనే మూడు అవస్థలను దాటి తురీయమునందు ఉంటారు. వారు నాలుగో అవస్థయందు ఉన్నవారు కాబట్టి వారికి నాలుగు నమస్కారాలు చేయాలి. వారికి తల మీద సాలగ్రామం పెట్టి అభిషేకం చేసి సన్యాసం ఇచ్చారు. వారు మోక్షం కొరకే ఉన్నారు. అందుకే వారి వద్దకు వెళ్లి కోర్కెలు కోరకూడదు. తెలుగునాట ఒక మాట ఉంది.. 'వాడు దండం పెట్టాడండీ' అని. దండము అంటే కర్ర. ఒక కర్రను నిలబెడితే.. అది వెంటనే పడిపోతుంది. దణ్ణం పెట్టడమంటే భగవంతుని మ్రోల, తల్లిదండ్రులు, గురువు, పెద్దల మ్రోల అలా పడిపోవడమే. వాళ్ల ముందు ఒక కర్ర పడిపోయినట్టు పడిపోవాలి. అలా పడిపోయిన ఉత్తరక్షణం అభ్యున్నతిని పొందుతాం. ఇది వినయం. సాష్టాంగ నమస్కారం అంటే ఐదు జ్ఞానేంద్రియాలను, ఐదు కర్మేంద్రియాలను, బుద్ధి, శిరస్సులను ఎదుటివ్యక్తికి స్వాధీనం చేశామని చెప్పడం. అలా అన్నవారికి లొంగిపోవడం ఆ పరమశివునికి అలవాటు. వారి హృదయంలో కూర్చుని వారిని కూడా ఆనందస్వరూపులను చేస్తాడు.

-చాగంటి కోటేశ్వరరావు శర్మ

ఏప్రిల్ 20 నుంచి ఎంసెట్

22 వరకూ ఇంజనీరింగ్.. 24న అగ్రికల్చర్

- ఉ.10 నుంచి ఒంటి గంట వరకూ..
- మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 దాకా
- 26న ఐసెట్.. మే 6న ఎడ్‌సెట్, లాసెట్
- అన్ని ప్రవేశ పరీక్షలు ఆన్‌లైన్‌లోనే
- షెడ్యూల్ విడుదల చేసిన మంత్రి

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఏపీ ఎంసెట్ ఏప్రిల్ 20 నుంచి 24 వరకూ జరగనుంది. ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు 20 నుంచి 22 వరకూ, అగ్రికల్చర్ విభాగం పరీక్ష 24న నిర్వహిస్తారు. రెండు సెషన్లలో ఎంసెట్ జరుగుతుంది. ఆయా తేదీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకూ ఈ పరీక్షలు జరుగుతాయి. ఎంసెట్‌తో సహా 7 ఉమ్మడి ప్రవేశ పరీక్షల (సెట్స్) షెడ్యూల్‌ను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు శనివారం విజయవాడలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ.ఎస్.విజయరాజు, వైస్ చైర్మన్లు పి.నరసింహారావు, కోటేశ్వరరావు, సెక్రటరీ ఎస్.వరదరాజన్, రాజ్యసభ సభ్యులు సి.ఎం.రమేశ్, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మీడియాతో మాట్లాడుతూ... ఉమ్మడి ప్రవేశ పరీక్షలన్నీ ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్షల నిర్వహణ, ఫలితాలు వెల్లడించే తేదీలపై ప్రభుత్వం పక్కా షెడ్యూల్ రూపొందించడంతో మన విద్యార్థులు పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లడం తగ్గిందని గంటా చెప్పారు.

ఫిబ్రవరి 15 నాటికి వీసీ పోస్టుల భర్తీ

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న వైస్‌చాన్సెలర్ల పోస్టులన్నింటినీ ఫిబ్రవరి 15లోగా భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆయా వర్సిటీలకు సంబంధించి సెర్చ్ కమిటీల సమావేశాలు జరుగుతున్నాయని చెప్పారు. విశ్వవిద్యాలయాల్లోని ఫ్యాకల్టీ నియామకాలపైనా కసరత్తు జరుగుతోందన్నారు. ప్రస్తుతం రెగ్యులర్ వీసీలు ఉన్న ఆరు విశ్వవిద్యాలయాల్లో ఇంటర్వ్యూల నిర్వహణకు వీలుగా షెడ్యూల్ సిద్ధమైందని చెప్పారు. అయితే ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్‌కు ముందుగా కాంట్రాక్టు అధ్యాపకుల అంశాన్ని కూడా పరిష్కరించాల్సి ఉందన్నారు. ఇప్పటికే మంత్రుల కమిటీ సమావేశమై ఓ నిర్ణయానికి వచ్చిందని, ఈ నెల 21న జరిగే కేబినెట్‌లో చర్చించిన అనంతరం ఉత్తర్వులు వస్తాయన్నారు. అప్పటి వరకు వర్సిటీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించరాదని ఆయన రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి సూచించారు.

సెట్స్ షెడ్యూల్ ఇదీ...

సెట్ పేరు	పరీక్ష తేదీ	యూనివర్సిటీ	కన్వీనర్	పరీక్ష సమయం
ఏపీ ఎంసెట్	20.04.2019 నుంచి 22.04.2019 (ఇంజనీరింగ్) 24.04.2019 (అగ్రికల్చర్)	జేఎన్‌టీయూకే	ప్రొ.సి.హెచ్.సాయిబాబు	ఉ.10 - మ. ఒంటిగంట; మ.2:30 నుంచి 5.30 గంటలు
ఏపీ ఈసెట్	19/04/19	జేఎన్‌టీయూఏ	ప్రొ.పి.ఆర్.భానుమూర్తి	ఉ.10 - మ.ఒంటిగంట
ఏపీ ఐసెట్	26/04/19	ఎస్వీయూ (తిరుపతి)	ప్రొ.ఎం.శ్రీనివాసరెడ్డి	ఉ.10 - మ.ఒంటిగంట; మ.2:30 నుంచి 5:30 గంటలు
ఏపీ పీజీఈసెట్	01.05.2019 నుంచి 04.05.2019	ఆంధ్రా (విశాఖపట్నం)	ప్రొ.పి.ఎస్.అవధాని	ఉ.10 - మ.ఒంటిగంట; మ.2:30 నుంచి 5:30 గంటలు
ఏపీ ఎడ్‌సెట్	06/05/19	ఎస్వీయూ (తిరుపతి)	ప్రొ.టి.కుమారస్వామి	ఉ.10-మ.ఒంటిగంట
ఏపీ లాసెట్	06/05/19	ఎస్కేయూ (అనంతపురం)	ప్రొ.జె.విజయకుమార్	మ.2:30 నుంచి 4:30 గంటలు
ఏపీ పీఈసెట్	08.05.2019 నుంచి 15.5.2019	నాగార్జున (గుంటూరు)	ప్రొ.పి.ఎస్.ఎస్.పాల్ కుమార్	ఉ.9-సా.4 గంటలు



శ్రీనివాస్‌ను తరలిస్తున్న ఎన్‌ఐఏ

కోడికత్తి కేసు ఎన్‌ఐఏకా..?

ఏ ప్రాతిపదికన ఇచ్చారు?

ప్రభుత్వ సంస్థల స్వయం ప్రతిపత్తిని కాలరాస్తారా?

- గుజరాత్ సీఎంగా చెప్పిందేమిటి..
- ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు లేఖ

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): వైసీపీ అధ్యక్షుడు జగన్‌పై కోడికత్తితో దాడి చేసిన కేసును ఏ ప్రాతిపదికన ఎన్‌ఐఏకు అప్పగిస్తారని సీఎం చంద్రబాబు ప్రధాని మోదీని ప్రశ్నించారు. ఈ విషయంలో కేంద్రం తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ మోదీకి ఐదు పేజీల లేఖ రాశారు. కోడికత్తి ఘటనలో రాష్ట్ర ప్రభుత్వ అభ్యంతరాలను పట్టించుకోకపోవడాన్ని తప్పుపట్టారు. పలు సంస్థల స్వయం ప్రతిపత్తిని, పవిత్రతను కేంద్రం దెబ్బతీస్తోందని మండిపడ్డారు. 'తీవ్రవాదంపై పోరాటం చేసే ఉద్దేశంతో ఎన్‌ఐఏను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన కేంద్రం రాష్ట్రాలను పక్కకు తప్పిస్తోంది' అని గుజరాత్ సీఎం హోదాలో మోదీ(2009 జనవరిలో) పోలీస్ ఉన్నతాధికారుల సమావేశంలో మాట్లాడిన విషయాలను చంద్రబాబు ఆ లేఖలో గుర్తు చేశారు. 'రాష్ట్రాలను తికమక పెట్టేందుకు ఈ చట్టాన్ని తెచ్చారు. ఫెడరల్ స్ఫూర్తికి విఘాతం కలిగించారు' అని ఆనాడు మోదీ విమర్శిస్తూ మాట్లాడిన మాటలనూ ప్రస్తావించారు. రాజ్యాంగ సవరణ చేపట్టకుండా శాంతిభద్రతల సమస్యగా పరిగణిస్తూ.. రాష్ట్రాలకున్న చట్టాలను తయారు చేసే అధికారాన్ని కాలరాస్తున్నారంటూ యూపీఏ ప్రభుత్వాన్ని బీజేపీ నిందించిన అంశాన్నీ ప్రస్తావించారు. 2011 జూన్‌లో లక్నోలో నిర్వహించిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశంలో చేసిన తీర్మానాలను చంద్రబాబు గుర్తు చేశారు. 'అంతర్జాతీయ నేరాలు, ఔషధాలు, ఆయుధాల స్మగ్లింగ్, దొంగనోట్ల సరఫరా, చొరబాటుదారులకు సంబంధించిన కేసులను ఎన్‌ఐఏ విచారిస్తుంది. శాంతి భద్రతలు రాష్ట్రాల ప్రాథమిక బాధ్యత, పోలీసు చర్యలు రాష్ట్రాల పరిధిలోకి వస్తాయని మీకు తెలియంది కాదు. కేంద్ర, రాష్ట్ర సంబంధాలు సుహృద్భావ వాతావరణంలో ఉండాలి. 1982 పౌర విమానయాన చట్టంలోని సెక్షన్ 3 పరిధిలోకి కోడికత్తి కేసు రాదు' అని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు తీర్పును ఉటంకించారు. ఇది ఎన్‌ఐఏ విచారించదగ్గ కేసు కాదని, విమానయాన చట్ట పరిధిలోకి రాదని హోంశాఖ ముఖ్యకార్యదర్శి చేసిన అభ్యంతరాలను పట్టించుకోకపోవడాన్ని సీఎం తప్పుపట్టారు. ఈ సందర్భంగా ప్రాగ్యాసింగ్ చంద్ర పాల్‌సింగ్ వర్సస్ ఎన్‌ఐఏకు సంబంధించిన కేసులో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును ఉటంకించారు. 'చట్టాలను కావాలని కేంద్రం ధిక్కరిస్తోంది. ఎన్‌ఐఏ విచారిస్తున్న పలు కీలకమైన కేసుల విషయంలో బీజేపీ ప్రభుత్వం జోక్యం చేసుకుంటోంది. ఎన్‌ఐఏపై ఒత్తిడి తెచ్చింది' అని చంద్రబాబు ఆరోపించారు.

ఎన్‌ఐఏ కస్టడీలో కోడికత్తి నిందితుడు

విజయవాడ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): వైసీపీ అధ్యక్షుడు జగన్‌పై కోడికత్తితో దాడి చేసిన నిందితుడు శ్రీనివాసరావును కోర్టు అనుమతితో ఎన్‌ఐఏ అధికారులు శనివారం కస్టడీలోకి తీసుకున్నారు. అతడిని రహస్య ప్రాంతానికి తరలించారు. తొలుత రోడ్డుమార్గంలో హైదరాబాద్ తీసుకెళ్లారని ప్రచారం జరిగింది. అయితే అతడిని విశాఖ తీసుకెళ్లినట్లు సమాచారం. నిందితుడు తరుపు న్యాయవాది సలీమ్‌ను విశాఖకు రావాల్సిందిగా ఎన్‌ఐఏ అధికారులు చెప్పారనడంతో శ్రీనివాసరావును అక్కడికే తీసుకెళ్లి ఉంటారని భావిస్తున్నారు.



పందేనికి సన్నద్ధం!

పండగ వచ్చేస్తోంది. పందేలకు బరులు సిద్ధమవుతున్నాయి. బరిలో దిగేందుకు పుంజులూ సన్నద్ధమవుతున్నాయి. ప్రత్యర్థిపై బలంగా దాడి చేయాలంటే పుంజులకు పౌష్టికాహారం అవసరం. తిండి పెడితే సరిపోదు. బరిలో ఎక్కువ సేపు నిల్చొని పోరాడాలంటే వ్యాయామమూ కావాలి. అందుకే కృష్ణా జిల్లాలోని బందరు కాల్వలో పుంజులను ఇలా ఈతకు దింపుతున్నారు.







పందేలకు 'సై'..

అమలాపురం: సంక్రాంతి సంబరాలకు తెరలేచింది. కోడి పందేలకు బరులు సిద్ధమయ్యాయి. ఎమ్మెల్యేలు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో కోడిపందేలకు భారీగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఒక్క తూర్పు గోదావరి జిల్లా కోనసీమలోనే 50 ప్రాంతాల్లో భారీగా పందేలు వేసేందుకు బరులు సిద్ధం చేస్తున్నారు. రాజోలు నియోజకవర్గ దీవిలో ఓ ప్రజాప్రతినిధి అండతో ఈసారి రికార్డింగ్ డాన్స్‌లకు సన్నాహాలు చేస్తున్నారు. పందేలు వేయొద్దంటూ గత పది రోజులుగా హడావుడి చేసిన పోలీసు యంత్రాంగం పండగ దగ్గర పడటంతో సైలెంట్ అయింది. కోడిపందేల నిర్వహణ ప్రాంతంలో గుండాటలు, బెల్ట్‌షాపులు, సైకిల్‌స్టాండ్‌లు నిర్వహించుకునేందుకు భారీస్థాయిలో వేలంపాటలు నిర్వహిస్తున్నారు. ఇవన్నీ ఆదివారం నాటికి ఓ కొలిక్కివచ్చే అవకాశముంది. ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లో జరిగే పందేల్లో పాల్గొనేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పందేల రాయుళ్లు వాహనాల్లో తరలివస్తున్నారు.

పండగ బండి కిటకిట

వారాంతం కావడంతో మరింతగా పెరిగిన తాకిడి

- అన్ని దారులూ బెజవాడకే..
- అదనం 100 బస్సులేసినా బస్‌స్టేషన్‌లో తగ్గని ఒత్తిడి
- టీఎస్‌ఆర్టీసీ కొత్తగా వేసిన 87 స్పెషల్స్‌తో మరీ రద్దీ
- విమాన ధరలకు రెక్కలు
- హైవేపై కదలని ట్రాఫిక్



విజయవాడ బస్టాండ్‌లో శనివారం రద్దీ

విజయవాడ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): పండగ కోలాహలం పతాకస్థాయికి చేరింది! సంక్రాంతికి దూర ప్రాంతాల నుంచి సొంతూళ్లకు చేరుకొనే వారిసంఖ్య ఈసారి ఎక్కువగా ఉంది. ప్రభుత్వ ఉద్యోగులకు వారాంత సెలవులు కూడా కలిసి రావడంతో పండగ ర ద్దీ మరింత పెరిగిపోయింది. ఇసుక వేస్తే రాలనంతగా బస్ స్టేషన్లు, రైల్వేస్టేషన్లు కిటకిటలాడుతున్నాయి. వి మానాశ్రయంలోనూ ఇదే పరిస్థితి. షెడ్యూల్, స్పెషల్ బస్సులు, రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. ఈ తాకిడిని రాబడిగా మార్చుకోవడానికి ఆర్టీసీ, రైల్వే లు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నాయి. ఆర్టీసీ కార్మికులు ఓవర్ డ్యూటీలు చేస్తున్నారు. దూరప్రాంతాలైన హైదరాబాద్, చెన్నై, బెంగళూరుల నుంచి విజయవాడకు భారీగా ప్రయాణికులు వస్తున్నారు. శుక్రవారం రాత్రి బయలుదేరిన 87 స్పెషల్ బస్సులు శనివారం ఉదయం విజయవాడకు చేరుకున్నాయి. డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని మరో 100 బస్సులను శనివారం ఉదయం హైదరాబాద్‌కు పంపారు. మనకు సమాంతరంగా టీఎస్‌ఆర్‌టీసీ కూడా ఇంతేస్థాయిలో స్పెషల్ బస్సులను నడుపుతోంది. దీంతో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ శనివారం ఉదయం నుంచి కిటకిటలాడుతోంది. హైదరాబాద్, చెన్నైల నుంచి ఇక్కడకు వస్తున్న ట్రాఫిక్‌ను తరలించటానికి లోకల్‌గా 100కు పైగా స్పెషల్ బస్సులను ఆర్టీసీ ప్రవేశపెట్టాల్సి వచ్చింది. ముందుగా నిర్దేశించుకున్న రూట్లలో మాత్రమే కాకుండా అప్పటికప్పుడు డిమాండ్‌ను బట్టి విభిన్న ప్రాంతాలకు స్పెషల్స్ ను నడపాల్సి వస్తోంది. రిజర్వేషన్ లేకుండానే అప్పటికప్పుడు ప్రయాణికుల డిమాండ్ ఎటుఉంటే అటు బస్సులను అధికారులు నడుపుతున్నారు. ఇలాంటి సర్వీసులను శనివారం మధ్యాహ్నం వరకు 130 నడిపారు. అయినా, చాలక ప్రయాస పడుతున్నారు.

ఊపిరి సలపనంతగా..

హైదరాబాద్ నుంచి వచ్చేవారితోపాటు, విజయవాడనుంచి వెళ్లేవారితో శనివారం రైళ్లన్నీ కిటకిటలాడిపోయాయి. షెడ్యూల్ రైళ్లలో రెండువారాల కిందటే రిజర్వేషన్ జరిగింది. సికింద్రాబాద్, విశాఖపట్నం, కాకినాడకు ప్రత్యేకంగా నడుపుతున్న రైళ్లు కూడా హౌస్‌ఫుల్ అయిపోయాయి. సామాన్య, మధ్యతరగతి వర్గాలను దృష్టిలో ఉంచుకుని నడుపుతున్న జనసాధారణ్ రైళ్లు రద్దీగా మారాయి. జనరల్ టికెట్ల విక్రయాలు భారీగా జరిగాయి. మొత్తం 24 బుకింగ్ కౌంటర్లు రాత్రింబవళ్లూ నిర్విరామంగా పనిచేస్తున్నాయి. జనసాధారణ్ రైళ్లకు అనూహ్య డిమాండ్ ఉండటంతో జనరల్ టికెట్ల విక్రయాలు భారీగా జరిగాయి. రైల్వేస్టేషన్‌లో ఆటోమేటివ్ టిక్కెటింగ్ వెండింగ్ మెషీన్ల(ఏటీవీఎం) దగ్గర అయితే విపరీతమైన రద్దీ ఉంది. మొత్తం 12 ఏటీవీఎంల దగ్గర టిక్కెట్లు జారీచేసే ఆపరేటర్ల సమయ వేళలను పెంచారు. సాధారణ రోజుల్లో 8 గంటల పాటు టిక్కెట్ విక్రయించే ఆపరేటర్లు 10గంటలు ఆపైనా జనరల్ టిక్కెట్లు జారీ చేస్తూనే ఉన్నారు.

10శాతం పెరిగిన ఆక్యుపెన్సీ

హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలకు నడుస్తున్న విమానాల్లో వారంరోజులుగా ఆక్యుపెన్సీ ఒక్కసారిగా 10శాతం పెరిగింది. ప్రాంతీయంగా విశాఖ, కడప, తిరుపతి నుంచి కూడా ఇంతేస్థాయిలో ఆక్యుపెన్సీ పెరగటం విశేషం. శుక్ర, శనివారాలలో అప్పటికప్పుడు టిక్కెట్లు దొరకటం కూడా దుర్లభమయింది. సాధారణ టిక్కెట్లు దొరకకపోవటం వల్ల బిజినెస్ క్లాస్ టిక్కెట్లలో చాలామంది రాకపోకలు సాగిస్తున్నారు.



విజయవాడలోని రామవరప్పాడు రింగు వద్ద ఉన్న ఫ్లైఓవర్‌కు సంక్రాంతి కళ వచ్చింది. ఈ రోడ్డుపై శనివారం భారీగా వాహనాలు బారులు తీరాయి.

చీమల బారులా..

కంచికచర్ల: హైదరాబాద్-విజయవాడ జాతీయరహదారి శనివారం వాహనాలతో కిటకిటలాడింది. సంక్రాంతి సందర్భంగా శుక్రవారం సాయంత్రం నుంచి ప్రారంభమైన వాహనాల రద్దీ ఇంకా తగ్గలేదు. జాతీయ రహదారిపై వాహనాలు చీమల బా రులా నడుస్తున్నాయి. శుక్రవా రం నుంచి జాతీయ రహదారిపై వాహనాల రద్దీ కనిపించినప్పటి కీ, అది శనివారం మరింత పెరిగింది. శుక్ర, శనివారాల్లో 25వేలకు పైగా వాహనాలు వచ్చాయి. వీటిలో 70 శాతానికి పైగా కార్లు కావటం విశేషం.

లోకం తీరు



చలికాలం

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
అనంతపురం	16.4	31.0
శ్రీకాకుళం	17.0	30.0
హైదరాబాద్	17.5	28.9
కర్నూలు	18.3	32.1
విజయవాడ	19.6	29.1



వలపు వలలో చిక్కుకోవద్దు

సినీప్రముఖుల పేర్లతో కొందరు మహిళలు సోషల్ మీడియా ద్వారా వలపు వల విసురుతున్నారు. అలాంటి వారికి సన్నిహితం కావొద్దు. సోషల్‌మీడియా విషయంలో సైన్యంలో ఎలాంటి ఆంక్షలు లేవు. కానీ దానిని నిర్మాణాత్మక శైలిలో వినియోగించుకోవాలి.

- ఆర్మీచీఫ్ జనరల్ బిపిన్ రావత్



నాపై రాళ్లేయాలని చూస్తే ఏకే 47తో సమాధానమిస్తా

మన పిల్లలు 200 మంది అపాయంలో ఉన్నప్పుడు బీజేపీ ఎక్కడ ఉంది? వారిని నేను కాపాడాను. నేను వెన్ను చూపను. కాల్పులు జరిగితే మొదటి తూటాకు నేనే ఎదురెళ్తాను. నరేంద్ర మోదీ, వసుంధరా రాజె, అశోక్ గెహ్లోత్ ఎవరైనా కానీ వారు రాళ్లు వేయాలని చూస్తే నేను ఏకే 47తో సమాధానం చెప్తా.

- నట్వర్ సింగ్ కుమారుడు జగత్ సింగ్


నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్ (విజయవాడలో)		డీజిల్	
పాత ధర	రూ. 72.75	పాత ధర	రూ. 67.46
కొత్త ధర	రూ. 72.82	కొత్త ధర	రూ. 67.49
పెరుగుదల: 7 పైసలు		పెరుగుదల: 3 పైసలు	



బీపీ టాబ్లెట్లతో.. మానసిక జబ్బులకు చెక్!

లండన్, జనవరి 12: రక్తపోటు(బీపీ), మధుమేహం వంటి సాధారణ జబ్బులకు వినియోగించే టాబ్లెట్లతో తీవ్రమైన మానసిక జబ్బులకు చెక్ పెట్టవచ్చని ఓ అధ్యయనం వెల్లడించింది. స్కిజోఫ్రీనియా, బైపోలార్ వంటి మానసిక జబ్బులను తగ్గించేందుకు సాధారణ మందులు పనిచేస్తాయని తెలిపింది. స్వీడన్‌లోని 1,42,691 మంది మానసిక రోగులకు కొలెస్ట్రాల్‌ను తగ్గించే హైడ్రాక్సీ మిథైల్ గ్లుటరిల్ కోఎంజైమ్‌ను, అధిక రక్తపోటు నియంత్రణకు వాడే ఎల్-టైప్ కాల్షియమ్ చానెల్ అంటాగొనిస్ట్స్(ఎల్‌టీసీసీ)ను, మధుమేహానికి వినియోగించే మెట్‌ఫార్మిన్ వంటి మందులను వాడి ఫలితాన్ని అంచనా వేశారు. బైపోలార్ డిజార్డర్, స్కిజోఫ్రెనియా లక్షణాలైన వ్యక్తిగత హానిని తలపెట్టుకునే పరిస్థితి రోగుల్లో తగ్గుముఖం పట్టినట్టు గుర్తించారు. ఈ అధ్యయనం తాలూకు వివరాలను 'జమ' సైకియాట్రీ పుస్తకంలో ప్రచురించారు. స్వీడన్‌కు చెందిన కరోలికా ఇనిస్టిట్యూట్, బ్రిటన్‌కు చెందిన యూనివర్సిటీ కాలేజ్ లండన్ పరిశోధకులు ఈ అధ్యయనం చేశారు.



రొమ్ము కేన్సర్‌కు 'నిశ్చరిన్' థెరపీ

న్యూ ఓర్లీన్స్(అమెరికా), జనవరి 12: చాప కింద నీరులా విజృంభిస్తోన్న మహమ్మారి కేన్సర్.. దీనికి ఫిజియోథెరపీ, కీమోథెరపీ, రేడియోథెరపీ వంటి చికిత్సలు ఉన్నప్పటికీ ఈ వ్యాధిని పూర్తిగా నిరోధించడం లేదు. అయితే, కేన్సర్ కణాల వ్యాప్తిని నిరోధించే సరికొత్త ప్రోటీన్‌ను తాజాగా పరిశోధకులు కనుగొన్నారు. రొమ్ము కేన్సర్ కణాల వ్యాప్తిని నిరోధించడంతో పాటు.. కణతిని తగ్గించడంలో 'నిశ్చరిన్' అనే ప్రోటీన్‌లో ఉండే ఎక్సోన్స్ దోహదం చేస్తాయని ఎల్ఎస్‌యు హెల్త్ న్యూ ఓర్లీన్స్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌లోని బయోకెమిస్ట్రీ అండ్ మాలిక్యుల్ బయాలజీ ప్రొఫెసర్ సురేశ్ అలహరి వెల్లడించారు.



"తీరం పొడవునా అలలు సృష్టించే సందడి ఎంత జోరుగా ఉంటుందో...
అలజడి లేని నడిసంద్రం కూడా అంతే అద్భుతంగా ఉంటుంది.
ఈ రెండు దశలనూ ఆస్వాదించిన వ్యక్తిగా చెబుతున్నాను..
నా జీవితం హుషారుగా, అందంగా ఉంది"...
అని అంటున్నారు నటి మీనా. సినిమా పరిశ్రమతో సుదీర్ఘమైన అనుబంధం ఉన్న మీనా 'నవ్య'తో ఆత్మీయంగా మాట్లాడారు.

నేనెప్పుడూ.. బ్రేక్ తీసుకోలేదు!

మిస్ చేసుకున్నా!

కెరీర్ పీక్స్‌లో ఉండగా కాల్షీట్లు లేక పోవడంతో ఎన్నో సినిమాలు నేను చేయాల్సినవి చేయలేకపోయా. 'నిన్నే పెళ్లాడుతా' అలా మిస్ అయిందే. 'క్షత్రియపుత్రుడు'లో రేవతిగారి పాత్రకు కూడా నన్నే అడిగారు. ఒకట్రెండు రోజులు సెట్‌కి కూడా వెళ్లా. ఆ తర్వాత చేయడం కుదరలేదు. 'పడయప్పా' (తెలుగులో నరసింహ)లో రమ్యకృష్ణ పాత్ర చేయమన్నారు. కుదరలేదు. కనీసం సౌందర్య పాత్రలో చేయమన్నారు. 'అదే వదులుకున్నాను. దీన్లో ఎందుకు చేస్తా' అని నవ్వుతూ చెప్పా. 'రాజా'లో వెంకటేష్‌గారి సరసన సౌందర్య చేసిన పాత్ర నేను చేయాల్సింది. అదే కాదు.. నేను వదులుకున్న చాలా పాత్రల్లో అప్పట్లో సౌందర్యను తీసుకునేవారు. 'ఆమె' పాత్ర ముందు నాకే వచ్చిందా..? ఏమో అంతగా గుర్తు లేదు. అయితే నేను వదులుకున్న పాత్రలు అనేకం. వాటిని ఇప్పుడు టీవీలో చూస్తుంటే అప్పటి విషయాలు గుర్తుకొస్తాయి.

'ముత్తు'ను మర్చిపోలేను!

'ముత్తు' చిత్రాన్ని మర్చిపోలేను. ఆ మధ్య వరకు కూడా జపాన్ నుంచి చాలా మంది అభిమానులు ఏవేవో గిఫ్టులు పంపించేవారు. ఇప్పుడు గిఫ్టుల సందడి తగ్గింది. త్వరలో 'ముత్తు'ని డిజిటలైజ్ చేసి రీ రిలీజ్ చేయబోతున్నారని తెలిసింది. ఎవరూ? ఏంటి? అనే వివరాలు ఇంకా తెలియ లేదు.

★ చుట్టూ చూస్తున్నా!

బాల నటిగా మేకప్ వేసుకున్న వేళావిశేషం ఏంటోగానీ కాసేపు విశ్రాంతిగా కూర్చోవడానికి, కంటినిండా నిద్రపోవడానికి, నచ్చింది తినడానికి వీల్లేనంత బిజీగా గడిపాను. ప్రతి పుట్టినరోజుకూ ఏదో ఒక సెట్లో ఉండేదాన్ని. ఆ యూనిట్ నాతో కేక్ కట్ చేయించేవారు. అంతటితో సందడి పూర్తయ్యేది. ఇప్పుడు దాన్నుంచి కాస్త బయటకు వచ్చా. నా పుట్టినరోజుల్ని మా కుటుంబ సభ్యుల మధ్య జరుపుకుంటున్నా. నాకోసం నేను సమయాన్ని కేటాయించుకుంటున్నాను. నా చుట్టూ ఏం జరుగుతుందో నిలిచి నిదానంగా చూడగలుగుతున్నాను. పరిస్థితులను విశ్లేషించగలుగుతున్నాను. నా ఫ్రెండ్‌తో కబుర్లు చెబుతున్నా. పండుగలకు షాపింగ్‌కు వెళ్తున్నా. నా చిన్నతనంలో సంక్రాంతి చాలా గొప్పగా ఉండేది. పాత చాపలు, దిళ్లు.. ఇంకా ఏవేవో భోగి మంటల్లో వేసేవారు. ఇప్పుడు అంత పెద్ద భోగి మంటలను సిటీల్లో చూడటం గగనమైపోతోంది. సంక్రాంతి రోజు మాత్రం శాస్త్రీయంగా పొంగళ్లు పొంగించి, చెరకు గడలు పెట్టి పూజలు చేస్తున్నారు. కొన్ని హోటళ్లలోనూ సంప్రదాయబద్ధంగా ఆ రోజు వంటలు ఉంటున్నాయి. నాకు వ్యక్తిగతంగా దీపావళి అంటే చాలా ఇష్టం. ఒకసారి నాకు బాగా గుర్తు. దీపావళి రోజున రాజోలులో ఉన్నా. చినుకులు పడి టపాసులు తడిసిపోయి సరిగా కాలను కూడా లేదు. అయినా ఫైవ్ థౌజండ్ వాలా, టెన్ థౌజండ్ వాలాలు కాల్చా. ఇప్పుడు నా కూతురు నైనికా పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని చప్పుడు చేసే టపాసులు వద్దంటోంది. మూడో తరగతికే తను ఇలాంటి విషయాలు ఆలోచిస్తుంటే నాకు సంతోషంగా ఉంది. తనకోసం నేను కూడా టపాసులు కాల్చడం మానేశా!

ఆ 'దృశ్యం' చూడదు!

నా చిత్రాల్లో మా వారికీ, మా పాపకూ 'దృశ్యం' చాలా ఇష్టం. ఎన్నిసార్లు వచ్చినా చూస్తారు. మా పాప ఆ సినిమాలో క్లైమాక్స్ సీన్ మాత్రం చూడదు. మలయాళంలోనే క్లైమాక్స్ సీన్‌లో కొట్టడం వంటివి చూసి చాలా బాధపడింది. తెలుగులో క్లైమాక్స్ సీన్ వచ్చేటప్పుడు లేచి వెళ్లిపోయింది. 'మీరు చూసి రండి. నేను బయట ఉంటా' అని తను అన్న మాటలు నాకింకా ఇప్పటికీ గుర్తే.

★ గొప్ప గిఫ్ట్!

మా వారి పేరు విద్యాసాగర్. సాఫ్ట్‌వేర్ ఇంజినీరు. తెలుగు వ్యక్తి. నా స్నేహితుల ద్వారా పరిచయం. అది ప్రేమగా మారే సమయానికి మా పెద్దలు మా పెళ్లికి ఏర్పాటు చేశారు. దాంతో మేమిద్దరం మా ప్రేమను ఒకరితో ఒకరం ఎప్పుడూ ప్రత్యేకంగా వ్యక్తం చేసుకునే అవకాశం రాలేదు. మేం ఒకరికి ఒకరం ఇచ్చుకున్న గొప్ప గిఫ్ట్ మా పాప నైనిక. ఇటు నాకూ, అటు తనకీ తోబుట్టువులు లేరు. దాంతో మా పాప ఎదుగుదలను మేం చాలా అపురూపంగా చూస్తున్నాం. ఆయన చాలా స్వీట్ పర్సన్. సినిమా లవర్. విడుదలయ్యే ప్రతి సినిమా ట్రైలర్లు, పాటలు నాకు పంపిస్తుంటారు. పెళ్లైన కొత్తలో చాలా సినిమాలను మొదటిరోజు మొదటి ఆట చూసేవాళ్లం. కానీ పాప పుట్టాక ఆ రద్దీలో తనకు ఇబ్బంది అవుతుందని ఇప్పుడు కాస్త మానుకున్నాం. మా పాప విజయ్ సినిమా 'తెరి'లో నటించిన తర్వాత తనకూ ఫ్యాన్స్ పెరిగారు. చదువు, సినిమాలు బ్యాలన్స్ చేయడం చాలా కష్టం. అది తెలిసిన వ్యక్తిగా తనకు చాలా సినిమాల్లో అవకాశం వచ్చినా నేను అంగీకరించలేదు. తెలుగులో ఆ మధ్య అఖిల్ సినిమా కోసం కూడా అడిగారు. కానీ వద్దని చెప్పాం.

★ అనుకోలేదు!

నా పెళ్లి కుదిరేనాటికి నేను 'వెంగమాంబ' సినిమా షూటింగ్‌లో ఉన్నా. ఓ వైపు ఆ పని, మరోవైపు షాపింగ్ అంటూ నా హడావిడిలో నేనుంటే దర్శకుడు చేరన్ నా దగ్గరకు వచ్చి 'ప్లీజ్ మీనా. 'పొక్కిషం' చిత్రంలో పద్మప్రియకు డబ్బింగ్ చెప్పు. నీ గొంతంటే నాకు చాలా ఇష్టం. ఈ కేరక్టర్‌కు పక్కాగా సూటవుతుంది. కాదనకు' అని అడిగాడు. అతను నాకు మంచి ఫ్రెండ్. అడిగిన తీరుకు కాదనలేక వెళ్లి డబ్బింగ్ చెప్పా.

అలాగే ఇమాన్‌గారు ఒకసారి ఫోన్ చేసి పాట పాడమన్నారు. తీరా అక్కడికి వెళ్లాక 'ఒన్ బార్.. టూ బార్.. టెంపో.. హై పిచ్' అంటూ ఏవో నాకు తెలియని కొత్త భాషలో మాట్లాడారు. 'నాకు ఇంతే వచ్చు. మీకు నచ్చితే పాడతా. లేకుంటే లేదు' అని అన్నా. అయినా నా గొంతు నచ్చి పాడించారు. అలా రెండు పాప్ ఆల్బమ్స్ చేశా. అవన్నీ సరదాగా చేసినవే కానీ, సీరియస్‌గా చేసినవి కావు.

★ అదే సుఖం!

ఇప్పటిదాకా సినిమాలు, సీరియళ్లు, రియాలిటీ షోలు చాలా చేశాను. నేను గమనించినంతలో సినిమాలు, సీరియళ్లలో నటించినప్పుడు కాస్త ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. కానీ రియాలిటీ షో అలా కాదు. ఎక్కువ శాతం చెన్నైలోనే జరుగుతాయి. ఏసీ ఫ్లోర్స్ ఉంటాయి. అంత పని ఒత్తిడి ఉండదు. కాకపోతే చిన్న పిల్లల షోలు చేసేటప్పుడు 'మీరు బాగా చేయ లేదు' అని చెప్పడం చాలా కష్టం. అవతలివారిని హర్ట్ చేయడం నాకెప్పుడూ ఇష్టం ఉండదు. అలాంటిది చిన్నపిల్లల పెర్ఫార్మెన్స్ బాగా లేదని చెప్పడం ఎంత కష్టం? ఆ ఒక్క కష్టం తప్పితే, మిగిలిందంతా అక్కడ హ్యాపీనే. పైగా ఎప్పుడూ కలర్‌ఫుల్‌గా డ్రెస్ చేసుకోవచ్చు. ఇప్పుడే కాదు సినిమాల్లో నటిస్తున్నప్పుడు కూడా నేనెప్పుడూ ట్రెండీగా ఉండేదాన్ని. 13 ఏళ్లకే హీరోయిన్ అయ్యాను. ఆ వయసులో కొత్తగా ఏం చూసినా కొనాలనిపించేది. అందుకే మార్కెట్లోకి కొత్తగా ఏం వచ్చినా షాపింగ్ చేసేదాన్ని. ఇప్పుడు ఆన్‌లైన్ షాపింగ్ కూడా చేస్తున్నా. ఆన్‌లైన్‌లో పాప కోసం ఎక్కువగా చూస్తుంటా. ఒకప్పుడు నాకు నేనే ఫస్ట్ ప్రయారిటీ. కానీ ఇప్పుడు ఆ స్థానంలోకి నా కూతురు వచ్చేసింది.

★ బ్యాచ్ సిద్ధమవుతోంది!

ఇండస్ట్రీలో 1980ల్లో ఉన్న నటీనటులందరూ ఓ బ్యాచ్‌గా ప్రతి ఏడాదీ కలుస్తున్న సంగతి తెలిసిందే. వారిని చూసి ముచ్చటేసి 'నేను కూడా 80ల్లో నటించాను కదా నన్ను కూడా మీ బ్యాచ్‌లో చేర్చుకోండి' అని అడిగా. '80ల్లో హీరోయిన్ అయిన వాళ్లకే ఛాన్స్. చిన్నపిల్లలకు ఇక్కడ చోటులేదు' అన్నారు (నవ్వుతూ). వెంటనే నేను 90ల్లో వచ్చిన వారితో ఈ విషయం చెప్పా. స్పెషల్ గ్రూప్ ఏర్పాటైంది. కె.ఎస్.రవికుమార్‌గారు, సుందర్.సి.గారు, శంకర్ గారు, రెహమాన్‌గారు, రవితేజగారు, శ్రీకాంత్‌గారు, తేజగారు.. ఇంకా చాలా మంది అందులో సభ్యులు. మేమందరం ఒకసారి కలవాలని అనుకుంటున్నాం. కానీ ఎప్పటికప్పుడు అందరూ బిజీగా ఉండటంతో కుదరడం లేదు. హీరోయిన్లలో నేను, రంభ, సంఘవి, సంగీత, రోజా, మహేశ్వరి, లైలా... ఇలా చాలా మంది తరచూ కలుస్తుంటాం. అప్పట్లో సెట్లో జరిగిన ముచ్చట్లు, అపరిపక్వంతో వ్యవహరించిన సందర్భాలు, మానసికంగా ఎలా ఉండేది? ఒకటా రెండా? చాలా విషయాలనే పంచుకుంటాం. మాలో రంభ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. మేం కలిసిన ప్రతిసారీ తనే ఆ ఫొటోలను పోస్ట్ చేస్తుంది. నేను సోషల్ మీడియాలో లేను. అంత ఓపిగ్గా పోస్టులు పెట్టి, ట్యాగులు పెట్టడం.. అబ్బో.. నా వల్ల కాదు. అందుకే నేను దూరంగా ఉంటా.



> నాకు వంట రాదు. ఇంట్లో వంటమనిషి ఉంటుంది. లేకుంటే అమ్మ వండుతుంది. మా పాప పుట్టినప్పుడు మాత్రం యూట్యూబ్‌లో బేబీ ఫుడ్ చేయడం నేర్చుకున్నా. జీవితంలో ఎప్పుడూ కడుపునిండా నచ్చింది తిన లేదు. ఆ మధ్య నా కూతుర్ని చూసినప్పుడు 'తనకి ఇష్టమైంది తినగలుగుతోంది కదా? నేనెందుకు ఇలా ఉన్నాను' అని అనిపించింది. వెంటనే వ్యాయామం మానేసి, నచ్చింది బాగా తినడం మొదలుపెట్టా. మా అమ్మ నన్ను చూసి 'ఏం చేస్తున్నావో అర్థమవుతోందా' అని కూడా అడిగింది. 'అవును.. తింటున్నా. నచ్చింది.. నచ్చినంత తింటున్నా' అని కోపంగా, విసుగ్గా సమాధానం చెప్పా. ఇప్పుడు బరువు పెరిగిన నన్ను నేను చూసుకుంటుంటే 'అబ్బా.. తప్పు చేశానా' అని అనిపిస్తోంది. అందుకే ఎక్సర్‌సైజ్‌లు మొదలుపెట్టా. ఏదైనా క్రమంగా జరగాలనేది నా సిద్ధాంతం. రాత్రికిరాత్రి మార్పు కోరుకోను.

★ దర్శకత్వం.. నో ఐడియా!

అలాగే నేను దూరంగా ఉండాలనుకునే మరో అంశం డైరక్షన్. నిర్మాణ సంస్థ మొదలుపెట్టాలని కూడా మేం ఎప్పుడూ అనుకోలేదు. భగవంతుడు నాకు ఇచ్చిన నటనను గుర్తించి నాకు అవకాశాలు వస్తూనే ఉన్నాయి. త్వరలోనే మలయాళంలో ఓ భారీ సినిమాలో అతిథి పాత్రకు సంతకం చేయబోతున్నా. నేను నా ఇంటిని, పాపను వదిలి సెట్‌కు రావాలంటే అవతలివైపు నేను చేసే పాత్ర అంతకు రెట్టింపు ముఖ్యమైనదై ఉండాలి. మంచి పాత్రల్ని ఎప్పుడూ వదులుకోలేదు. అందుకే కెరీర్లో ఇప్పటిదాకా నేను బ్రేక్ తీసుకోలేదు. ఏదో ఒక భాషలో బిజీగా ఉన్నా.



• డా. చల్లా భాగ్యలక్ష్మి

ఎంత చేశానో నాకు తెలుసు!



పట్టుదల.. ప్రయత్నం.. ప్రణాళిక
గెలుపు దారికి రాజమార్గాలు.
ఆత్మసంతృప్తికి అసలు సిసలైన అర్థాలు.
క్రిష్ కెరీర్ మొదటి నుంచీ నమ్మిన సూత్రాలు!
తన పదో చిత్రం 'యన్టీఆర్ మహానాయకుడు' సెట్లో 'రెడీ.. యాక్షన్' అంటున్న క్రిష్‌తో 'నవ్య' సంభాషణ

యన్.టి.ఆర్. సినిమా మీతో ఎలా మొదలైంది?

'గౌతమీపుత్ర శాతకర్ణి' విడుదల చేస్తున్న సమయంలో విష్ణు ఇందూరిగారు 'యన్.టి.ఆర్ బయోపిక్ చేస్తావా' అని అడిగారు. అప్పుడు నాకు కథపై క్లారిటీ లేదు. 'అమ్మో ఇది బృహత్తరమైన పని. నేను కాదులే..' అని అన్నా. కానీ ఆ తర్వాత ముంబయ్‌లో ఉన్నప్పుడు ఒకరోజు తెల్లవారు జామున నాలుగున్నరకు జుహూ బీచ్‌లో తిరుగుతున్నా. అప్పుడు నాకు 'ఎన్టీఆర్ అంటే నందమూరి తారకరామారావు గారు. ఆ పేరును అటు వైపు నుంచి చూస్తే రామ తారకం నందమూరి' అనే ఆలోచన తట్టింది. ఒక్క క్షణం చాలా గొప్పగా అనిపించింది. ఎక్కడో ఒకబ్బాయి పుట్టాడు. పేరు తారక రామారావు. ఒకమ్మాయి పుట్టింది. ఆమె రామతారకం. ఈ ఆలోచన అనే దారాన్ని పట్టుకుని చివరిదాకా వెళ్లా! అలాంటి బృహత్తర ప్రాజెక్ట్‌లో నా పేరు మిళితమైనందుకు అద్భుతంగా అనిపిస్తోంది. బయోపిక్ కోసం ఎన్టీఆర్‌గారి సినిమాల్లోని సీన్లను మళ్లీ డైరక్ట్ చేస్తుంటే, ఆయన్నే డైరక్ట్ చేసినట్టు అనిపిస్తోంది. నా జీవితానికి ఇది గొప్ప ఆశీర్వాదం.

'యన్.టి.ఆర్'కు దర్శకుడిగా ఇంకొకరి పేరు మొదట విని పించినప్పుడు 'మిస్ అయ్యాం' అని ఏమైనా అనుకున్నారా?

మిస్ అయిన భావన లేదు. తేజ గారు గొప్పగా చేయబోతున్నారని అనుకున్నాను. కానీ అనివార్య కారణాల వల్ల ఆయన ఈ ప్రాజెక్ట్ చేయనప్పుడు, ఇది నా వరకు వచ్చినప్పుడు 'ఈ బాధ్యత తీసుకుంటే బావుంటుంది' అని అనిపించింది. నిమిషం ఆలస్యం చేయకుండా తీసుకున్నా. ఒత్తిడిగా భావించ లేదు. అనుక్షణం అప్రమత్తంగా భక్తిగా, బాధ్యతగా చేశాను. ఎందుకంటే ఎన్టీఆర్ సూర్యుడు. నేను చేసే సినిమా సూర్యుడి ముందు దివిటీ కాకూడదు. ఈ మధ్య నా ఫ్రెండ్ ఒకతను సినిమా చూసి 'నువ్వు దివిటీ పెట్టలేదులే. భూతద్దం పెట్టావు. ఆ భాస్వరం మండడానికి' అని అన్నాడు. అది చాలా మంచి కాంప్లిమెంట్. ఎన్టీఆర్ ప్రభను తగ్గించకుండా చెప్పగలిగినందుకు కించిత్ గర్వంగా అనిపిస్తోంది. గొప్ప బాధ్యతను సగం నెరవేర్చా. రెండో సగానికి సంబంధించిన పనుల్లో ఉన్నా.

ఎన్టీఆర్ జీవితాన్ని 'నిర్దిష్ట సమయం'లో బంధించడం ఎలా?

దానికి నేను వందకు వంద మార్కులు స్క్రీన్‌ప్లేకు ఇచ్చుకుంటా. ఆయన అసామాన్యంగా ఎదిగిన సామాన్య రైతుబిడ్డ. ఆయన గురించి అందరికీ తెలుసు. కానీ ఎవరికీ పూర్తిగా తెలియదు. ఆయన ఒక అద్భుతం. అంచనాలకు అందని వ్యక్తి. ఆయన తన అంతరంగాన్ని శ్రీమతి ముందు మాత్రమే ఆవిష్కరించి ఉంటారేమో! ఆ ఊహను ఆవాహన చేసుకుని, అవగాహన చేసుకుంటూ ప్రయాణం చేశా. అది సఫలీకృతమైంది.

కథను బసవతారకం కోణంలో చెప్పాలనుకున్నారేం?

గత మేలో బాలకృష్ణగారు... విద్యాబాలన్‌ని కలవడానికి ముంబయ్ వచ్చారు. ఆ రోజు తళుక్కుమన్న ఆలోచన అది.

'యన్.టి.ఆర్' చూసినవారు ప్రస్తావించిన నెగటివ్స్?

అవి ఏవైనా... రంధ్రాన్వేషణను పట్టించుకునే పరిస్థితిలో నేను లేను. ఎందుకంటే ఆ సినిమాకు ఏం చేశానో, ఎంత చేశానో నాకు తెలుసు. ఈ రోజుల్లో ఎక్కువ ఒత్తిళ్లు, సంకోచాలున్నాయి. ఎన్టీఆర్ ఫ్యాన్ ఏమైనా అంటే తట్టుకోగలనే తప్ప, వేరెవరో వచ్చి ఏవో చెబుతుంటే వినదలుచుకోలేదు.

ఎన్టీఆర్ సినిమాల్లోకి రావడానికి పునాది నాటకాలే! మీ చిత్రంలో నాటకాల ప్రస్తావన ఎక్కడా లేదు...

మీరు చూసింది మొదటి భాగమే. లేదని ఎందుకనుకుంటారు? అదీ ఆడియోలో పాటలు సరిగా వింటే ఆ మాట అనరు. 'ఉమ్మడిలోగిట సయోధ్యుడా..' అంటూ మీసాల నాగమ్మ కథను కూడా ప్రస్తావించాం.

రామకృష్ణ కన్నుమూసిన ఘట్టాన్ని 'ఇరుగు-పొరుగు' షూటింగ్‌లో అని చూపించారు. 'మహామంత్రి తిమ్మరుసు' షూటింగ్‌లో అని పుండరీకాక్షయ్య గతంలో చెప్పారు.

లేదండీ. 'దక్షయజ్ఞం' సమయంలో మశూచి వచ్చింది. నేను చేసిన రీసెర్చ్ ప్రకారం 'ఇరుగు-పొరుగు' కామెడీ సీన్ జరుగుతుండగానే ఆ ఘటన జరిగింది. షూటింగ్ స్పాట్‌లో వెంపటి సత్యంగారున్నారట. ఎన్టీఆర్‌గారికి కారా కిళ్లీ తినే అలవాటుంది. కొడుకు పోయాడని తెలిసిన బాధలో ఉన్నప్పుడు కారా కిళ్లీ కట్టించమని చెప్పి గట్టిగా నమిలి, షాట్ చేశారట. అంతకు ముందు కూడా ప్రతిరోజూ లంచ్ బ్రేక్‌లో ఇంటికి వెళ్లొస్తూ ఉండేవారు. స్టూడియోలో ట్రంక్ కాల్ ఉండేదట. ఇంట్లో లైట్నింగ్ కాల్ ఉండేదట. ప్రతిరోజూ లైట్నింగ్ కాల్ చేసుకుని సెట్‌కు మళ్లీ వచ్చేవారట. నేను చేసిన రీసెర్చ్ ప్రకారం ఇదే! ఒకవేళ అది తీసి ఉంటే వీళ్లందరూ నన్ను తిట్టేవారు. ఇది చేశాను కాబట్టి ఇప్పుడు ఇలా అడుగుతున్నారు.

ఆ మాటకు ఇక్కడ చోటు లేదు!

'యన్.టి.ఆర్'ను చుట్టేశారని ఎవరన్నారో కానీ ఎన్టీఆర్‌గారి సినిమా ఎలా చుట్టేస్తాం? పనిదినాలు తక్కువైనంత మాత్రాన ఆ మాట అంటే ఎలా? సినిమాలో ఏం తీయాలనుకున్నది పక్కాగా పేపర్ మీద రాశాం. షెడ్యూల్స్ అన్నీ పేపర్ మీద ఉంటాయి. ప్రతిదీ 15 రోజులకు ముందే ప్లాన్ చేశాం. బయోపిక్ సెకండ్ పార్ట్ 'మహానాయకుడు'కు సంబంధించి రాజర్షి పాట, చైతన్య రథానికి సంబంధించిన పాట బ్యాలన్స్ ఉన్నాయి. ఒక పనికి 'ఇంత' సమయాన్ని కేటాయించాలనే నిర్దిష్టత సినిమా పరిశ్రమలో లేదు. ఇదే కెమెరామ్యాన్‌తో చాలా యాడ్స్ చేశా. సమయాన్ని నిర్దిష్టంగా చెప్పి, ఆయనకు తాంబూలాలు ఇచ్చేస్తా. ఆ తర్వాత అంతా ప్రణాళిక ప్రకారమే సాగుతుంది. కాబట్టి చుట్టేయడం అనే మాటకు చోటు లేదు.



కె.వి.రెడ్డిగారు లాస్ట్ స్టేజ్‌లో ఉన్నప్పుడు వాళ్లబ్బాయికి ఎన్టీఆర్ సాయం చేసిన విషయం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం. కానీ మీరు దాన్ని విస్మరించారు.

లేదండీ. షూట్ చేశాం. డిలిటెడ్ సీన్స్‌లో ఉంది. నాకు 2017లో కె.వి.రెడ్డి అవార్డు వచ్చింది. 'మహానటి'లోనూ, 'యన్.టి.ఆర్'లోనూ నేనే కె.వి.రెడ్డిగా చేశాను. 'శ్రీకృష్ణ సత్య' సినిమా గురించి అద్భుతంగా నాలుగు సీన్లు తీసి, ఎడిటింగ్‌లో పక్కన పెట్టేశాం. ఒక వ్యక్తి తనకు సాయం చేసిన గురువుగారికి తిరిగి సాయం చేయడమనేది గొప్ప విషయమే. కానీ ఎన్టీఆర్ వ్యక్తిత్వం తెలిసిన వాళ్లందరికీ ఇది తెలుసు. నిడివిని దృష్టిలో ఉంచుకుని ఆ సన్నివేశాలను తీసేశాం.

విద్యాబాలన్ పాత్ర గురించి?

విద్యాగారు లేకుండా ఈ సినిమాను మేం ఊహించుకోలేకపోతున్నాం. ఆమె డిక్షన్, పాత్రను ఆమె అప్రోచ్ అయిన తీరే గొప్పగా అనిపిస్తుంది. సినిమాకు కావాల్సిన మూడ్‌ని బాగా సెట్ చేశారు. 'నీకూ నాకూ రెండు ఇష్టాలుంటాయా బావా' అని ఆమె అన్నప్పుడే చిత్రానికి బలమైన పునాది పడింది. అలాగే ఎల్వీ ప్రసాద్‌గారి పాత్ర చేసిన బెంగాలీ నటుడు జిష్షుసేన్ గుప్తా. 'మణికర్ణిక'లో కంగనకు భర్తగా చేశారు. నాకు మంచి ఫ్రెండ్. పాత్ర నచ్చి ఈ సినిమా చేశారు. ప్రతి ఒక్కరూ ఓ మంచి వాతావరణాన్ని క్రియేట్ చేశారు. ఎన్టీఆర్ మహాప్రస్థానాన్ని పది సినిమాల్లో తీయాలి. అప్పుడే క్లియర్‌గా ఎస్టాబ్లిష్ చేయగలం. ఏ పాత్రలైనా సరే... ఆయన ప్రయాణంలో ఆయన జీవితాన్ని మలుపు తిప్పినవే. ఆయన వాళ్ల జీవితాన్ని మలుపు తిప్పినవే. అందుకే ప్రతిదీ అందంగా ఉండేలా చక్కటి ముడులు వేస్తూ, వాటిని విప్పుతూ వెళ్లాం.

ఎన్టీఆర్‌ని పరిచయం చేసిన నటి కృష్ణవేణి ప్రస్తావనే లేదు?

ముందు అనుకున్నాం. కానీ స్క్రీన్ ప్లే ఫార్మాట్‌లో అది సెట్ కాలేదు. ఎవరినీ తక్కువ చేసి చూపించలేదు. శోభనాచల స్టూడియోస్ అని బ్యానర్లు చూపించాం. కథను ఓ దర్శకుడిగా, కథకుడిగా, తెలుగువాడిగా ఆలోచించా. అలాగే చెప్పా.

ఈ సినిమా కోసం 'మణికర్ణిక'ను వదులుకున్నారా?

వదులుకోవడం అంటూ ఏమీ లేదు. నేను నా వర్క్ మొత్తం పూర్తి చేసిచ్చాను. ఏప్రిల్‌లో రావాల్సిన సినిమా.

మిగతా 'దృశ్యం' పేజీలో...



సినీ ప్రముఖులతో మోదీ

'పిఎం నరేంద్రమోదీ'లో మోదీగా వివేక్ ఒబెరాయ్



లాల్జీ దేవరియా



రజత్ కపూర్

హిందీ చిత్రసీమలో 'నమో' జపం ఎక్కువైందిప్పుడు! సినిమాల్లోనూ... సినిమాల బయటా కూడా!! మన దేశ ప్రధాని నరేంద్రమోదీ నామానికి సంక్షిప్త రూపమే ఈ 'నమో'! లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీటౌన్ చేస్తున్న 'నమో' జపం జనాల్లో ఆసక్తి కలుగజేస్తోంది. మోదీని ఎవరు ఎలా చూపిస్తారోననే ఆసక్తి అందరిలో నెలకొంది.

తెరనిండా... నమో... నమో!

భాషతో సంబంధం లేకుండా భారతదేశంలో ప్రతిచిత్ర పరిశ్రమలోనూ బయోపిక్స్‌కి ఆదరణ బావుందిప్పుడు! హిందీ చిత్ర పరిశ్రమలో బయోపిక్స్ ఎక్కువ సంఖ్యలో వస్తున్నాయి. అయితే.. రాజకీయ నేపథ్యంలో వచ్చిన హిందీ బయోపిక్స్ సంఖ్య మాత్రం తక్కువే. ఇటీవల వచ్చిన బయోపిక్స్‌లో మాజీ ప్రధాని, కాంగ్రెస్ నేత మన్మోహన్ సింగ్ మీద సంజయ్ బారు రాసిన పుస్తకం ఆధారంగా రూపొందిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' (హిందీలో ఈ నెల 11న విడుదలైంది) ఒక్కటే చెప్పుకోదగ్గ పొలిటికల్ బయోపిక్! అదీ మన్మోహన్ ప్రతిష్ఠను మసకబార్చే విధంగా ఉందని ఆయన అభిమానుల, కాంగ్రెస్ వాదుల విమర్శలు ఎదుర్కొంటోంది. ఈ విమర్శల్ని, ఫలితాన్ని పక్కన పెడితే... ఈ చిత్రంతో సమానంగా, ఇంకాస్త ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్న బయోపిక్ 'పిఎం నరేంద్రమోదీ'. 'దేశభక్తే నా శక్తి' అనేది ఉపశీర్షిక.

తండ్రీకొడుకుల ప్రయత్నం

మోదీగా వివేక్ ఒబెరాయ్ నటిస్తున్న 'పిఎం నరేంద్రమోదీ' చిత్రాన్ని 23 భాషల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మోదీగా వివేక్ ఫస్ట్ లుక్‌నూ 23 భాషల్లో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ పాలిత మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్య అతిథిగా హాజరు కావడంతో పాటు పలు అంశాలు మోదీకి అనుకూలంగా ఈ చిత్రం రూపొందుతోందనే సంకేతాలను ఇచ్చాయి. 'మేరీ కోమ్', 'సరబ్‌జిత్' చిత్రాలకు దర్శకత్వం వహించిన ఒమంగ్ కుమార్ ఈ చిత్రానికి దర్శకుడు కావడంతో ఆయన మోదీని ఎలా చూపిస్తారనే ఆసక్తి నెలకొంది. ఈ చిత్రానికి వివేక్ ఒబెరాయ్ తండ్రి సురేశ్ ఒబెరాయ్ ఓ నిర్మాత.

స్క్రిప్ట్ వర్క్‌లో పరేశ్!

నిజానికి, ఒబెరాయ్ తండ్రీకొడుకుల కంటే ముందు మోదీ మీద చిత్రాన్ని తీస్తానని ప్రకటించినది నటుడు, భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి చెందిన వ్యక్తి పరేశ్ రావల్. ఆయన తీసే సినిమా ఎవరికి అనుకూలంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు! వివేక్ ఒబెరాయ్ 'పిఎం నరేంద్రమోదీ' సినిమా ప్రకటన, ఫస్ట్ లుక్ వచ్చాక... ఆయన స్పందించారు. "మోదీపై నేను తీయాలనుకున్న సినిమా స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. తప్పకుండా సినిమా తీస్తా. అయితే... ప్రస్తుతానికి సినిమాను పక్కన పెట్టాను. అంతకు మించి ఇప్పుడు ఏం చెప్పలేను. మోదీగా నేను తప్ప ఎవరూ చక్కగా నటించలేరు" అని పరేశ్ రావల్ పేర్కొన్నారు. మోదీగా పరేశ్ నటిస్తూ, నిర్మించనున్న సినిమా ఎప్పుడు పట్టాలు ఎక్కుతుందో మరి?!!

సల్మాన్ పాత్ర ఉంటుందా?



వివేక్ ఒబెరాయ్ 'పిఎం నరేంద్రమోదీ' సినిమాలో సల్మాన్‌ఖాన్ పాత్ర ఉంటుందా? ఈ సందేహం సోషల్ మీడియాలో చాలామందికి వచ్చింది. దీనికి ఓ ప్రత్యేక కారణం ఉంది. గతంలో ఓసారి సల్మాన్‌తో కలిసి మోదీ గాలిపటాలు ఎగురవేశారు. వీరిద్దరూ చాలాసార్లు కలిశారు. అప్పట్లో అదో ట్రెండింగ్ టాపిక్! సల్మాన్‌కి, వివేక్‌కి మధ్య ఓసారి గొడవలు జరిగాయి... ఐశ్వర్యారాయ్ విషయంలో! ఈ రెండు సందర్భాలకు ముడిపెడుతూ... సల్మాన్ పాత్రకు సినిమాలో వివేక్ ఒబెరాయ్ చోటు కల్పిస్తారా? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మోదీలా వివేక్ ఒబెరాయ్ కనిపించడం లేదని కొందరు కామెంట్ చేస్తున్నారు. ఈ చిత్రానికి ప్రధాని అనుమతి ఉందని తాను అనుకోవడం లేదని నటుడు, ఎంపి శత్రుఘ్న సిన్హా వ్యాఖ్యానించారు.

ఆల్రెడీ గుజరాతీలో...

గుజరాతీ భాషలో మోదీపై ఇప్పటికే 'నమో సోనే గమో' అని ఓ చిత్రం రూపొందింది. ఐదేళ్ళ క్రితమే పూర్తయిన ఈ చిత్రం రాజకీయ కారణాల వల్ల విడుదల కాలేదని చిత్రదర్శకుడు కె. అమర్ పేర్కొన్నారు. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తీశారు. ఇందులో మోదీగా నటించిన 60 ఏళ్ళ లాల్జీ దేవరియా తాను మోదీ భక్తుడిగా ప్రకటించుకున్నారు. ఇక, ఈ నెల 11న విడుదలైన 'ఉరి'లో మోదీ పాత్రను రజత్ కపూర్ పోషించారు. అదే రోజున విడుదలైన మరో చిన్న హిందీ సినిమా 'బెటాలియన్ 609'. గతంలో ఓ నేషనల్ న్యూస్ ఛానల్ షోలో మోదీగా కనిపించిన కెకె శుక్లా, భారత ఆర్మీ నేపథ్యంలో దర్శకుడు బ్రిజేశ్ త్రిపాఠీ తీసిన ఈ ఫిక్షనల్ ఫిల్మ్‌లో మోదీని పోలిన పాత్రను పోషించారు. ఇంకెన్ని సినిమాల్లో మోదీ కనిపిస్తారో మరి?!!

● సత్య పులగం

బుల్లితెర సంక్రాంతి



పండగ సంబరాల్లో బుల్లితెర నటీనటులు



జూ.ఎన్టీఆర్

సంక్రాంతి వస్తోందంటే బుల్లితెర కూడా సందడిగా మారుతుంది. సంక్రాంతి వినోదాలు వెదజల్లుతుంది. ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తూ ఉంటారు. మరి ఈ వినోదాలకు తోడుగా ఓ సూపర్‌హిట్ 'బొమ్మ' బుల్లితెరపై పడితే ఆ కిక్కేవేరు కదూ! 'జీ-తెలుగు' ఛానెల్ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి సరికొత్త వినోదాలతో సిద్ధమవుతోంది. సంక్రాంతి అంటే పల్లెటూళ్లే కళ్ల ముందు కదులుతాయి. అందుకే 'జీ-తెలుగు కుటుంబం'కు చెందిన కొంత మంది సీరియల్ నటులు, యాంకర్లు ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాలోకి అడుగుపెట్టారు. కోరుమిల్లి, రామచంద్రాపురంలకు వెళ్లారు. కుస్తీలు పట్టారు. కబడ్డీ ఆడారు. సైకిల్ పోటీల్లో నువ్వా...? నేనా? అనుకున్నారు. అంతేకాదు సాయంత్రం పూట ఆటాపాటలతో అక్కడి వారిని ఆకట్టుకున్నారు. 'ఆర్య-2, గుంటూరు టాకీస్' చిత్రాల ఫేమ్ శ్రద్ధాదాస్, ఇటీవల గూఢచారి చిత్రంతో ఆకట్టుకున్న నటి మధుశాలిని, 'కుమారి 21' ఫేమ్ హెబ్బా పటేల్... వీళ్లందరూ కూడా తమ ఆటపాటలతో అలరించారు. ఈ హంగామా చూడాలంటే జనవరి 14, 15 తేదీల్లో ఉదయం 9 గంటలకు జీ- తెలుగు ఛానెల్‌లో ప్రసారం అవుతుంది.

'సూపర్‌హిట్' ఆఫర్

సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆదివారం (జనవరి 13) జీ- తెలుగు ఛానెల్ 'అరవింద సమేత' చిత్రాన్ని ప్రసారం చేయనుంది. ఈ సినిమా చూస్తూ బహుమతులూ పొందవచ్చు. 'జీ-తెలుగు', 'జీ తెలుగు హెచ్‌డీ' ఛానెళ్లలో ఈ రోజు సాయంత్రం 5:30 గంటలకు ప్రసారమయ్యే ఈ చిత్రాన్ని చూస్తున్నప్పుడు మధ్యలో కొన్ని ప్రశ్నలు అడుగుతారట. వాటికి సరైన సమాధానాలు ఎస్సెమ్మెస్ చేసిన వారిలో పది మందిని ఎంపిక చేసి 'అరవింద సమేత' చిత్రంలో ఎన్టీఆర్ ఉపయోగించిన సైకిల్‌ను పోలిన మోడల్ సైకిళ్లను బహుకరిస్తామని జీ తెలుగు ఛానెల్ ఓ ప్రకటనలో తెలిపింది.

టీవీ దృశ్యం

పతీ, పత్నీ ఔర్ వో!

'సేక్రెడ్ గేమ్స్' వెబ్‌సిరీస్‌లో 'కుకూ' అనే ట్రాన్స్‌జెండర్ పాత్రలో నటించిన కుబ్రా సైత్ ఇప్పుడు బాలీవుడ్‌లో క్రమంగా మంచి ఆఫర్లు సంపాదిస్తున్నారు. అంతేకాదు పలు వెబ్‌సిరీస్‌లలో నటించడానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు కూడా. వాటిలో ఒక వెబ్‌సిరీస్ పేరు 'ద వెర్డిక్ట్: స్టేట్ వర్సెస్ నానావతి'. ఓ ఆర్మీ అధికారి పేరు నానావతి. తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్న ప్రేమ్ అహూజా అనే వ్యాపారవేత్తను హత్య చేయడంతో ఆయన జైలు పాలవుతాడు. దేశవ్యాప్తంగా సంచలనంగా మారుతుందీ కేసు. 1959లో అందరి దృష్టినీ ఆకర్షించిన ఈ కేసు ఇప్పుడు వెబ్‌సిరీస్‌గా రానుంది. అయితే బాలీవుడ్‌లో కొన్నాళ్ల క్రితం అక్షయ్‌కుమార్ హీరోగా 'రుస్తుం' అనే సినిమా విడుదలైంది. దీనికి కూడా నానావతి కేసు స్ఫూర్తిగా తీసుకున్నారని అప్పట్లో సినిమా చూసినవాళ్లు వ్యాఖ్యానించారు. కానీ దర్శక-నిర్మాతలు ఈ విషయాన్ని ఖండించిన సంగతి తెలిసిందే. అయితే నేరుగా ఈ కేసు మీదే వెబ్‌సిరీస్ తీస్తున్నామని వెబ్‌సిరీస్ ప్లాట్‌ఫామ్ ఏఎల్‌టీ బాలాజీ ప్రకటించింది. ఇందులో హత్యకు గురైన ప్రేమ్ అహూజా భార్య మేమీ అహూజాగా కుబ్రా సైత్ కనిపించనున్నారు. బాలీవుడ్ నటులు అంగద్ బేడీ, ఎలీ అవ్రమ్ కీలక పాత్రలు పోషిస్తోన్న ఈ పది ఎపిసోడ్ల వెబ్‌సిరీస్‌కు శశాంత్ షా దర్శకుడు.



కుబ్రా సైత్

కంగన చేస్తానంటే సరే అన్నా!

(నవ్య మొదటి పేజీ తరువాయి...)

తర్వాత ఆగస్ట్ 15 విడుదలవుతుందనుకున్నా. నేను 'యన్.టి.ఆర్'ను ఒప్పుకొంది జూన్‌లో! అప్పటికే 'మణికర్ణిక' పూర్తి చేసి సబ్మిట్ చేసి వచ్చా. ఆ తర్వాత కొన్ని పరిణామాలు జరిగాయి. నిజానికి 'మణికర్ణిక'కు 109 రోజులు షూటింగ్ చేశాం. అందులో గొప్ప గొప్ప యుద్ధాలున్నాయి. హైదరాబాద్‌లో 20 రోజులు క్లైమాక్స్ చేశాం. 'గౌతమీపుత్ర శాతకర్ణి' చేసిన లొకేషన్‌లోనే. ఆ తర్వాత జైపూర్‌లో 25 రోజులు షూటింగ్ చేశాం. జోధ్‌పూర్, బికనేర్, ఆ తర్వాత ముంబయ్.. ఇలా చాలా లొకేషన్లలో షూటింగ్ చేశాం. 'మణికర్ణిక' నాకు చాలా ప్యాషనేట్ సినిమా. అందులో మీరు చూసే నెమలి సింహాసనం శాశ్వతత్వానికి, కొత్త ఆరంభానికి చిహ్నం. దీని కోసం నేను, ఛాయాగ్రాహకుడు జ్ఞానశేఖర్ కలిసి ఝాన్సీ, గ్వాలియర్‌లకు వెళ్లి అక్కడ 7-8రోజులు ఉండి ఈ జానపద కథలను అర్థం చేసుకోవడానికి సమయాన్ని వెచ్చించాం. ఝాన్సీ గురించి సంపూర్ణంగా తెలుసుకున్నాం. ఆమె బిడ్డను వీపున కట్టుకుని గుర్రపుస్వారీ చేసింది. నీతా లుల్లాతో కూర్చుని, ఆమె కాస్ట్యూమ్స్ సహా ప్రతిదీ గొప్ప ఆవిష్కరణలాగా చేశాం. నేను ఆ ప్రాజెక్ట్ వదిలే సమయానికి నాలుగు రోజుల షూటింగ్ ఉంది. టైటిల్ ముందు వచ్చే చిన్న ఎపిసోడ్ అది. నేను ఇక్కడికి వచ్చిన తర్వాత కూడా సెకండ్ యూనిట్ చేసుకోవచ్చు. కానీ కంగన దాన్ని చేయాలనుకున్నారు. దాని తర్వాత సోనూసూద్ కేరక్టర్ రీప్లేస్‌మెంట్.. ఆ పరిణామం ఎటెటో వెళ్లిపోయింది. పోస్ట్ ప్రొడక్షన్ ఇక్కడా, అక్కడా అనుకున్నా! ఆ సమయంలోనే కంగన తను పోస్ట్ ప్రొడక్షన్ చూసుకుంటానని అన్నారు. సరేనన్నా.





▸ వెంటనే మీరు ఎలా అంగీకరించారు?

నేను గొడవలు పడే వ్యక్తిని కాదు. నేనేం మాట్లాడినా మణికర్ణిక ఝాన్సీ లక్ష్మీబాయి శోభను తగ్గించినట్టు అవుతుంది. అందువల్ల దీన్ని కాంట్రవర్సీ చేయడం నాకిష్టం లేదు.

▸ ఈ మధ్య కంగన హైదరాబాద్‌కి వచ్చినప్పుడు ఆ వేడుకలో మీరు లేరేం ?

నేను 'యన్.టి.ఆర్' బిజీలో ఉన్నా. ఆ సినిమాలో అడుగు వేసి, అడుగు తీయడం కూడా చాలా ఆలోచనతో చేశాను. బాధ్యతతో చేశాను. కొన్నిసార్లు ఆ బాధ్యత నుంచి తప్పుకోవాలి. 'మణికర్ణిక' పేరు పెట్టాలని కూడా నేనే పట్టుబట్టా. చాలా అందంగా చెప్పాల్సిన కథ. 'గౌతమీపుత్ర శాతకర్ణి' శకపురుషుని కథ. 'మణికర్ణిక' ఓ గౌరవప్రదమైన మహిళా యోధురాలి కథ. 'యన్.టి.ఆర్' ఓ మహనీయుడి కథ. ఈ మూడూ వరుసగా వచ్చాయి.

▸ ఓ వైపు మణికర్ణిక, మరో వైపు యన్.టి.ఆర్, ఇంకో వైపు వ్యక్తిగతంగానూ ఇబ్బందులు. ఎలాంటి వ్యక్తికైనా మానసిక ఒత్తిడి ఉంటుంది కదా?

'యన్.టి.ఆర్'లో ఓ డైలాగ్ ఉంటుందండీ.! ....' ఎలాంటి బాధనైనా మరిపించేది పని మాత్రమే' నని. ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత విషయాలుంటాయి. అది నా వ్యక్తిగతం.

▸ మీ పెళ్లి అలా ఎందుకయిందంటారు?

అది పూర్తిగా నా వ్యక్తిగత విషయం.

▸ మీరు నిర్మాణంలో పాలుపంచుకొన్న 'అంతరిక్షం' మిమ్మల్ని నిరాశ పరిచిందా?

అవును. స్పేస్ థ్రిల్లర్ అనేది కొత్త తరహా సినిమా అని అనుకున్నాం. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వైవిధ్యమైన సినిమాలు తీస్తున్నాం. 'కంచె', 'గౌతమీపుత్ర శాతకర్ణి', 'అంతరిక్షం'.. ఇలాంటి కొత్త సినిమాలు తీయాలన్నదే ఉద్దేశం. ప్రయత్నం ఉత్సాహంగానే ఉంది. రిజల్ట్ మాత్రం నిరుత్సాహపరిచింది. కానీ అలాంటి ప్రయత్నాలు ఇంకా చేస్తాం.

▸ వెబ్ సిరీస్ కూడా చేస్తున్నట్టున్నారు?

వెబ్ సిరీస్ గా ప్రసిద్ధ తమిళగాథ 'పొన్నియన్ సెల్వన్' తమిళ, తెలుగు, హిందీలో చేస్తున్నాం. రాజీవ్‌రెడ్డి చూస్తున్నారు.

▸ క్రిష్ అనగానే స్పెషల్ ఫిల్మ్ అని బ్రాండింగ్ వచ్చేసింది.. నెక్స్ట్ మూవీ ఏంటి?

అది స్పెషల్ కాదో కానీయ్యండి. నేనే సినిమా చేసినా వినూత్నంగా ఉండాలి. అర్థవంతంగా ఉండాలి. వినోదాత్మకంగా ఉండాలనుకుంటా.

▸ ఇప్పుడు మీ మనసు ఏం చెబుతోంది?

ఇంకో రెండు నెలలు హాయిగా పడుకోవాలని.

▸ 'యన్.టి.ఆర్-2'లో కాంట్రవర్శీలుంటాయా?

జరిగిన ఇన్సిడెంట్స్‌ని చూపిస్తాం. వాటిని నా కథనం ప్రకారం చెబుతా!

● వినాయకరావు

ఫ్లాష్ బ్యాక్

ఆ 'ముగ్గురు మొనగాళ్లు' ఎందుకు ఆగిపోయింది?

కృష్ణ-శోభన్‌బాబు, కృష్ణ- కృష్ణంరాజు, శోభన్‌బాబు-కృష్ణంరాజు.. ఇలా మల్టీస్టారర్స్ బాగా ఉధృతంగా వస్తున్న రోజులవి. ఆ ట్రెండ్‌లో హీరో కృష్ణ తనకు బాగా తెలిసిన కో డైరెక్టర్ బి.ఎల్.వి ప్రసాద్‌ను పిలిచి 'నీకు ఒక సినిమా చేయాల్సిన బాధ్యత నాకు ఉంది. అది తప్పకుండా చేస్తాను. అయితే ఈలోపు ఇప్పటి ట్రెండ్‌కు తగ్గట్లుగా ఓ మల్టీస్టారర్ చేసుకో. నేను డేట్స్ ఇస్తాను. అలాగే శోభన్‌బాబునీ, కృష్ణంరాజునీ కలపి ఓ భారీ సినిమాతో కెరీర్ స్టార్ట్ చెయ్యి' అని సలహా ఇచ్చారు. ఒక కొత్త దర్శకుడికి ఎంతకు మించిన ఆఫర్ ఏముంటుంది? ఆనందంగా అంగీకరించారు ప్రసాద్. కో డైరెక్టర్‌గా తనకున్న పరిచయంతో శోభన్‌బాబునీ, కృష్ణంరాజునీ ఈ సినిమా కోసం ఒప్పించారు. ఈ ముగ్గురు హీరోల ఇమేజ్‌కు తగ్గట్లుగా 'ముగ్గురు మొనగాళ్లు' అనే పేరు పెట్టి, చిత్రాన్ని అనౌన్స్ చేశారు. అంతే. ఈ సినిమా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. తొలి సినిమాకే ముగ్గురు అగ్రకథానాయకులతో సినిమా చేయడం నిజంగా అదృష్టమే! అందుకే అందరూ ప్రసాద్‌ను అభినందనలతో ముంచెత్తారు.







ముగ్గురు హీరోలకు తగిన కథ దొరకడం అంత తేలికైన విషయం కాదు. అందుకే కథ విషయంలో తొందరపడవద్దని ముగ్గురు హీరోలూ ప్రసాద్‌ను హెచ్చరించారు. కథను తయారు చేసుకొనే క్రమంలో కొంత ఆలస్యం కావడంతో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. కృష్ణ, శోభన్‌బాబు, కృష్ణంరాజు చిత్రాలు వరుసగా దెబ్బతినడంతో వారంటే ఉన్న క్రేజ్ కొంత తగ్గింది. తన సినిమాయే మల్టీస్టారర్ అనే ఆనందంలో ఉన్న ప్రసాద్ ఆశలన్నీ ఆవిరి అయి చివరకు 'ముగ్గురు మొనగాళ్లు' సినిమా ఆగిపోయింది.

చిన్నితెర శుభలగ్నం!



ఆమని



ఎస్వీ కృష్ణారెడ్డి

90 దశకాల్లో 'శుభలగ్నం', 'మాయలోడు', 'ఘటోత్కచుడు'... లాంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి గుర్తుండే ఉంటారు. ఆయన సినిమాలు కుటుంబ కథలకు చిరునామాగా నిలుస్తాయి. వాటిలో 'శుభలగ్నం' బాగా హిట్ అయింది. డబ్బుల కోసం అశపడి భర్తనే వేరే మహిళకు అమ్ముకున్న ఓ భార్య కథ ఇది. అప్పట్లో హీరో జగపతిబాబు కెరీర్‌ను మలుపు తిప్పిన సినిమా ఇది. ఈ సినిమాలో అతని భార్య పాత్రలో నటి ఆమని ఒదిగిపోయారనే చెప్పవచ్చు. ఈ సినిమాలో ఆమె పాత్ర ప్రతి సంభాషణ చివరిలో 'ఏంటో...' అని గమ్మత్తుగా అనడం అప్పట్లో ఫేమస్ అయింది కూడా. ఇప్పుడా సినిమాకు సీక్వెల్ రాబోతోందని సమాచారం. అయితే వెండితెరపై కాదు. అదీ బుల్లితెరపై ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలోనే రానుందట. ఇంకో విశేషం ఏమిటంటే, ఆమని ఈ సీక్వెల్‌లో కీలక పాత్రలో కనిపిస్తారనే వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఇంకా వివరాలు తెలియాలంటే కొన్నాళ్లు ఆగాల్సిందే.

ఆశించేది అదొక్కటే!

ఇరవై తొమ్మిదో పాశురం

శిత్తమ్ శిఱుకాలే వన్దున్నై చ్చేవిత్తు, ఉన్
పొత్తామరై యడియే ప్పోత్తుమ్ పొరుళ్ కేళాయ్
పెత్తమ్మేయ్ త్తుణ్ణం కలత్తిల్ పిఱన్దనీ
కుత్తేవ లెంగళై క్కొళ్ళమల్ పోగాదు
ఇత్తై పఱై కొళ్వా నన్రుకాణ్ గోవిన్దా!
ఎత్తైక్కుమేళేళు పిఱవిక్కుమ్, ఉన్దన్నో
డుత్తోమే యావోమునక్కే నామాళ్ శెయ్ వోమ్
ముత్తిన జ్క్కామంగళ్ మాత్తేలో రెమ్బావాయ్!

ఈ ఇరవై తొమ్మిదో పాశురం 'గోవింద' నామం ముమ్మారు ప్రసక్తమైన 'ప్రధాన భూత' తిరుప్పావై పాశురాల్లో (27, 28 ,29) కడపటిది. సంకల్పంలో మనం 'శ్రీ గోవింద, గోవింద, గోవింద' అని ముమ్మారు పరంధాముని ఆవాహన చేస్తాం. ఈ పాశురం భగవత్ దాస్యం అర్థించే సంకల్పం వంటిది. గోవింద నామంలో 'గోదా' నామం కూడా ఉంటుంది కదా! గోవిందునితో పాటు గోదాదేవిని కూడా ఆవాహన చేసే దివ్యతమమైన పాశురమిది. శ్రీవ్రతాన్ని (తిరుప్పావై వ్రతం లేదా నోము) గోపికలలో గోపికగా భావతాదాత్మ్యంతో ఆండాళ్ కూర్చిన ఈ పాశుర మాలలో చివరి పాశురమిది. ముప్ఫయ్యో పాశురంలో ఆండాళ్ గోపికాభావంతో గాక తన స్వీయ కంఠంతో ప్రబోధిస్తుంది. ఇప్పటిదాకా ఆండాళ్ నేతృత్వంలో గోపికలు 'పర' ప్రసాదించమని కృష్ణుని వేడుకున్నారు. ఇక్కడ వారు 'పర' అంటే నిజానికి ఏమిటో తమ మాటగా వివరించి చెప్పారు.

"ఓ స్వామీ, మేము ఈ చలిలో, తెల్లవారక మునుపే నీ వాకిట చేరి నిన్ను స్తుతించి, నీ పదపంకజాలకు ప్రణామాలు అర్పిస్తున్నాం. మా ప్రార్థనల ఉద్దేశ్యం నీకు ఎరుక పరుస్తున్నాం, విను! కేవలం మా భాగ్యవశాన, పశువుల కాపరులమైన మా గొల్ల కులంలో అవతరించిన నీవు మా మొరాలకించి, మమ్మల్ని అనుగ్రహించు. మాకు వ్రతోపకరణమైన 'పర' ఇప్పుడే (ఈ జన్మలోనే) ప్రసాదించు. అంతేకాదు, ఏడేడు జన్మలకూ నీ దాసులుగా, నీకు సమస్త కైంకర్యాలూ చేసే భాగ్యాన్ని కూడా అనుగ్రహించు. ఇతర కోరికలనూ, ఆలోచనలనూ మట్టుపెట్టు గోవిందా!" అని వారు ప్రార్థిస్తున్నారు.

ప్రపన్నులకు అంతా ఉషోదయమే!

సూర్యోదయం కాక మునుపే గోపికలు గుమిగూడి నందగోపుని భవనానికి శ్రీకృష్ణ దర్శనార్థం చేరుకున్నారు. శారీరక ప్రతిబంధమైన చలినీ, చీకటినీ లెక్కచేయకుండా, తీవ్రమైన భగవత్ పరితాపంతో వారు ఈ నోము చేయాలని సంకల్పించారు. ఈ విషయాన్ని కృష్ణుడు తెలుసుకోవాలని వారి ఉద్దేశ్యం. సదాచార్యుల ఉపదేశంతో భగవానుణ్ణి తెలుసుకునే సమయం మాత్రమే జీవికి ఉషోదయకాలం. ప్రపన్నుడికి ప్రపత్తి ఆచరించే సమయం మొదలు... దేహత్యాగం చేసే సమయం వరకూ ఉషోదయమే! ఈ పవిత్ర సమయమే యోగీశ్వరులు హరినామ సంకీర్తన చేస్తూ మేలుకొనే సమయం.

గోపికల భావంలో.. తెల్లవారిన తరువాత కృష్ణ దర్శనం లభించడం కష్టం. ఆయన ఆలమందలను పచ్చిక బయళ్ళలోకి మేపడానికి తీసుకువెళ్లిపోతాడు. అందుకే "చీకటి పూర్తిగా వీడని తెల్లవారుజాము చలిలో నిన్ను చూడ వచ్చామయ్యా! మా తలలు మంచుతో తడిసిపోయి ఉన్నాయి.. చూడ"మంటున్నారు గోపికలు. తమ తెలియనితనం స్పృహకు వచ్చి, వేరే గతి లేదన్న భయంతో కృష్ణుని 'పాదాల వద్ద కైంకర్యం (దాస్యం) చెయ్యటానికి వచ్చాం, దయ చూప'మంటున్నారు. శరణాగతులను రక్షిస్తానని ఆయన చేసిన వాగ్దానం గుర్తు చేస్తున్నారు. "అంజలీబద్ధ హస్తాలతో నీ ముంగిట దీనులమై నిలబడ్డాం. అంజలీముద్రలో (భక్తిభావంతో చేతులు జోడించి) నీ ముందు నిల్చున్న భక్తులు కళ్లపడగానే నీటిలో కలిపిన పంచదార వలె కరిగిపోతావు!" అంటూ అంజలీ వైభవాన్ని ప్రస్తుతించారు. "అందుకే సుమా. తెల్లవారాక ముందే చలిలో, చీకటిని లెక్కచేయక బయలుదేరి, ముకుళించిన హస్తాలతో నీ ముందు నిలిచాం" అంటున్నారు గోపికలు. గోపికలు కైంకర్యప్రాప్తి తప్ప మరేదీ ఆశించడం లేదు, అర్థించడం లేదు. 'మేము నీకు ఇది చేస్తాం, నీవు మాకు ఇది ఇవ్వు!' అనే బేరసారాలు లేని 'హరిచరణ సేవ' మాత్రమే వాళ్ళు కోరుకుంటున్నారు.



"భగవానుడా, శ్రీకృష్ణా! ధ్వజారేఖాంకితాలైత నీ శ్రీచరణాలను అనన్యభక్తితో సేవిస్తూ మంగళాశాసనం చేసినందుకు మేం ఆశించే ఫలం నీ నిత్యకైంకర్య సేవ మాత్రమే. మా భాగ్యవశాన మా గొల్లవారి పిల్లవాడివై పుట్టిన నీవు... పశుప్రాయులమైన మా నిర్మల కైంకర్యాన్ని స్వీకరించి మోక్షాన్ని అనుగ్రహించు. లౌకికమైన ఐశ్వర్యాన్నీ, కైవల్యాన్నీ కావాలనుకోవడం లేదయ్యా! నీ పాదసేవ మాత్రమే వాంఛిస్తున్నాం. సర్వజ్ఞుడవైన నీకు ఈ పాటికి ఈ విషయం అవగతమయ్యే ఉంటుంది. సర్వశేషివైన నీ శేషత్వం మా స్పృహలో సర్వకాల, సర్వావస్థలలో నిలిచి ఉంటుంది. ఆ జ్ఞానంతో నీకు మాత్రమే కైంకర్యం సలుపుతూ, నీపైనే దృష్టి నిలిపి ఉండే వరాన్ని అనుగ్రహించు!" అని గోపిలు ప్రార్థిస్తున్నారు.


మహాచార్యులు శ్రీ పరాశరభట్టరులు ('నీళాతుంగ,,,' స్తుతికర్త) తమ ఉపదేశాలలో తిరుప్పావై ప్రబంధంలోని ముప్ఫై పాశురాలనూ మార్గశీర్ష మాసంలో తెల్లవారక మునుపే పఠించాలనీ, కుదరని పక్షంలో ఇరవై తొమ్మిదో పాశురమైన ఈ 'శిత్తమ్ శిఱుకాలే...' పాశురాన్ని ఒక్కదాన్నైనా పఠించాలని ఆదేశించారు. అది కూడా సాధ్యం కానప్పుడు ఈ ప్రబంధాన్ని పఠించే ఆనందాన్ని అనుభవంలోకి తెచ్చుకొని, కనీసం తిరుప్పావై కాలక్షేపాన్నైనా వినడం శ్రేయస్కరమని ఉపదేశించారు.

ఆండాళ్ తిరువడిగళే శరణం!

శ్రీదేవీ మురళీధర్

చిత్రం: కేశవ్ https://www.facebook.com/keshav61/

ముత్యాల ముగ్గు






గంధోళీ శ్రీదేవి
వేపగుంట, విశాఖపట్నం జిల్లా

30 చుక్కలు, 10 వరుసలు
10 వచ్చే వరకు



పయిడిశెట్టి మోనిక
పలాస,

21 చుక్కలు, 11 వచ్చే వరకు



19 చుక్కల నుండి
7 చుక్కల వరకు
(సరి చుక్క)

మద్దుల పద్మావతి
కొత్తపేట, తెనాలి



డైలీ సుడోకు - 424


	7	2				8		
5			3					6
				1				
	1			6	7	5		
	5	3				6	4	
		9	5	2			8	
				9				
4					8			1
		1				3	5	


ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. నిలువుగా, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 423 సమాధానం

7	2	8	4	5	1	9	6	3
4	5	3	9	8	6	1	2	7
9	1	6	7	3	2	8	5	4
6	4	7	8	2	5	3	9	1
1	8	2	3	6	9	4	7	5
5	3	9	1	4	7	6	8	2
2	9	5	6	1	4	7	3	8
3	6	1	2	7	8	5	4	9
8	7	4	5	9	3	2	1	6











అర్ధరాత్రి 1.18 గంటలకు...


కల్యాణ్‌రామ్

అతడు... ఆమె... ఓ జంట. జీవితం అందంగా, సంతోషంగా సాగుతున్న తరుణంలో అనూహ్యంగా కొన్ని ఘటనలు జరుగుతాయి. ఆ ఘటనలకు, అర్ధరాత్రి 1.18 గంటలకు సంబంధం ఏంటి? అనేది సినిమా చూసి తెలుసుకోమంటున్నారు నిర్మాత మహేశ్ కోనేరు. నందమూరి కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా, సినిమాటోగ్రాఫర్ కె.వి. గుహన్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ ఈస్ట్ కోస్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై ఆయన నిర్మించిన సినిమా '118'. నివేదా థామస్, షాలినీ పాండే కథానాయికలు. మార్చి 1న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మహేశ్ కోనేరు మాట్లాడుతూ "స్టయిలిష్ యాక్షన్ సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రమిది. థియేటర్‌లో ప్రేక్షకులు తమ కుర్చీ అంచున కూర్చుని చూసేలా ఉత్కంఠభరిత సన్నివేశాలతో కథ, కథనం ఉంటాయి. ఇప్పటివరకూ కల్యాణ్‌రామ్‌గారు ఇటువంటి జానర్ సినిమా చేయలేదు. అలాగే, ఆయన లుక్ స్టయిలిష్‌గా ఉంటుంది. వెంకట్, అన్బరివు, 'రియల్' సతీష్ అద్భుతమైన యాక్షన్ సీక్వెన్సులు డిజైన్ చేశారు. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తుందీ సినిమా" అన్నారు. ఈ చిత్రానికి మాటలు: 'మిర్చి' కిరణ్, సంగీతం: శేఖర్ చంద్ర.

ప్రయత్నిస్తూ ఓడిపోయినవాడు లేడు!


నాని


అతని పేరు అర్జున్. వయసు 36 ఏళ్ళు. ప్రొఫెషనల్ స్పోర్ట్స్ నుంచి ప్లేయర్స్ రిటైరయ్యే ఆ వయసులో అతను క్రికెటర్ కావాలని కలలు కన్నాడు. కష్టపడి తన కలను అర్జున్ ఎలా సాకారం చేసుకున్నాడనే కథతో రూపొందుతున్న సినిమా 'జెర్సీ'. నాని కథానాయకుడిగా, క్రికెటర్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి 'మళ్ళీ రావా' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ నిర్మాత. అనిరుధ్ రవిచంద్రన్ సంగీత దర్శకుడు. శ్రద్ధా శ్రీనాథ్ కథానాయిక. ఈ సినిమా టీజర్ శనివారం విడుదలైంది. 'ఆపేసి ఓడిపోయిన వాడు ఉన్నాడు కానీ... ప్రయత్నిస్తూ ఓడిపోయిన వాడు లేడు' అని టీజర్‌లో నాని చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోందని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రాన్ని ఏప్రిల్‌లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

గడ్డం చూశారా?


గోపీచంద్

హీరో గోపీచంద్ ప్రతి సినిమాలో కొత్తగా కనిపించడానికి ప్రయత్నిస్తున్నారిప్పుడు! 'జిల్' కోసం తొలిసారి తన లుక్ మార్చారాయన!! 'గౌతమ్‌నంద'లో ద్విపాత్రాభినయం చేసినప్పుడు పాత్రలకు తగ్గట్టు లుక్స్‌లో, స్టయిలింగ్‌లో వైవిధ్యం చూపించారు. 'పంతం'లోనూ అంతే! తమిళ దర్శకుడు తిరుతో చేయనున్న సినిమాలో ఆయన కొత్త లుక్‌లో కనిపించనున్నారట! గోపీచంద్ గడ్డం పెంచిన తాజా బ్లాక్ అండ్ వైట్ ఫొటో ఒకటి బయటకొచ్చింది. స్పై థ్రిల్లర్‌గా రూపొందనున్న తిరు సినిమా కోసమే ఈ లుక్ అని సమాచారం. ఇందులో ఆయన గూఢచారిగా కనిస్తారట! ఈ నెల మూడో వారంలో సినిమా చిత్రీకరణ ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు. అన్నట్టు... అనిల్ సుంకర నిర్మిస్తున్న ఈ సినిమా ప్రారంభోత్సవానికి కూడా గోపీచంద్ గడ్డంతో వచ్చారు.

సస్పెన్స్ థ్రిల్లర్


అవంతిక, ప్రశాంత్

మెగాస్టార్ చిరంజీవి నటించిన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు'. ఆ పేరుతో ఇప్పుడు మరో చిత్రం రూపుదిద్దుకుంటోంది. ప్రశాంత్, అవంతిక జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నందమూరి తారకరత్న కీలక పాత్ర పోషించారు. పి.ఎల్.కె.రెడ్డి దర్శకత్వంలో నల్లమోపు సుబ్బారెడ్డి ఈ సినిమా నిర్మించారు. చిత్ర నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేసుకొన్న ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఇటీవల టీజర్ విడుదల చేశామనీ, మంచి స్పందన వస్తోందనీ, రిలీజ్ డేట్ త్వరలో ప్రకటిస్తామని దర్శకనిర్మాతలు చెప్పారు. హీరో ప్రశాంత్ మాట్లాడుతూ 'చిరంజీవిగారి తొలి సినిమా పేరుతోనే నా మొదటి చిత్రం తయారు కావడం ఆనందంగా ఉంది. ఇది సస్పెన్స్ థ్రిల్లర్. ముందు ఏం జరగబోతోందనే ఉత్కంఠతో సినిమా సాగుతుంది.' అని తెలిపారు.

విద్యాబాలన్‌కు శ్రీదేవి స్మారక పురస్కారం!

- టి. సుబ్బరామిరెడ్డి


కెఎస్ రామారావు, నరేశ్, గోపాలకృష్ణ, టీయస్సార్, పింకీ రెడ్డి, మీనా, నగ్మా, శోభనా కామినేని


"ఈశ్వర శక్తి, ప్రజల ప్రేమతో 2010లో ప్రారంభించిన 'టి.ఎస్.ఆర్ - టీవీ9 నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్' ప్రదానోత్సవం నిర్విఘ్నంగా కొనసాగుతోంది. ఈ పురస్కారాలను ప్రతి రెండేళ్ళకోసారి ఇస్తున్నాం. విశాఖలో ఫిబ్రవరి 17న ప్రేక్షకుల సమక్షంలో ఘనంగా నిర్వహించే కార్యక్రమంలో 2017, 18 సంవత్సరాలకు గాను పురస్కారాలను అందజేస్తాం. శ్రీదేవి స్మారకార్థం ఏర్పాటు చేసిన పురస్కారాన్ని విద్యాబాలన్‌కు అందజేయనున్నాం" అని టి. సుబ్బరామిరెడ్డి (టీయస్సార్) తెలిపారు. ఈ వివరాలు తెలియజేయడానికి శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అవార్డ్స్ కమిటీ ఛైర్మన్ టీయస్సార్‌తో పాటు సభ్యులు డా. శోభనా కామినేని, పింకీరెడ్డి, నగ్మా, మీనా, పరుచూరి గోపాలకృష్ణ, వీకే నరేశ్, కె.ఎస్. రామారావు పాల్గొన్నారు. పింకీరెడ్డి మాట్లాడుతూ "మా నాన్నగారు టి. సుబ్బరామిరెడ్డికి ఎవరూ సాటిరారు. అతి త్వరలో నాన్న ఆటోబయోగ్రఫీ విడుదల చేయనున్నాం" అన్నారు. పురస్కార ప్రదానోత్సవానికి పలువురు సినీ ప్రముఖులు హాజరవుతారని టీయస్సార్ తెలిపారు.

అసలేం జరిగింది?


'అసలేం జరిగింది' పోస్టర్ ఆవిష్కరణ దృశ్యం

'ఒకరికి ఒకరు' ఫేమ్ శ్రీరామ్ కథానాయకుడిగా నటించనున్న సినిమా 'అసలేం జరిగింది?'. ఎక్సోడస్ మీడియా పతాకంపై శ్రీమతి కె. నీలిమా నిర్మిస్తున్న ఈ సినిమా ద్వారా ఛాయాగ్రాహకుడు ఎన్‌వీఆర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. తెలంగాణ ఎంపి సంతోష్‌కుమార్ శనివారం ఈ సినిమా పోస్టర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్రంలో ఇంతవరకూ ఎవరూ తీయని కొత్త ప్రాంతాల్లో ఈ సినిమా యూనిట్ షూటింగ్ చేయాలనుకోవడం, అందుకోసం ఆరు నెలల వివిధ ప్రాంతాలు సందర్శించడం అభినందనీయం" అన్నారు. నిర్మాత నీలిమా మాట్లాడుతూ "ఫిబ్రవరి 11 నుంచి చిత్రీకరణ ప్రారంభించి... రెండు షెడ్యూళ్ళలో సినిమా పూర్తి చేస్తాం. పాటల రికార్డింగ్ పూర్తయింది. విజయ్ ఏసుదాస్, విజయ్ ప్రకాశ్, యాజిన్ నిజార్, రాంకీ, భార్గవి పిళ్లై తదితరులు చిత్ర గీతాలను ఆలపించారు" అన్నారు. 'భైరవగీత' ఫేమ్ విజయ్‌రామ్ ప్రతినాయకుడిగా కనిపించనున్న ఈ చిత్రానికి కథ: నెర్రపల్లి వాసు, పాటల రచయితలు: చిర్రావూరి విజయ్‌కుమార్, డాక్టర్ చల్లా భాగ్యలక్ష్మి, వెంకటేశ్.

కంగనాతో పోటీ లేదు!


హృతిక్ రోషన్

హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న సినిమా 'సూపర్ 30'. బీహార్‌కి చెందిన గణిత శాస్త్రజ్ఞుడు, 'సూపర్ 30' ప్రోగ్రామ్ ద్వారా నిరుపేద విద్యార్థులను ఐఐటి ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేవిధంగా తీర్చిదిద్దుతోన్న అనంద్‌కుమార్ జీవితం ఆధారంగా రూపొందుతోందీ సినిమా. నిజానికి, ఈ నెల 26న సినిమాను విడుదల చేయాలనుకున్నారు. కానీ, ఇప్పుడు విడుదల తేదీ మారింది. 'సూపర్ 30' చిత్రాన్ని జూలై 26న విడుదల చేయనున్నట్టు శనివారం హృతిక్ రోషన్ తెలిపారు. దాంతో ఈ నెల 25న విడుదల కానున్న 'మణికర్ణిక'తో 'సూపర్ 30'కి పోటీ తప్పింది. గతంలో హృతిక్‌కి, కంగనా రనౌత్‌కి మధ్య మాటల యుద్ధం, కోర్టు కేసులు, పలు వివాదాలు జరిగిన నేపథ్యంలో... రెండు చిత్రాలు ఒకే రోజు విడుదల కావడాన్ని ఇద్దరి మధ్య పోటీగా హిందీ చిత్రసీమ చూసింది. ఇప్పుడా పోటీ లేనట్టే! 'సూపర్ 30' చిత్రదర్శకుడు వికాస్ బెల్‌పై 'మీ టూ' ఉద్యమ సమయంలో లైంగిక ఆరోపణలు రావడంతో సినిమా వివాదంలో చిక్కుకుంది. అందువల్లే, విడుదల ఆలస్యమవుతోందని సమాచారం.

గుండెల్లో ఉండిపోరాదే!


లావణ్య

తరుణ్‌తేజ్, లావణ్య జంటగా నటిస్తున్న ప్రేమకథా చిత్రానికి 'ఉండిపోరాదే' అనే టైటిల్ నిర్ణయించారు. నవీన్ నాయని దర్శకత్వంలో డాక్టర్ లింగేశ్వర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా చిత్రం టైటిల్‌ను, ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. చిత్రం ప్రోగ్రెస్‌ను నిర్మాత వివరిస్తూ 'కథాబలం ఉంటే, దానికి తగిన నటీనటులు కుదిరితే కొత్తపాత అనే తేడా లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. అందుకే మంచి కథను ఎన్నుకొని ఈ సినిమా తీస్తున్నాం. దర్శకుడిగా నవీన్ నాయని, హీరోహీరోయిన్లుగా తరుణ్‌తేజ్, లావణ్యను పరిచయం చేస్తున్నాం. రాజమండ్రి పరిసర గ్రామాల్లో తొలి షెడ్యూల్ పూర్తి చేశాం. ఈ నెల 28 నుండి బెంగళూరు, మైసూరు, కరీంనగర్, హైదరాబాద్‌ల్లో షూటింగ్ చేస్తాం. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించే సినిమా ఇది' అని తెలిపారు. ఈ చిత్రానికి పాటలు: సుద్దాల అశోక్‌తేజ, చంద్రబోస్, రామాంజనేయులు, మాటలు: సుబ్బారాయుడు, సంగీతం: సాబు వర్గీస్, సమర్పణ: సత్య ప్రమీల కర్ణపూడి.





మంగళగిరి మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమలకు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు

ముగ్గురు మోదీలతో పోరాడుతున్నాం

ఎంత మంది వచ్చినా తిప్పికొట్టే శక్తి ఉంది: చంద్రబాబు

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): "తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో ముగ్గురు మోదీలతో పోరాడాల్సి వస్తోంది. ఢిల్లీ మోదీకి తెలంగాణ మోదీ, ఆంధ్రప్రదేశ్ మోదీ తోడు కలిశారు. టీడీపీని ఏదో చేద్దామని కుట్రలు పన్నుతున్నారు. ఎంతమంది మోదీలు వచ్చినా తిప్పి కొట్టగలిగిన శక్తి మనకు ఉంది" అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంగళగిరి మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల శనివారం రాత్రి తన అనుచరులతో టీడీపీలో చేరారు.

ఆర్టీసీలో అంతర్ జిల్లాల శాశ్వత బదిలీలు

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మిక సంఘాల వినతులు, అధికారులతో సమీక్ష తర్వాత ఎండీ సురేంద్రబాబు శాశ్వత ప్రాతిపదికన కోరుకున్న జిల్లాకు కార్మికులను బదిలీ చేసేందుకు సమ్మతించారు. ఈ మేరకు శనివారం ఒక సర్క్యులర్ జారీ చేశారు. రాష్ట్రంలోని 12 రీజియన్లలో పనిచేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్‌లు శాశ్వతంగా ఏదైనా జిల్లాకు వెళ్లాలనుకుంటే ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. యాజమాన్యం నిర్ణయంపై కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. కాగా, వేతన సవరణ విషయంలో ఈ నెల 18న ఫలితం రాకుంటే తక్షణమే సమ్మెకు వెళ్లేలా కార్మికుల్ని సిద్ధం చేస్తున్నట్లు గుర్తింపు సంఘం ఈయూ తెలిపింది.

10 శాతం అదనపు పింఛనుపై ఉత్తర్వులు

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): పదో పీఆర్సీ సిఫారసు మేరకు 70 ఏళ్ల ప్రభుత్వ పెన్షన్‌దారులకు 10% అదనపు క్వాంటమ్ పెన్షన్‌ను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పెన్షనదారుల సంఘం, ఏపీ జేఏసీ అమరావతి అసోషియేషన్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు చేసిన విజ్ఞప్తిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. సర్వీసు పెన్షన్/కుటుంబ పెన్షన్ పొందుతున్న 70 నుంచి 75 ఏళ్ల వయస్సు ఉన్న వారికి బేసిక్‌లో 10 శాతం అదనంగా పెన్షన్ చెల్లిస్తారు.

బాబోయ్ రెండో శనివారం!

నిర్వహణ పేరిట 6 గంటలు కరెంటు కోత

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని విద్యుత్ వినియోగదారులకు రెండో శనివారమంటే భయమేస్తోంది. రెండో శనివారం నాడు మెయింటెనెన్స్ పేరిట రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ పంపిణీ సంస్థలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ సరఫరాను నిలిపేస్తున్నాయి. నిరంతర సరఫరా వల్ల సబ్ స్టేషన్లలో సాంకేతిక సమస్యలు వస్తాయని విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కమ్)లు చెబుతున్నాయి. పైగా వేసవి సమీపిస్తున్నందున సబ్ స్టేషన్ల మెయింటెనెన్స్ తప్పనిసరి అని డిస్కమ్‌లు అంటున్నాయి.

శ్రీశైలం ఏఈవోపై వేటు!

కర్నూలు, జనవరి 12(ఆంధ్రజ్యోతి): అన్యమత ప్రార్థనలు, వేడుకలు నిర్వహించినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీశైలం దేవస్థానం ఏఈవో మోహన్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఆయన్ను విధుల నుంచి తాత్కాలికంగా తప్పిస్తూ ఈవో శ్రీరామచంద్రమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. డిసెంబరు 23నుంచి 25వ తేదీ మధ్యాహ్నం వరకు మోహన్ తన బంధువులను పిలిపించి వేడుకలు జరిపారని సమాచారం.

వినోద బాధలు!



సండే స్పెషల్

(మూడో పేజీ తరువాయి)

ఉంది. అదే ప్లాన్ కావాలంటే వచ్చే నెల నుంచి రూ.600 వరకూ అవుతుంది'... ఎన్నడూ లేనివిధంగా డీటీహెచ్ సర్వీసు నుంచి ఫోన్! సినిమాలు, సీరియళ్లు, క్రికెట్ వగైరా వగైరాలతో మనిషిని 'కేబుళ్లు' పెట్టి కట్టేసిన టీవీకి ఏమైంది? ఒకేసారి ఎందుకీ బాదుడు? తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసినా... ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా జనాల్లో ఇప్పుడు ఇదే చర్చ! మొదట్లో చౌకగా మొదలై.. కాస్త కాస్త పెరుగుతూ.. ఇప్పుడేమో కొత్త రూల్ అంటూ గుండె గుభేల్‌మనేలా బిల్!

ఏమిటీ కొత్త లెక్కల చిక్కు!

'అన్ని చానళ్లకు డబ్బు కట్టక్కర్లేదు. మీరు చూసే చానళ్లకే కట్టండి' అంటూ సీరియళ్లతో ఇంటింటికీ పరిచయమైన నటీమణులు ముద్దు ముద్దుగా చెబుతున్నారు! 'ఇదేదో బాగుంది! డబ్బులు బాగా ఆదా అవుతాయి కాబోలు!' అంటూ ఇంట్లో ఉన్న నలుగురు కూర్చుని 'చూసే చానళ్ల' జాబితా ప్రకారం టారిఫ్ లెక్క తీస్తేగానీ అసలు విషయం తెలియదు! కేబుల్ బిల్ డబుల్ కంటే ఎక్కువైపోయిందని! దీనంతటికీ కారణం భారత టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) కొత్త నిబంధనలే అని కొందరు చెబుతున్నా... ఇందులో టీవీ చానళ్ల పాత్ర కూడా చాలానే ఉంది. డిజిటలైజేషన్ కారణంగా కొత్త నిబంధనలు వస్తున్నట్లు చెబుతున్నారు. ఆ రూల్స్ ఏమిటన్న లోతుల్లోకి వెళితే.. మోత పుట్టే బుల్లి తెర బిల్లు 70ఎంఎం స్క్రీన్ మాదిరి కళ్లకు కడుతుంది.

ఉచితం... అనుచితం

కేవలం రూ.130 కడితే చాలు, ఉచితంగా వంద చానళ్లు!... అని ఊదరగొడుతున్నారు. 'ఫ్రీ' అనగానే అంతా లాభమే అనుకోవడం సహజం. కానీ... అది శుద్ధ అబద్ధం. రూ.130లపై 18 శాతం సర్వీస్ ట్యాక్స్... రూ.24 కట్టాలి. ఉచిత చానళ్ల బిల్లు 154 రూపాయలు. ఇది ఇక్కడితో అయిపోలేదు, అసలు కథ ఇక్కడే మొదలవుతుంది. సీరియళ్లు చూపించే ప్రముఖ చానళ్లు ఏవీ 'ఫ్రీ' జాబితాలో లేనే లేవు. వాటికి డబ్బులు కడితేనే బొమ్మ కనిపిస్తుంది. ఈ చానళ్ల కోసం కనీసం రూ.113 కట్టాలి. దీనిపై జీఎస్టీ అదనం. వెరసి.. ఉచితం, తెలుగు పే చానళ్ల బిల్లు దాదాపు రూ. 280 అవుతుంది. కానీ... ఇంట్లో నలుగురు ఉంటే 24 గంటలూ అవే సీరియళ్లు, సినిమాలూ చూడరు కదా! ఇంగ్లిష్, హిందీ సినిమాలూ, డిస్కవరీ వంటి చానళ్లూ చూడాలి! వాటి కోసం మళ్లీ విడివిడిగా డబ్బులు కట్టాల్సిందే! వెరసి... ఇప్పుడు రూ. 100 నుంచి రూ. 150తో చూస్తున్న చానళ్లకు దాదాపు రూ.500 కట్టాల్సిన పరిస్థితి. ఇప్పుడు చాలా ఇళ్లలో పెద్ద తెరల ఎల్ఈడీ, స్మార్ట్ టీవీలు తిష్ట వేశాయి. వీటిలో పిక్చర్‌ను హైడెఫినెషన్ (హెచ్‌డీ)లో చూస్తేకానీ మజా రాదు. ఈ హెచ్‌డీ చానళ్ల వీక్షణ ఖరీదు మరింత ఎక్కువ! ఎందుకంటే.. ఒక హెచ్‌డీ ఛానల్ రెండు సాధారణ చానళ్లతో సమానం. అంటే.. హెచ్‌డీ చానళ్లు పది చూడాలనుకుంటే.. దాని స్థానంలో 20 సాధారణ ఛానళ్లను త్యాగం చేయాల్సిందే. సాధారణ చానళ్లూ కావాలనుకుంటే అందుకు రూ.100 అదనం.

ట్రాయ్ చేసిన తప్పు

కేబుల్ బిల్లుకు రెక్కలు రావడానికి కారణం ట్రాయ్ పొరపాటే అని నిపుణులు చెబుతున్నారు. జోనర్ వారీగా (న్యూస్, ఎంటర్‌టైన్‌మెంట్, ఇన్ఫోటైన్‌మెంట్) ఏ చానల్‌కు ఎంత వసూలు చేయాలో ట్రాయ్ నిర్ణయించి ఉంటే సరిపోయేది. కానీ... 'అంతా మీ ఇష్టం' అంటూ ఆ నిర్ణయాన్ని చానళ్లకే వదిలేసింది. దీంతో... 'ఇన్నాళ్లు అలవాటుపడ్డ ప్రాణాలు... మన టీవీ చానల్ చూడక చస్తారా!' అంటూ వాటి యాజమాన్యాలు తమకు తోచినట్లుగా నెలవారీ చందాను నిర్ణయించుకున్నాయి.

ఏది అనవసరం?

అనలాగ్ ప్రసారాలను నిలిపివేసి డిజిటల్‌లోకి మార్చాలని... కనెక్షన్ల సంఖ్య విషయంలో పారదర్శకత తేవాలని ఎన్నిసార్లు చెప్పినా కేబుల్ ఆపరేటర్లు వినడంలేదన్నది ట్రాయ్ అభియోగం. అందుకే... 'కీలెరిగి వాత పెట్టినట్లుగా అన్నింటికీ పెయిడ్ ప్యాకేజీలు తెచ్చాం' అంటోంది. నిజానికి... ఇప్పటిదాకా డీటీహెచ్‌లో మాత్రమే ఈ పద్ధతి ఉంది. వాటి ఎంపికలు, నెలవారీ రీచార్జిలు, ఇతర బాదరబందీలతో నిమిత్తం లేకుండా అత్యధికులు కేబుల్ టీవీనే నమ్ముకున్నారు. ట్రాయ్ పుణ్యమా అని అది కూడా భారమైపోతోంది! అనవసరమైన చానళ్లు ఉన్నా, లేకున్నా ఒకటే! కానీ... 'అవసరాన్ని' సొమ్ము చేసుకుంటున్నారన్నదే అసలు సమస్య!

- ఆంధ్రజ్యోతి, సిటీబ్యూరో హైదరాబాద్ ప్రతినిధి

తెలుగోళ్లపైనే తొలి బాదుడు

వినేందుకు విచిత్రంగా ఉన్నా ఇది నిజం. వినోద కార్యక్రమాలను అందించే సన్ నెట్ వర్క్ (జెమినీ) పెయిడ్ పద్ధతి ప్రారంభించింది తెలుగు వారితోనే. చానల్ చూడాలంటే డబ్బు చెల్లించాలన్న విధానంతో భారీగా ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్న ఆలోచన చేశాక.. దాన్ని ప్రయోగాత్మకంగా తెలుగు వారి మీదనే పరీక్షించారు. 'డబ్బులు ఇచ్చి కూడా టీవీ చూస్తారు' అని తెలుగు రాష్ట్రాల్లో నిర్ధారణ అయ్యాకే. తమ తమిళ చానళ్లలో అమలు చేశారు. మెల్లమెల్లగా ఇతర చానళ్లూ 'పెయిడ్'గా మారాయి.

కొసమెరుపు

ఇడ్లీ, వడ, పొంగల్, దోసె, ఆమ్లెట్, జ్యూస్, కాఫీ, టీ! వీటన్నింటితో కూడిన బఫే బ్రేక్‌ఫాస్ట్ రూ.200. నచ్చిన పదార్థాన్ని ఎంతైనా తినొచ్చు. 'అన్నీ ఎందుకు. నచ్చినవి మాత్రమే తిందాం' అంటూ విడివిడిగా ఆర్డర్ చేసుకుని 'లిమిటెడ్'గా తిని, కాఫీ తాగేసరికి వచ్చిన బిల్లు రూ.300. టీవీ చానళ్ల లెక్క ఇలాగే ఉంది మరి!

తెలుగుకే పరిమితమైనా...

100 ఉచిత చానళ్లు	రూ.130
జెమినీ (7 తెలుగు చానళ్లు)	రూ.30
ఈటీవీ ఫ్యామిలీ ప్యాక్ (ఏడు)	రూ.24
స్టార్ మా (7 తెలుగు, 3 ఇతర భాషలు)	రూ.39
జీ తెలుగు (2 తెలుగు, 7 ఇతర భాషలు)	రూ.20
మొత్తం	రూ.243
18 శాతం జీఎస్టీ 47 కలిపితే...	రూ.287

ఇవి బంచ్‌గా ఆ చానళ్లు నిర్ణయించిన టారిఫ్. ఒక్కో చానల్‌కు విడివిడిగా కూడా ధర ఉంటుంది.

వీలైనంత తగ్గించుకోవాలంటే..

కేబుల్ బిల్లును వీలైనంత తగ్గించుకోవడం మీ చేతుల్లోనే ఉంది. ఆయా చానళ్లు బంచ్‌గానూ, విడివిడిగానూ టారిఫ్‌లు నిర్ణయించాయి. ఉదాహరణకు... 'కే' అనే గ్రూప్ ఐదు చానళ్లకు కలిపి రూ.30 టారిఫ్ నిర్ణయించిందనుకుందాం. అదే ఐదు చానళ్లకు విడివిడిగా కూడా టారిఫ్ ఉంటుంది. వీటిలో మనకు కచ్చితంగా అవసరమైన చానల్‌ను మాత్రమే ఎంచుకుంటే సరి. ఈ విషయంలో ఎంత కచ్చితంగా ఉంటే అంతగా బిల్లు భారం తగ్గుతుంది. ప్రస్తుతం ఏ చానల్ ధర ఎంతో కేబుల్ టీవీలో డిస్‌ప్లే అవుతోంది.

హెచ్‌డీ పేరుతో వసూలు దోపిడీనే!

సాంకేతికంగా అవగాహన ఉన్న వారు నెత్తి నోరు కొట్టుకునే విషయమిది. చాలావరకు చానళ్లు తమ ప్రసారాల్ని హెచ్‌డీ (హై డెఫినెషన్) లోనే తయారు చేస్తారు. కానీ.. వాటి వెర్షన్ మార్చి ఎస్‌డీ (స్టాండర్డ్ డెఫినేషన్) లో ప్రసారం చేస్తారు. అంటే.. హెచ్‌డీలో కార్యక్రమం ప్రసారం కావటానికి అదనంగా ఎలాంటి ఖర్చు ఉండదు. ఆ ప్రకారంగా హెచ్‌డీ పేరుతో అదనపు బాదుడుకు అర్థం లేదు. కేవలం ఆ పేరుతో మరింత సొమ్ము చేసుకోవటమే వారి లక్ష్యం.

చిత్ర విచిత్ర బాదుడు

చానళ్లు చూసేందుకు అంతంత చార్జీలు ఎందుకు? అన్న ప్రశ్న వేస్తే.. మీరు టీవీల్లో చూసే సినిమాల కోసం మేం కోట్లు వెచ్చిస్తున్నాం అని చానళ్ల వారు అంటారు పైగా వినోద కార్యక్రమాలకు లక్షలు ఖర్చుచేస్తే కానీ గంట ఎపిసోడ్ రాదు.. అదంతా యాడ్స్‌తో భర్తీ చేయలేం కదా? అన్న సమాధానం వస్తుంది. ఇది న్యాయంగా అనిపించినా.. లోతుల్లోకి వెళితే 'లెక్కలు' మరోలా ఉంటాయి. ఒక ఎంటర్ టైన్‌మెంట్ చానల్ ఉంటే.. దానికి అనుబంధంగా రకరకాల చానళ్లను నిర్వహిస్తుంటారు. అప్పటికే ప్రసారం చేసిన సినిమాల్ని మూవీస్ చానల్‌లో.. ఆ సినిమాలో పాటల్ని మ్యూజిక్ చానల్‌లో.. కామెడీ సన్నివేశాల్ని కామెడీ చానల్‌లో అదే పనిగా ప్రసారం చేస్తారు. ఒక వినోద చానల్‌కు సంబంధించిన చాలా అంశాల్ని ముక్కలు.. ముక్కలు చేసి వేర్వేరు చానళ్ల పేరుతో ప్రసారం చేయటంతో వాటికి సగటు వినియోగదారుడు అదనంగా డబ్బులు చెల్లించాల్సి వస్తోందనే అభిప్రాయం ఉంది.

కేబుల్ ఆపరేటర్ల మాట ఇది..

'నచ్చిన చానళ్లు మాత్రమే ఎంచుకోండి! వాటికి మాత్రమే బిల్లు కట్టండి' అనే నినాదం వినడానికి బాగున్నప్పటికీ... వినియోగదారులపై అదనపు భారం తప్పదని కేబుల్ ఆపరేటర్లు చెబుతున్నారు. ఉచిత చానళ్లతో పాటు... ఆచితూచి ఒక్కొక్కటిగా తెలుగు వినోద చానళ్లను ఎంచుకున్నప్పటికీ నెలకు కనీస బిల్లు రూ.275 పడుతుందని స్పష్టం చేస్తున్నారు. ఇక... హిందీ, ఇంగ్లీష్ మూవీస్, ఎంటర్‌టైన్‌మెంట్, ఇన్ఫోటైన్‌మెంట్ చానళ్లను ఎంపిక చేసుకోవాలంటే... అదనపు చెల్లింపులు చేయాల్సిందే. "దీనివల్ల మాకు ఎలాంటి లాభం లేదు. వినియోగదారులకూ భారమే. కేవలం చానళ్లకు మాత్రం ఆర్థికంగా మేలు జరుగుతుంది" అని ఎమ్మెస్వోలు చెబుతున్నారు.



వధువు కావలెను



★ గౌడ / CA / చార్టర్డ్ అక్కౌంటెంట్ / 80,000/- P.M. / 6' ఎత్తు / 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్ : 8008939651 AJH-151

★ హిందు మాదిగ / కుల్యప్రసక్తి లేదు / B.Tech / C.Govt. సైంటిస్ట్ / DRDL / 65,000/- P.M. / 5'10" ఎత్తు / 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్ : 9966760501 AJH-151

★ ముదిరాజ్ / కుల్యప్రసక్తి లేదు/B.Tech / C.Govt./మెకానికల్ ఇంజనీర్/రైల్వేస్ / 62,000/- P.M. / 5'11" ఎత్తు / 27 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్ : 9618008271 AJH-151

★ పెరిక / కుల్యప్రసక్తి లేదు / M.Tech / IIT / C.Govt. సైంటిస్ట్ / ISRO / 1 lakh P.M. / 6' ఎత్తు / 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్ : 9618007652 AJH-151

★ వడ్డెర / B.Tech / C.Govt. / Asst. మేనేజర్ / SBI బ్యాంక్ / 50,000/- P.M. / 5'11" ఎత్తు / 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్ : 9618007823 AJH-151

★ కాపు / 40y /5'8" / డిగ్రీ / బిజినెస్ నెలకి 50 వేలు / వెల్ సెటిల్డ్ ల్యాండ్స్ / 5 కోట్ల ప్రాపర్టీ గల వరునికి తగిన వధువు కావలెను. సంప్ర. ఫోన్:9052223239 AJH-3058

★ కె.హరిప్రసాద్ - వయస్సు 29. ముదిరాజ్ :కులం. ఎంఏసీ, ఎంఈడీ, ఎత్తు: 5-5, ప్రవేటు జాబ్ (లెక్చరర్), కలర్- చామన ఛాయ అను వరుడికి తగిన అర్హతలు కల్గిన ముదిరాజ్ కులానికి చెందిన వధువు కావలెను. గోత్రం: చింతబోయిని. సెల్: 9494886673. AJJ-507935

★ కాపునాయుడు / 29 yrs. / 5'11" / V.Fair / Google Engineer / 50,000 PM / Hyd లో సొంత ఇల్లు, స్థలాలు కలిగిన ఏకైక వరుడికి వధువు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. ఫోన్ : 9100174121 AJV-521469

★ రాజులు: 32సం॥ ఎత్తు:5'9", MBA, M.Com, L.L.M చేసి హైకోర్టులో ప్రాక్టీసు చేస్తున్న ఫెయిర్ కలర్ యువకునికి కులం పట్టింపులు లేని డిగ్రీ చదివి, అందంగా వున్న వధువు కావలెను. సం.ప్ర: 9959557485 WhatsApp No: 7036404503, Email: karaaju9936@gmail.com AJM-485783

వరుడు కావలెను



★ యాదవ / 40 లక్షల ఆస్తి / B.Tech / C. Govt. / Asst. మేనేజర్ / SBI బ్యాంక్ / 50,000/- P.M. / 5'5" ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8008939651 AJH-151

★ గంగపుత్ర, బెస్త / M.Sc. / Govt. / గ్రూప్-I ఆఫీసర్ / పంచాయతీరాజ్ Dept., / 45,000/- P.M. / 5'5" ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618007823 AJH-151

★ రజక / M.Sc. / C. Govt. / Asst. మేనేజర్ / కెనరాబ్యాంక్ / 50,000/- P.M. / 5'4" ఎత్తు / 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9618008271 AJH-151

★ కులపట్టింపు లేదు / లేట్ మ్యారేజ్ / 52 / 5'4" / Fair / ఆంధ్ర / Govt. MRO / Own House (Rents) / Well Settled వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9948070006 AJH-151

★ కులపట్టింపు లేదు / విడో / 58 / 5'4" / Guntur / Govt. Rtd. Head Master / పెన్షనర్ / Own House (Rents) / అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9912038880 AJH-151

★ రెడ్డి / లేట్ మ్యారేజ్ / 42 / 5'4" / Inter / వైజాగ్ / ఫైనాన్స్ బిజినెస్ / Own House / Rents / అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9912916046 AJH-151

★ కమ్మ / విడో / 48 / 5'4" / తిరుపతి / Own House (Rents) / Well Settled అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9394288881 AJH-151

★ బ్రాహ్మణ్ / విడో / 59 / V.Fair / డిగ్రీ / సెంట్రల్ Govt. జాబ్ / 4 పోర్షన్ల ఇల్లు / 8 ఎకరముల వ్యవసాయం గల సాంప్రదాయ మధ్య తరగతి వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9032409289 AJH-151

★ కాపు / విడో / 49 / చామనఛాయ / P.G. / Govt. Job / సొంత ఇల్లు / 70K P.M. / ఆదాయం గల వధువుకు 1వ, 2వ వరుడు కావలెను. CNB ఫోన్: 7675018931 AJH-151

★ విశ్వబ్రాహ్మణ్ / విడో / 54 / V.Fair / BSNL లో జాబ్ / 2 ఇళ్లు / 80K P.M. / ఆదాయం గల వధువుకు వరుడు కావలెను. CNB. ఫోన్: 8186909024 AJH-151

★ రెడ్డి / 58 / విడో / 5'4" / Fair / పెన్షనర్ / సొంత ఇల్లు / ఆంధ్రాలో పొలాలు / పొలాలమీద ఆదాయం గల వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7995704687 AJH-151

★ యాదవ / 52 / విడో / 5'4" / Govt. లెక్చరర్ / 70,000/- P.M. / సొంత ఇల్లు / Business / వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9121911018 AJH-151

★ వైశ్య / 49 / విడో / 5'4" / మనీ ల్యాండర్ / ఫైనాన్స్ బిజినెస్ / సొంత ఇల్లు / మంచి సాంప్రదాయ కుటుంబంలోని వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8096714980 AJH-151

★ పద్మశాలి / 50 / విడో / 5'3" / Own Sarees Business / సొంత ఇల్లు / Rents / 50,000/-Rs. / అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9640602492 AJH-151

★ గౌడ / 48 / విడో / 5'4" / Govt. Teacher / 50,000/- Rs. / సొంత ఇల్లు / Business / వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7032193280 AJH-151

★ FC/విడో/60/5'5"/Fair/Govt. Retd పెన్షనర్ సొంత ఇల్లు, అద్దెలు, ఆంధ్రాలో పొలాలు 1L, PM, గల వధువుకు వరుడు కావలెను. కుల ఆస్తి పట్టింపులేదు ఫోన్: 7093717220 AJH-151

★ కుల పట్టింపులేదు/విడో/48/Hydలో బిజినెస్ ఆంధ్రాలో పొలాలు గల అందమైన వధువుకు వరుడు కావలెను. మీకు నచ్చిన ప్రాంతంలో సంబంధం కుదుర్చబడును. ఫోన్: 7207706678 AJH-151

★ వరుడు కావలెను. తిరుపతి(బాబు) ఒంగోలు (బాబు) హైదరాబాద్, బెంగుళూరులలో 30 సం. నుండి 45సం.లోపు వధువులకు వరుడు కావలెను. కుల పట్టింపు లేదు రెండవ పెళ్ళి ఫోన్: 9642142059 AJH-151

★ రెడ్డి / 43y/ విడో / 5'2" / Fair / డిగ్రీ / గవర్నమెంట్ జాబ్ / ఓన్ ఇండస్ట్రీ / ఓన్ హౌజెస్ / తోటలు గల వధువుకి వరుడు కావలెను. (CNB) (నో బ్రోకర్స్) ఫోన్:7730915235 / 9515552539 AJH-17020


★ కాపు, విడో 30 సం॥ కుల పట్టింపు లేదు. B.Tech, 25 కోట్ల స్థిరాస్తి కలిగిన ఒంటరి వధువుకు మధ్య తరగతి వరుడు కావలెను. Send Photos Whatsapp No: 90 30 45 84 59 AJB-178

★ కమ్మ, విడో, 32Y, B.Tech, 30 కోట్ల స్థిరాస్తి కలిగి పిల్లలు లేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. (ఆస్తి, కుల, వయస్సు, ప్రసక్తి లేదు). Send Photos Whatsapp : 72072 14721 AJB-178

★ నాయీ బ్రాహ్మణ, B.Tech., వయస్సు 23 సం॥లు, హైట్ 5, వెరీ ఫెయిర్, ఆర్థికంగా స్థిరపడిన వధువుకు సెంట్రల్/స్టేట్ గవర్నమెంట్ శాఖలలో పనిచేయుచున్న డాక్టర్, ఇంజనీర్, బ్యాంక్ ఉద్యోగాలలో స్థిరపడిన వరుడు కావలెను. 9505332455, 9550150877 AJA-523525

★ విడో, 28 Y, 5.4", స్థిర, విలువైన ఆస్తులు కలిగిన ఒంటరి వధువుకు కుల, ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. Whatsapp: 8886592443 AJA-513861

★ కాపు, విడో, 23 yrs., B.Tech., 12 కోట్ల ప్రోపర్టీ కలిగిన ఏకైక వధువుకి వరుడు కావలెను. (ఆస్తి, కుల పట్టింపు లేదు) మీ ఫోటో మరియు డిటేల్స్‌ను Whatsapp లో పంపించండి. 9030916399 AJV-521523



కళ్యాణ వేదిక

★ ముదిరాజ్ మహా కళ్యాణ వేదిక: ముదిరాజ్ కులస్తులకు మాత్రమే పెళ్ళి సంబంధాలు చూడబడును. ఎం. పవన్ కుమార్ ముదిరాజ్ ఫోన్ : 7093222626, 7093222727 org.by ముదిరాజ్ సేవా సమితి AJH-151

★ Only Kapu & Munnuru Kapu High Level profiles Doctors, Engineers, Lawyers, NRI Matches org. by prabhu marriages, Hyd. Prabhu. 7993696920, 7658995891 AJH-151

★ కావ్యశ్రీ మ్యారేజ్ బ్యూరో 1వ 2వ లేట్ మ్యారేజెస్ డైవర్సీస్ విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులముల వారికి సంబంధాలు కుదుర్చబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్ ఫోన్: 7416303057 AJH-151

★ Whats App your photo & Bio data to 9347262769 we will send the suitable matches www.pellisandadi.com, Estd: 1990 AJH-151

★ కేవలం యాదవ కుర్మ వివాహ సంబంధాలకై గోకుల్ మ్యారేజెస్, పద్మజయాదవ్ www.gokulmarriage.com, hyd: 9440831748, Gunt: 9440759945, VSP: 9441735157 AJH-151

★ లక్ష్మి మ్యారేజ్ బ్యూరో కేవలం చౌదరి కులస్తులకు మాత్రమే పెళ్ళి సంబంధాలు చూడబడును. ప్రొ. జాస్తి సైదారావు ఫోన్: 9705588313, 9182731506 AJH-13511

★ రెడ్డి, కమ్మ కులాల వారికి వివాహ సంబంధములు చూడబడును. www.friendlymatrimony.com, Whatsapp: 7981789545 AJH-60850

★ కాపు వధూవరుల వివాహ పరిచయ వేదిక 27-01-19న భవాని మ్యారేజ్ బ్యూరో ఆఫీస్ ECIL, Hyd లో జరుగును. 10 A.M. to 4 P.M. ఫోన్:9704656103/9533608887 AJH-13510

★ కమ్మ మహాజనానికి సంక్రాంతి శుభాకాంక్షలతో మీ సంతోషి చౌదరి మాట్రిమోనీ, విజయవాడ. Visit: www.ushaparinayam.com. సెల్: 8639768566, 9133946357 AJD-490880



fairlinks matrimony.com

We Link Lives

• 2 decades of proven track record •Personalised Matchmaking services for all communities •Confidential and Door step service fr VIP's

Call or Whatsapp profiles to
Vijayawada : 9395566114 Tirupati : 9395566113
Vizag : 9391166116 Hyderabad : 9395566115
Nellore : 9394466117

Regsiter for FREE on www.fairlinksmatrimony.com

వధువు కావలెను

కాపు:27/ Fair/ 6'/ B.Tech, IIT/ SWE, MNC, Hyd/ 18 LPA /10 Crores Property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 8106168806

ముస్లిం:28/5'9"/Fair/B.Tech,MBA/IBM,HYD/ 10 LPA/ 5 crore property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9394466117

CNB వైశ్యర్స్:35/5'9"/Fair/B.Tech../ central Govt.Job / 10 Lakhs PA/4 crores property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9394466117

కమ్మ:29/6'/Fair/M.Tech../ HCL, Hyd/ 15 Lakhs PA/10 crores property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9618129221

ఎస్సీమాల:27/5'11"/Fair/M.Tech.,IIT/Tech Mahindra, B'lore/ 15 Lakhs PA/ 8 crores property వున్న వరునికి తగిన వధువు కావలెను.సం॥ 9391166116

బ్రాహ్మణ:29/5'10"/V.Fair/M.Tech., /Cap Gemini, Hyd/ 10 Lakhs PA/ 3 crores property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9299992602

క్షత్రియ:27/5'10"/Fair/B.Tech,NIT/Accenture , Hyd/ /15 Lacs PA/5 Crore Property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9395566115

రెడ్డి:27/5'9"/Fair/B.Tech../ Oracle,Hyd/ 12 Lakhs PA/ 3 crores property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9299992603

బలిజ :29/5'11"/Fair/B.Tech.,MBA, IIM/MNC, B'lore / 15 Lakhs PA/ 5 crores property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9100559969

పద్మశాలి:28/5'10"/Fair/B.Tech., /Infotech, Hyd / 10Lakhs PA/ 1 crores property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9394466119

యాదవ:29/6/Fair/B.Tech../Toshibha,B'lore/ 10 Lakhs PA/ 2 crores property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9100559969

విశ్వబ్రాహ్మణ:32/5'10"/V.Fair/B.Tech./ Sonata, B'lore/ 10Lakhs PA/ 1 Cr. Property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9394466119

క్షత్రియ:29/5'11"/V.Fair/B.Tech./ IBM,Hyd/ 13 Lakhs PA/ 10 Cr. Property వున్న వరునికి తగిన వధువు కావలెను. సం॥ 9299992601

వరుడు కావలెను

క్షత్రియ:23/5'5"/V.Fair/B.Tech,MS/ SWE, USA / $70K Lakhs PA / Well to do వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9396655166

రెడ్డి:24/5'5"/V.Fair/M.Tech/Infosys,B'lore /8 LPA/ 4 crore property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9396655166

క్షత్రియ:23/5'6"/V.Fair/B.Tech/ TCS,Hyd/ 8 Lakhs PA/ 5crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 8106168806

క్రిస్టియన్:25/5'5"/Fair/B.Tech/ Infosys,Hyd/ 9 LPA/ 4 crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9391166116

వడ్డెర:23/5'4"/V.Fair/B.Tech/ Infosys,B'lore /7 Lakhs PA/ 2Cr Property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9394466117

ఎస్సీమాల:25/5'5"/Fair/M.Tech/Wipro,chennai / 8 Lakhs PA/ 3 crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9394466117

కాపు: 35/5'3"/Fair/B.Tech./ CTS, Hyd/ 10 Lakhs PA/ 2 crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9395566114

ముస్లిం:26/5'4"/V.Fair/M.Tech./ Wipro,Hyd/ 7 Lakhs PA/ 1crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9618129221

సిఎస్ఐ: 28 /5'7"/V.Fair/B.Tech/ IBM,Hyd/ 7 Lakhs PA / 4 Cr. Property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9395566115

కాపువైశ్యర్స్: 31/5'4"/V.Fair/B.Tech/ Amazon, Hyd/ 15 Lakhs PA/ 1 crores property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9395566115

బ్రాహ్మణ: 23/5'8"/V.Fair/B.Tech, IIT/ MNC, Hyd/ 10 Lakhs PA / 1 Crore Property వున్న వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9395566113

బలిజ:25/5'4"/V.Fair/B.Tech/Infosys,Hyd./ 7 Lacks PA/2 Crores Property వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9100559969

పద్మశాలి: 25/5'4"/V.Fair/B.Tech/CTS, Chennai / 5 Lacks PA/1 Crore Property వధువుకు తగిన వరుడు కావలెను. సం॥ 9394466119

గమనిక

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

తలంబ్రాల ప్రకటనల కొరకు ఈ క్రింది నంబర్‌ను సంప్రదించగలరు. 9985921380

1,150 మంది ఉద్యోగుల తొలగింపు!

సన్నాహాలు చేస్తున్న ఫోర్డ్

లండన్: అమెరికా కార్ల తయారీ దిగ్గజం ఫోర్డ్.. బ్రిటన్‌లో 1,150 మంది ఉద్యోగులను తొలగించేందుకు రెడీ అవుతోంది. యూరోపియన్ కార్యకలాపాలను పునర్ వ్యవస్థీకరించటంలో భాగంగా బ్రిటన్‌లో ఉద్యోగులను తొలగించాలని చూస్తోందని కార్మిక సంఘాల యూనియన్ వెల్లడించింది. సంస్థ లాభదాయకతను పెంచేందుకు ఉద్యోగుల తొలగింపు సహా మరికొన్ని చర్యలు తీసుకోనున్నట్లు ఫోర్డ్ ఇటీవల ప్రకటించింది. ఇందులో భాగంగానే ఫ్రాన్స్, జర్మనీ, రష్యా దేశాల్లో ఉద్యోగులను తొలగించనున్నట్లు తెలిపింది.



ఎగరలేకపోతున్నాయ్..!

2 ఏళ్లలో 8 చిన్న ఎయిర్‌లైన్స్ మూత

దేశంలోని చిన్న నగరాలకు సైతం విమాన సేవలను విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉడాన్ పథకం ఆశించిన ఫలితాలివ్వలేకపోతోంది. ఈ పథకంలో భాగంగా విమాన సేవలందిస్తున్న చిన్న ఎయిర్‌లైన్స్‌కు మాత్రం కాలం అంతగా కలిసిరానట్లే కన్పిస్తున్నది. ఎందుకంటే, గడిచిన రెండేళ్లలో కనీసం 8 ప్రాంతీయ విమాన సేవల సంస్థలు కార్యకలాపాలను నిలిపివేశాయి. అందులో విజయవాడ కేంద్రంగా సేవలు ప్రారంభించిన ఎయిర్ కోస్టా కూడా ఉంది. కెప్టెన్ గోపీనాథ్‌కు చెందిన ఎయిర్ దక్కన్ కూడా గత ఏడాది అక్టోబర్‌లోనే సర్వీసులను నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఉడాన్ పథకంలో భాగంగా మొత్తం 160 ఎయిర్‌పోర్టులు, హెలీప్యాడ్స్, ఎయిర్ స్ట్రిప్‌ల నుంచి 450 మార్గాల్లో విమాన సేవలందించేందుకు కేంద్రం ఇప్పటివరకు లైసెన్సులు మంజూరు చేసింది. కానీ, ఈ పథకంలోని 71 ఎయిర్‌పోర్టుల్లో కేవలం సగం విమానాశ్రయాల నుంచే సేవలు ప్రారంభమయ్యాయి. 'ఉడాన్' పరిధిలోకి వచ్చే తమ ఎయిర్‌పోర్టులను ప్రధాన నగరాలతో అనుసంధానించే ప్రక్రియ ఈ ఏడాది మార్చి నాటికి పూర్తికావచ్చని ఏఏఐకి చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఉడాన్ పథకం కోసం ఎంపిక చేసిన వాటిలో ఏఏఐతోపాటు రక్షణ శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన విమానాశ్రయాలు కూడా ఉన్నాయి. విమాన రంగంలో నిర్వహణ ఖర్చులు తగ్గడంతోపాటు మౌలిక వసతులు మరింత మెరుగుపడితే తప్ప చిన్న ఆపరేటర్లకు ఉడాన్ లాభసాటికాదని ఇండస్ట్రీ వర్గాలంటున్నాయి. అంతేకాదు, ఈ పథకంలోని మార్గాల్లో నడిచే విమానాలకు ప్రధాన నగరాల విమానాశ్రయాల్లో స్లాట్ల లభ్యత కూడా పెరగాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

మూతపడటానికి కారణాలు ఇవే..

1. వ్యయ భారం పెరగడం
2. ఎయిర్‌పోర్టుల్లో స్లాట్‌ల కొరత
3. నిర్వహణ ఇబ్బందులు
4. అరకొర సిబ్బంది
5. నిధుల లేమి

సేవలు నిలిపివేసిన కంపెనీలు

1. ఎయిర్ కోస్టా
2. ఎయిర్ దక్కన్
3. ఎయిర్ ఒడిశా
4. జూమ్ ఎయిర్
5. ఎయిర్ కార్నివాల్
6. జెంషెడ్‌పూర్ ఎయిర్
7. నార్త్ ఈస్ట్ షటిల్స్
8. సుప్రీం ఎయిర్‌లైన్స్

ఏంటీ ఉడాన్ పథకం..?

సామాన్యులకు సైతం విమాన సేవలను అందుబాటులోకి తేవడంతోపాటు చిన్న నగరాలు, పట్టణాలకు సర్వీసులను విస్తరించే ఉద్దేశంతో 2017 ఏప్రిల్‌లో కేంద్ర ప్రభుత్వం ఉడాన్ (ఉడే దేశ్ కీ ఆమ్ నాగరిక్) పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకంలో భాగంగా గంట విమాన ప్రయాణ చార్జీని రూ.2,500కు పరిమితం చేసింది.

- ఉడాన్ పథకంలోకి వచ్చే మార్గాల్లో విమానాలు నడిపేందుకు ప్రభుత్వం ఇప్పటి వరకు రెండు రౌండ్ల బిడ్డింగ్ జరిపింది. ప్రస్తుతం నిర్వహిస్తున్న మూడో విడత వేలంలో 111 రూట్లకు 15 ఎయిర్‌లైన్స్ బిడ్లు దాఖలు చేశాయి.
- ఈ పథకం ద్వారా విదేశీ విమానయాన సేవలూ ప్రారంభం కానున్నాయి. అంతర్జాతీయ మార్గాల్లో చౌకగా విమాన సేవలందించేందుకు ప్రభుత్వం ఇప్పటికే బిడ్లను ఆహ్వానించింది. అసోం రాజధాని గువాహటికి తొలి అంతర్జాతీయ విమాన సర్వీసు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. గువాహటి-ఢాకా, గువాహటి-బ్యాంకాక్ రూట్లకు సంబంధించిన బిడ్స్‌ను ప్రభుత్వం ఖరారు చేసింది.



ఆంధ్రజ్యోతి, బిజినెస్ డెస్క్

ఆదుకునేది పసిడే

బంగారంపై కేంద్ర బ్యాంకుల దృష్టి

పెరుగుతున్న నిల్వలు

ప్రపంచవ్యాప్తంగా అనేక అనిశ్చితి పరిస్థితులు నెలకొంటున్నాయి. అమెరికా డాలర్ విలువతోపాటు ముడిచమురు ధరల్లోనూ హెచ్చుతగ్గులు చోటు చేసుకుంటున్నాయి. పలు దేశాల కరెన్సీల విలువ కరిగిపోతోంది. అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధ భయాలు పెచ్చుపెరుగుతున్నాయి. ఈ తరుణంలో వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. గతంలో విదేశీ మారక నిల్వల్లో పుత్తడి నిల్వలను కొంత మేరకే పరిమితం చేసిన కేంద్ర బ్యాంకులు దాన్ని పెంచుకుంటున్నాయి. బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి.

480 టన్నులు కొన్నాయ్..

గత ఏడాది జనవరి నుంచి నవంబరు వరకు వివిధ దేశాలకు చెందిన కేంద్ర బ్యాంకులు 480 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి. దీంతో ఆయా బ్యాంకుల విదేశీ మారక నిల్వల్లో పసిడి వాటా పెరిగింది. 2015 తర్వాత ఈ స్థాయిలో బంగారం కొనుగోలు చేయడం ఇదే మొదటిసారి. గత ఏడాది జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి భారత రిజర్వు బ్యాంక్ (ఆర్‌బీఐ) బంగారం నిల్వలను 8.46 టన్నులు పెంచుకుంది. ఏడాదికన్నా తక్కువ కాలంలోనే ఆర్‌బీఐ 40 టన్నుల బంగారం కొనుగోలు చేసింది. ప్రస్తుతం ఆర్‌బీఐ వద్ద 566 టన్నుల బంగారం ఉంది.



యూరో పోటీ తగ్గింది..

సాధారణంగా కేంద్ర బ్యాంకులు తమ వద్ద ఉన్న ఆస్తుల భద్రతకు, అవసరమైనప్పుడు వెంటనే నగదుగా మార్చుకునే (లిక్విడిటీ) సాధనాలకు ప్రాధాన్యం ఇస్తాయి. ఎక్కువ ప్రతిఫలాన్ని పరిగణనలోకి తీసుకుంటాయి. ఈ లక్ష్యాలకు బంగారం సరిగ్గా సరిపోతుంది. ఈ మధ్యకాలంలో బంగారం ధర పుంజుకుంటోంది. రానున్న కాలంలో మరింత పెరగవచ్చన్న అంచనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకుంటున్నాయి. అనిశ్చిత పరిణామాల కారణంగా ఏమైనా జరగవచ్చు. ఇలాంటి తరుణంలో బంగారం ఆదుకోవచ్చన్న భరోసాతోనే కేంద్ర బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకుంటున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఆర్థిక మాంద్య పరిస్థితులు, విదేశీ చెల్లింపుల సంక్షోభాలు ఎదురైన తరుణంలో బంగారం ఆదుకున్న ఉదంతాలున్నాయి. ప్రస్తుత తరుణంలో మాత్రం అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం, ఇరాక్ వంటి దేశాలపై అమెరికా ఆంక్షలు, డాలర్ విలువలో ఒడుదొడుకులు, బ్రెగ్జిట్‌పై అనిశ్చితి వంటివి బంగారంపై దృష్టిసారించేందుకు కారణమవుతున్నాయి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బ్యాంకులు బంగారం పాత్రకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. ముఖ్యమంగా హెడ్జింగ్‌కు ఇది బాగా దోహదపడుతుందని భావిస్తున్నాయి. దశాబ్దం క్రితం అమెరికా డాలర్‌కు బలమైన ప్రత్యామ్నాయ కరెన్సీగా యూరో ఉండేది. అప్పుడు కేంద్ర బ్యాంకులు తమ విదేశీమారక నిల్వల్లో యూరోకు అధిక ప్రాధాన్యం ఇచ్చేవి. అయితే ఇది ఎంతో కాలం కొనసాగలేదు. మళ్లీ అమెరికా డాలర్ తన సత్తా చాటుకోవడంతో కేంద్ర బ్యాంకుల ఆసక్తి డాలర్ వైపునకు మళ్లింది. డాలరులో ఒడుదుడుకులను అధిగమించడానికి పసిడి నిల్వలు శ్రీరామరక్షగా కేంద్ర బ్యాంకులు భావిస్తున్నాయి.

సౌర విద్యుత్ రంగంలో తగ్గుతున్న పెట్టుబడులు

» 2018లో 24 శాతం క్షీణత

న్యూఢిల్లీ: సౌర విద్యుదుత్పత్తి రంగంలో పెట్టుబడులు తగ్గుతున్నాయి. 2017 వరకు ఈ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టుకుంటూ వచ్చిన కార్పొరేట్ రంగం గత ఏడాది తమ పెట్టుబడులను తగ్గించుకుంటూ వచ్చాయని మెర్కామ్ క్యాపిటల్ గ్రూప్ రూపొందించిన నివేదిక వెల్లడించింది. 2018లో అంతర్జాతీయ సౌర విద్యుత్ రంగం 970 కోట్ల డాలర్ల నిధులను కార్పొరేట్ రంగం నుంచి సమీకరించిందని పేర్కొంది. 2017తో పోల్చితే నిధుల సమీకరణ 24 శాతం వరకు తగ్గిందని మెర్కామ్ తెలిపింది. వెంచర్ క్యాపిటల్, డెట్ ఫైనాన్సింగ్, పబ్లిక్ మార్కెట్ ఫైనాన్సింగ్ సహా గ్లోబల్ కార్పొరేట్ రంగం.. సౌర విద్యుదుత్పత్తి రంగంలో 970 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టాయని మెర్కామ్ క్యాపిటల్ గ్రూప్ సీఈఓ రాజ్ ప్రభు తెలిపారు. 2017లో ఈ విభాగంలో కార్పొరేట్ రంగం 1,280 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టాయని ఆయన చెప్పారు. 2018లో అంతర్జాతీయ సౌర విద్యుత్ రంగంలో గ్లోబల్ వెంచర్ క్యాపిటల్ సంస్థలు.. 65 డీల్స్ ద్వారా 130 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టాయని ప్రభు తెలిపారు. 2017తో పోల్చితే ఇది 18 శాతం తక్కువని తెలిపారు. గత ఏడాది ఈ రంగంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులే పెట్టుబడులు తగ్గటానికి ప్రధాన కారణంగా ఉన్నాయన్నారు. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు సంబంధించి చైనా పరిమితులు విధించటం సహా సెక్షన్ 201 టారిఫ్స్ ఈ రంగంపై ప్రభావం చూపించాయని ప్రభు తెలిపారు. మరోవైపు భారత్ కూడా దిగుమతులపై రక్షణాత్మక (సేఫ్‌గార్డ్) సుంకాలను విధించటం కూడా సౌర విద్యుత్ రంగ అభివృద్ధిపై ప్రభావం చూపించిందన్నారు. కాగా గత ఏడాది అంతర్జాతీయంగా పేరొందిన కంపెనీలు.. సైప్రస్ క్రీక్ రెన్యువబుల్స్ (20 కోట్ల డాలర్లు), గ్రీన్ యెల్లో (17.4 కోట్ల డాలర్లు), ఏఎంపీ సోలార్ (15.4 కోట్ల డాలర్లు), వండర్ క్యాపిటల్ (11.2 కోట్ల డాలర్లు), సున్నోవా ఎనర్జీ (10 కోట్ల డాలర్లు).. వెంచర్ క్యాపిటల్ సంస్థల నుంచి నిధులను సమీకరించిన వాటిల్లో ఉన్నాయి. కాగా యూరోపియన్ బ్యాంక్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ (ఈబీఆర్‌డీ).. దాదాపు 16 ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టగా డచ్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఎఫ్ఎంఓ.. 7 ప్రాజెక్టులు, నటిక్సిస్ 6 ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాయని నివేదిక వెల్లడించింది. మరోవైపు గత ఏడాది ఈ రంగంలో విలీనాలు, కొనుగోళ్లకు సంబంధించి 82 ఒప్పందాలు కుదిరాయని తెలిపింది.



కొత్త పారిశ్రామిక విధానం త్వరలోనే

» వాణిజ్య మంత్రి సురేశ్ ప్రభు



ముంబై: త్వరలోనే నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సురేశ్ ప్రభు తెలిపారు. అంతర్జాతీయ సరఫరా వ్యవస్థతో భారత్‌ను అనుసంధానం చేసే విధంగా నూతన పారిశ్రామిక విధానం ఉండనుందని ఆయన చెప్పారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో పరస్పరం సహకరించుకున్నప్పుడే ఇరువురికి లబ్ధి చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా వ్యాపారాలు వృద్ధి చెందాలంటే ఇతర దేశాలతో భాగస్వామ్యాలు కూడా అంతే అవసరమని ప్రభు అన్నారు. అందుకు తగ్గట్టుగానే కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. భారత్ నుంచి ఎగుమతులు తగ్గుతుండటంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తుండటమే కాకుండా అంతర్జాతీయ వాణిజ్యంలో రోజురోజుకు పెరుగుతున్న భయాలపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ప్రభు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న వాణిజ్య వ్యతిరేక విధానాల తర్వాత ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటీఓ) అవసరం ఏమిటని ప్రశ్నిస్తున్నారన్నారు.

ప్రపంచీకరణ నేపథ్యంలో తయారీ రంగం ఒక్క ప్రాంతం, దేశంపైన ఆధారపడి ఉండదని, సదరు ఉత్పత్తులకు అంతర్జాతీయంగా ప్రాచుర్యం కల్పించాలంటే వాల్యూ చెయిన్, సప్లై చెయిన్ ఉండాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. దీంతో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగానే నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. కొత్త పారిశ్రామిక విధానానికి వాణిజ్య శాఖ ఇప్పటికే ఆమోదం తెలిపిందని, ప్రస్తుతం కేబినెట్ ఆమోదం కోసం ఎదురుచూస్తున్నట్లు ప్రభు తెలిపారు.

ఐడీఎఫ్‌సీ బ్యాంక్ పేరు మార్పు

న్యూఢిల్లీ: ప్రైవేటు రంగంలోని ఐడీఎఫ్‌సీ బ్యాంక్ పేరు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా మారింది. శనివారం నుంచే ఈ మార్పు అమల్లోకి వచ్చింది. ఐడీఎఫ్‌సీ బ్యాంక్‌లో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ క్యాపిటల్ ఫస్ట్ విలీన ప్రక్రియ డిసెంబరు 18న ముగిసింది. ఈ నేపథ్యంలో పేరును మార్చారు.

అవెన్యూ సూపర్‌మార్ట్స్ లాభం రూ.257 కోట్లు

డీమార్ట్ సూపర్ మార్కెట్ చెయిన్‌ను నిర్వహిస్తున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికానికి రూ.257 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో ఆర్జించిన నికర లాభం (రూ.252 కోట్లు)తో పోల్చితే వృద్ధి 2.1 శాతంగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో కంపెనీ రాబడి 33.2 శాతం వృద్ధితో రూ.4,094 కోట్ల నుంచి రూ.5,451 కోట్లకు పెరిగింది.

టాటా స్పాంజ్ లాభంలో 25% క్షీణత

డిసెంబరుతో ముగిసిన మూడో త్రైమాసికంలో టాటా స్పాంజ్ ఐరన్ కన్సాలిడేటెడ్ నికర లాభం 25.5 శాతం తగ్గి రూ.26.81 కోట్లకు చేరుకుంది. అంతకు ముందు ఏడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ రూ.36 కోట్ల నికర లాభం ఆర్జించింది.

యెస్ బ్యాంక్ చైర్మన్‌గా బ్రహ్మ దత్



న్యూఢిల్లీ: ప్రైవేట్ రంగంలోని యెస్ బ్యాంక్.. బ్రహ్మ దత్‌ను నాన్ ఎగ్జిక్యూటివ్ పార్ట్‌టైమ్ చైర్మన్‌గా నియమించింది. బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 మార్గదర్శకాలకు అనుగుణంగా బ్రహ్మ దత్‌ను బోర్డులో నాన్ ఎగ్జిక్యూటివ్ పార్ట్‌టైమ్ చైర్మన్‌గా నియమించేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) అనుమతినిచ్చిందని యెస్ బ్యాంక్ తెలిపింది. బ్రహ్మ దత్‌కు 70 ఏళ్ల వయసు వచ్చేంత వరకు అంటే 2020, జూలై 4 వరకు యెస్ బ్యాంక్ బోర్డులో పార్ట్‌టైమ్ చైర్మన్‌గా ఉంటారని పేర్కొంది. 2013 జూలై నుంచి బోర్డులో దత్ ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపింది.

★ ఈసారి ★

బాగుండొచ్చు!

ద్వితీయార్ధం మార్కెట్లో స్థిరత్వం

కార్వీ ప్రైవేట్ వెల్త్ సీఈఓ అభిజిత్ భావే




గత ఏడాది ప్రధాన మదుపు సాధనాలు (అసెట్ క్లాస్) ఆశించిన స్థాయిలో ప్రతిఫలాలను అందించలేకపోయాయి. కొన్నింటిలో మదుపు నష్టాలను మిగిల్చాయి. పెట్టుబడుల్లో నష్టభయాన్ని (రిస్క్) తగ్గించుకోవడానికి, ప్రతిఫలాన్ని పెంచుకోవడానికి వివిధ మదుపు సాధనాల్లో పెట్టుబడులకు నిధుల కేటాయింపు కీలకమైన అంశమని కార్వీ ప్రైవేట్ వెల్త్ సీఈఓ అభిజిత్ భావే అంటున్నారు. ఈ విషయాన్ని గత ఏడాది మరో సారి రుజువు చేసిందని చెబుతున్న ఆయన ఈ ఏడాది ఈక్విటీ మార్కెట్‌పై ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌పై ఆయన ఏమన్నారంటే..

ఈ ఏడాది ఈక్విటీ మార్కెట్ మెరుగైన రిటర్నులు పంచేందుకు అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఏడాది ప్రథమార్థంలో మార్కెట్ కొద్దిగా ఊగిసలాటలకు లోనైనప్పటికీ ద్వితీయార్థంలో నిలకడగా ఉండొచ్చు. స్థూల ఆర్థికాంశాల్లో స్థిరత్వం, ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టడం, రూపాయి విలువ పుంజుకోవడం, గరిష్ఠ స్థాయి వృద్ధి వంటి అంశాలు ఈక్విటీ మార్కెట్లకు సానుకూలంగా పరిణమించవచ్చు. కార్పొరేట్ కంపెనీల ఆదాయ, లాభాల్లో వృద్ధి, బాండ్లపై వడ్డీ రేట్లు తగ్గుముఖం పడుతుండటంతోపాటు పరిశ్రమల ఉత్పత్తి సామర్థ్యం పుంజుకుంటుండటం అనుకూల అంశాలే.


- బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సేవల రంగాలు, ముఖ్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు చెందిన బ్యాంకుల షేర్లు మిగతా వాటితో పోలిస్తే మెరుగైన రేటుకే లభిస్తున్నాయి. బ్యాంకింగ్ రంగంలో మొండి బకాయిల సమస్య తగ్గుముఖం పడుతుండటంతోపాటు రుణ వృద్ధి ఈ రంగాలకు సానుకూల అంశం. బాండ్ల వడ్డీరేట్లు తగ్గుతుండటంతో బ్యాంకుల ట్రెజరీ ఆదాయం కూడా మెరుగుపడే అవకాశం ఉంది.
- వాహన విడిభాగాల తయారీ కంపెనీలు, దీర్ఘ కాలం మన్నే వినియోగ వస్తువులు (కన్స్యూమర్ డ్యూరబుల్స్), భారీయంత్రాల (క్యాపిటల్ గూడ్స్) రంగాలు కూడా సానుకూలంగా కన్పిస్తున్నాయి.
- ఐటీ, ఫార్మా షేర్లలో తటస్థ వైఖరి మంచిది.
- స్థిర ఆదాయం పంచే అసెట్ క్లాస్ విషయానికొస్తే.. స్వల్పకాలిక బాండ్ ఫండ్లు, ఫిక్స్‌డ్ టర్మ్ మెచ్యూరిటీ ప్లాన్ల (ఎఫ్ఎంపీ)లో పెట్టుబడులు మేలు.
- కమర్షియల్ రియల్ ఎస్టేట్ అసెట్ క్లాస్‌లో ప్రత్యామ్నాయ పెట్టుబడి ఫండ్ (ఏఐఎఫ్), పూల్డ్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టవచ్చు. ఈ విభాగంలో పునరుద్ధరణపై స్పష్టమైన సంకేతాలు అందుతున్నాయి.

బులియన్



బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	33,130	---	---	32,600	32,160
క్రితం ముగింపు	33,220	32,800	---	32,700	32,190
22 క్యారెట్లు	30,670	---	---	30,250	30,690
క్రితం ముగింపు	30,760	30,040	---	30,310	30,720
వెండి (కిలో)	40,100	---	---	40,100	42,700
క్రితం ముగింపు	40,300	40,400	---	40,300	42,700

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 5.05 — నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	443	చిత్తూరు	443
వరంగల్	445	చెన్నై	450
విజయవాడ	443	నమక్కల్	435
గోదావరి	443	బెంగళూరు	455
విశాఖపట్నం	445	ముంబై	495

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	82	విజయవాడ	85
కరీంనగర్	84	గుంటూరు	86
వరంగల్	82	ఒంగోలు	87
మహబూబ్‌నగర్	82	చిత్తూరు	92
కర్నూలు	82	నెల్లూరు	92
విశాఖపట్నం	82	అనంతపురం	86
గోదావరి	82		

త్వరలోనే లాభాల్లోకి

మొండి బకాయిల వసూళ్లకు ప్రత్యేక బృందం.. ఎంఎస్‌ఎంఈలపై దృష్టి

ఉద్యోగులకు షేర్ల కేటాయింపు.. రూ.400 కోట్ల సమీకరణ

సిండికేట్ బ్యాంకు ఎండీ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడి



కార్పొరేట్ పోర్టుఫోలియోను తగ్గించుకునే యత్నాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రూ.1,543 కోట్ల నష్టాలను చవిచూసిన సిండికేట్ బ్యాంకు మళ్లీ లాభాల బాట పట్టేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రెండు, మూడు త్రైమాసికాల్లో బ్యాంకు మళ్లీ లాభాలు ప్రకటించగలదని సిండికేట్ బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ), ముఖ్య కార్య నిర్వహణ అధికారి (సీఈఓ) మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. రిటైల్ రుణాలను పెంచడం, సమర్థంగా మూలధన నిర్వహణ, జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ), దానికి బయట మొండి బకాయిల పరిష్కారం ద్వారా మొండి బకాయిలను తగ్గించుకోవడం, టెక్నాలజీ ఆధారిత చిన్న, మధ్య స్థాయి కంపెనీల (ఎంఎస్‌ఎంఈ)పై దృష్టి పెట్టడం, మార్కెటింగ్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం, ఫీజు ఆధారిత ఆదాయాన్ని పెంచుకోవడం వంటి చర్యల ద్వారా బ్యాంకు లాభాల బాటా పట్టగలదని మహాపాత్ర వెల్లడించారు.

రూ.1,000 కోట్ల మొండి బకాయిల వసూలు

వచ్చే మూడు నుంచి ఆరు నెలల్లో ఎన్‌సీఎల్‌టీ, దానికి బయట కేసులను పరిష్కరించుకోవడం ద్వారా బ్యాంకు దాదాపు రూ.1,000 కోట్లను రికవరీ చేయాలని భావిస్తోంది. రూ.5 కోట్లకు మించిన మొండి బకాయిల రికవరీకి దాదాపు 1,500 మందితో ఒక బృందాన్ని ఏర్పాటు చేశామని, దేశ వ్యాప్తంగా మొండి బకాయిల వసూలుపై దృషి కేంద్రీకరించేందుకు ప్రత్యేకంగా 7 శాఖలు ఉన్నాయని మహాపాత్ర చెప్పారు. 2018, సెప్టెంబరు చివరినాటికి బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తుల శాతం 12.9 శాతం ఉండగా.. 2019, మార్చి చివరి నాటికి దీన్ని 12 శాతానికి తగ్గించుకోవాలని, నికర నిరర్థక ఆస్తులను 6.8 శాతం నుంచి 6 శాతానికి పరిమితం చేసుకోవాలని భావిస్తున్నట్లు మహాపాత్రో చెప్పారు. నికర వడ్డీరేటు మార్జిన్ (నిమ్) 2.25-2.5 శాతం వద్ద ఉందని, దీన్ని కొనసాగిస్తామన్నారు.

వ్యవసాయ రుణాలపై మాట్లాడుతూ.. 'రుణాలను రద్దు చేస్తారనే ఉద్దేశంతో రైతులు రుణాలను తిరిగి చెల్లించడం లేదు. రైతులకు మద్దతు ఇవ్వడానికి ఇతర మార్గాలు కూడా ఉన్నాయి. వీటన్నింటి కలయిక ద్వారా రైతులకు అండగా నిలవాలి' అన్నారు. మొత్తం రుణాల్లో బ్యాంకు వ్యవసాయ రుణాలు 14 శాతం ఉన్నాయి. బ్యాంకు మొత్తం వ్యాపారం రూ.4.8 లక్షల కోట్లకు చేరగా.. ఇందులో డిపాజిట్లు రూ.2.5 లక్షల కోట్ల మేరకు ఉన్నాయి.

రుణాల్లో కార్పొరేట్ పోర్టుఫోలియోను తగ్గించుకోవాలని బ్యాంకు భావిస్తోంది. పెద్ద, పెద్ద కంపెనీలు చివరి ఐచ్ఛికంగానే బ్యాంకు రుణాలకు వస్తున్నాయని, చిన్న, మధ్య స్థాయి కంపెనీలు మాత్రమే ఎక్కువగా బ్యాంకు రుణాలపై ఆధారపడతున్నాయని మహాపాత్ర చెప్పారు. ఇటీవల రెండు దశల్లో రూ.2,360 కోట్ల మూలధనాన్ని సమకూర్చుకున్న సిండికేట్ బ్యాంకు ఫిబ్రవరి చివరినాటికి ఉద్యోగులకు షేర్లను కేటాయించడం ద్వారా రూ.400-500 కోట్లు సమకూర్చుకోనుంది. భారీగా శాఖల విస్తరణ యోచనలేదని, అన్ని అంశాలను విశ్లేషించిన తర్వాతే కొత్త శాఖలను ప్రారంభిస్తున్నామని మహాపాత్ర చెప్పారు.

నిబంధనల మేరకే నియామకాలు: హరిప్రసాద్

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు అమ్ముకోలేదని, ఉత్తర్వులను అనుసరించే నియామకాలు చేపట్టానని రాష్ట్రీయ ఉచ్ఛతార్ శిక్షా అభియాన్ (రూసా) రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్(ఎస్‌పీడీ) కె.హరిప్రసాద్ చెప్పారు. పని లేకుండా ఎవరినీ నియమించలేదని, ఖాళీలను భర్తీచేసి ఆఫీసును పటిష్టం చేశానని తెలిపారు. నిధుల వినియోగంలో అక్రమాలకు, అవినీతికి పాల్పడలేదని అన్నారు. 'రూసాలో అవినీతి సామ్రాట్' అనే శీర్షికతో ఈ నెల 7న 'ఆంధ్రజ్యోతి'లో వార్తా కథనం వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హరిప్రసాద్ వివరణ ఇచ్చారు.

బీసీ ఫెడరేషన్ల చైర్మన్ల పదవీకాలం పొడిగింపు

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 8 బీసీ ఫెడరేషన్ల పదవీ కాలాన్ని మరో ఏడాదికి పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. రజక, నాయీ బ్రాహ్మణ, వడ్డెర, సగర, కృష్ణ బలిజ, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లు గీత కార్మికుల ఫెడరేషన్ల చైర్మన్ల పదవీకాలాన్ని పొడిగిస్తూ బీసీ సంక్షేమశాఖ శనివారం ఆదేశాలిచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీ రాజ్ శాఖ
సవరణ ప్రకటన

పరిపాలనా కారణాలు & సాంకేతిక సమస్యల వలన ఈ కార్యాలయ ఇ-ప్రొక్యూర్‌మెంట్ NIT నం.లు 135 నుండి 206/ATO/2018-19, తేది:27.12.2018కు సవరణ నం.1 తేది:10.01.2019. NIT నం.135 & 206 దిగువ విధంగా వాయిదా వేయబడినవి. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 17.01.2019 నుండి. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది:24.01.2019న మ.3.00 గం. వరకు. బిడ్ దాఖలుకు ముగింపు తేది:24.01.2019న సా.5.00 గం. వరకు. సాంకేతిక బిడ్ తెరుచు తేది:26.01.2019న ఉ.11.00 గం.కు. ధర బిడ్ తెరుచు తేది:28.01.2019న ఉ.11.30 గం.కు. టెండరు డాక్యుమెంట్లలోని మిగిలిన టెండరు నిబంధనలలో ఎట్టి మార్పులేదు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, PRI డివిజన్, విజయవాడ
DIPR Ro. No.3899/CL/ADVT/1/1/2018-19, Dt:11.01.19

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

NIT No. 297 /TO/2018-19, తేది :10.01.2019
కృష్ణా జిల్లాలో వివిధ గ్రాంట్ల క్రింద రూ.140.00 లక్షల అంచనా వ్యయంతో 1 భవనం పని కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 17.01.2019 నుండి. బిడ్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది: 31.01.2019న మ.3.00 గం. వరకు. బిడ్ దాఖలు ముగింపు తేది: 31.01.2019 సా.5.00 గం.వరకు. సాంకేతిక బిడ్ తెరుచు తేది: 01.02.2019 ఉ.11.00 గం.కు. ధర బిడ్ తెరచు తేది:02.02.2019 ఉ.11.00గం.కు. వివరాలకు ఇ-మార్కెట్‌ప్లేస్ అనగా www.tender.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్:9490964625
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, పంచాయతీరాజ్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా
DIPR RO No.3897/CL/ADVT/1/1/2018-19, Dt: 11.01.2019

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు, గుంటూరు జిల్లా
ఉద్యోగ ప్రకటన (బ్యాక్‌లాక్ పోస్టుల భర్తీకి)

గుంటూరు వైద్యకళాశాల, గుంటూరు నందు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
1) స్వీపరు-1 పోస్టు - ఎస్టీ కులమునకు కేటాయించడమైనది. **2) ధోబి-2 పోస్టులు,** అందులో ఒక పోస్టు ఎస్సీ మహిళకు మరియు ఒక పోస్టు ఎస్టీ మహిళకు కేటాయించడమైనది. దరఖాస్తులు ఈ కార్యాలయమునకు చేరవలసిన ఆఖరి తేది:31.01.2019. పూర్తి వివరముల కొరకు http://gunturmedicalcollege.edu.in వెబ్‌సైట్‌ను సంప్రదించవలెను.
సం/- ప్రిన్సిపాల్, గుంటూరు వైద్యకళాశాల, గుంటూరు.
DIPR RO No.3895/CL/ADVT/1/1/2018-19, Dt: 11.01.2019

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

నిట్ నం.30/2018-19/డి.సి.ఇ/గి.సం/విజెఎ/నాబార్డ్ XXIV
ప్రకాశం జిల్లా యెర్రగొండపాలెం మండలంలో సంగంతాండ నుండి హనుమంతుని గూడెం వరకు బి.టి.రోడ్డు నిర్మాణం. అంచనా విలువ: రూ. 115.00 లక్షలు. టెండరు షెడ్యూలు ప్రారంభ తేది: 17.01.2019 సా.4.00గం.ల తరువాత. టెండరు స్వీకరణకు చివరి తేది: 24.01.2019 సా.4.15 గం.వరకు. ఫైనాన్షియల్ బిడ్ తెరుచు తేది: 25.01.2019 సా.4.30గం. తరువాత. వివరాలకు ఇ-మార్కెట్ ప్లేస్ నందు **http://www.apeprocurement.gov.in** చూడవచ్చును. ఫోన్: 9490645593
సం/- ఉప ప్రధాన ఇంజినీర్ గిరిజన సంక్షేమ సర్కిల్, విజయవాడ, తాడేపల్లి
DIPR RO.No. 3894/CL/Advt/1/1/2018-19, Dt. 11.01.2019

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ
నం. 322 టు 325/2018-19 **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన** **తేది: 08.01.2019**
సూపరింటెండింగ్ ఇంజినీర్, పంచాయతీరాజ్ సర్కిల్, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో జిల్లా కలెక్టర్ వారి నిధులతో మంజూరు కాబడిన 4 పనులకు అంచనా విలువ రూ. 299.00 లక్షలకు ఆన్‌లైన్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. ఇ-ప్లాట్‌ఫాంలో టెండర్ డాక్యుమెంట్ల లభ్యత తేది: 17.01.2019 నుండి టెండర్లు స్వీకరణ తేది: 17.01.2019 నుండి 31.01.2019 మ. 3.00 గం. వరకు. టెండర్లు సమర్పణ ముగింపు తేది: 31.01.2019 సా. 5.00 గం.కు, సాంకేతిక బిడ్ తేది: 01.02.2019 ఉ.11.00 గం. & ఆర్థిక బిడ్ తేది: 04.02.2019 ఉ.11.00గం. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ **www.apeprocurement.gov.in** నుండి పొందవచ్చును.
సం/- పర్యవేక్షక ఇంజినీరు, పంచాయతీరాజ్ సర్కిల్, ఏలూరు
DIPR RO.No. 3879/CL/Advt/1/1/2018-19, Dt. 11.01.2019





కృష్ణానదిపై ఐకానిక్ వంతెనకు శంకుస్థాపన తర్వాత చంద్రబాబు, మంత్రులు, అధికారులు, వంతెన నమూనాను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి

తస్మాత్ జాగ్రత్త..!?

- శాంతిని కబలించే శక్తులున్నాయ్.. వాటి ఉచ్చులో పడకండి
- గిట్టనివారు అసూయ పడేలా రాష్ట్రాభివృద్ధి తథ్యం: సీఎం
- ఐకానిక్ బ్రిడ్జ్, నీటి శుద్ధి ప్లాంట్‌కు శంకుస్థాపన
- వంతెనకు కూచిపూడి సొబగు

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ప్రశాంతతకు మారుపేరైన కృష్ణాజిల్లాలో అవాస్తవాలు ప్రచారం చేస్తూ అశాంతిని రెచ్చగొట్టేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని, వాటి ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. సమాజంలోని వివిధ వర్గాల సంక్షేమం కోసం భారీగా పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రం దేశంలో మరొకటి లేదని అన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు మరెక్కడైనా ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. 'మిగులు నిధులతో ఏర్పడిన తెలంగాణలో కూడా అమలవ్వని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో పలు పథకాలు, పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, నదుల అనుసంధానం జరుగుతోంది. పింఛన్లు ఎన్నో రెట్లు పెంచాం' అని సీఎం చెప్పారు. రాజధానిలోని ఉద్దండరాయునిపాలెం, కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలోని పవిత్ర సంగమం ప్రదేశాన్ని కలుపుతూ నిర్మించే ఐకానిక్ వంతెనకు ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం శంకుస్థాపన చేశారు. అమరావతి వాసులకు సురక్షితమైన మంచినీటిని అందించేందుకు నీటిశుద్ధి కేంద్రం నిర్మాణానికి కూడా ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. భవిష్యత్‌లో ఇలాంటి ఐకానిక్ వంతెనలు మరో 3, ఇన్నర్, ఔటర్ రింగ్‌రోడ్లు ఈ రెండు జిల్లాలను ప్రగతి పథంలో పరుగులు పెట్టిస్తాయన్నారు. ఆ వివరాలు...

ప్రగతిపథంలో కృష్ణా

'కృష్ణా-గోదావరి నదుల అనుసంధానానికి వేదికగా మారిన పవిత్ర సంగమ ప్రదేశంలోనే ఐకానిక్ వంతెనకు శంకుస్థాపన చేయడం ద్వారా మరో చరిత్రకు శ్రీకారం చుట్టాం. కృష్ణా-గుంటూరు జిల్లాలను మరింత దగ్గర చేయడమే కాకుండా రాష్ట్రంతో పాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల్లోని పలు ప్రదేశాలను అమరావతికి చేరువ చేయనున్న ఈ భారీ సేతువు చరిత్రాత్మకమైనది. అమరావతి ఆవిర్భావానంతరం గుంటూరు జిల్లాలోనే అత్యధిక అభివృద్ధి జరుగుతోందన్న అభిప్రాయం ఉంది. ఈ వంతెన ఆ లోటును తొలగించి కృష్ణా జిల్లా కూడా ప్రగతి పథంలో పరుగులు తీసేలా చేయనుంది.'

తాజ్ మహల్‌లా అసెంబ్లీ భవనం: 'అమరావతిలో నిర్మిస్తున్న అసెంబ్లీ భవనం దేశంలో తాజ్‌మహల్ తర్వాత అంతటి అద్భుత కట్టంగా నిలవనుంది. స్థూపాకారంలో నిర్మిస్తున్న హైకోర్టు, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన సచివాలయం టవర్లు, ఈ ఐకానిక్ వంతెన చరిత్రలో నిలిచిపోతాయి. ఇంకా పలు ఐకానిక్ వంతెనలు, నిర్మాణాలతో ప్రపంచంలోని ఐదు ఉత్తమ నగరాల్లో ఒకటిగా నిలిచే అమరావతిని చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచీ సందర్శకులు రావడం ఖాయం. కూచిపూడి నృత్యం కృష్ణా జిల్లాలోనే పుట్టినందున, ఐకానిక్ వంతెనకు 'కూచిపూడి ఐకానిక్ వంతెన'గా పేరు పెడుతున్నాం. గతంలో హైదరాబాద్‌లోని సైబర్ టవర్‌ను 14 నెలల్లోనే కట్టాం. అప్పటితో పోల్చితే ఎంతో అధునాతనమైన టెక్నాలజీ నేడు అందుబాటులో ఉంది. కాబట్టి ఐకానిక్ వంతెనను 15 నెలల్లో, నీటి శుద్ధి ప్లాంట్‌ను 12 నెలల్లోనే పూర్తి చేయాలి' అని కాంట్రాక్ట్ కంపెనీలకు సూచించారు.

విమర్శకులు అసూయపడేలా

'అమరావతి నిర్మాణానికి సంకల్పించినప్పుడు అవసరమైన నిధులు, భూములు ప్రభుత్వం వద్ద లేవు. నేను ఒక్క పిలుపివ్వగానే రైతులు 34 వేల ఎకరాలకుపైగా భూమిని ల్యాండ్‌పూలింగ్‌లో ఇచ్చారు. అదే స్ఫూర్తితో ముందుకు కదులుతూ ప్రస్తుతం రూ.40 వేల కోట్ల విలువైన పనులు రాజధానిలో చురుగ్గా జరుగుతున్నాయి. తక్కువ కాలంలోనే విమర్శకులు అసూయ పడేలా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడం తథ్యం. గుంటూరు, అమరావతి, విజయవాడ, ఇబ్రహీంపట్నం, గన్నవరం.. అన్నీ కలిసిపోయి ఒక అత్యద్భుతమైన మహా నగరంగా రూపొందుతుంది' అని సీఎం అన్నారు.

వెంకన్న, కూచిపూడి మన భాగ్యం..!

'కూచిపూడి నృత్యంతోపాటు ప్రపంచంలోని హిందువులందరూ కొలిచే శ్రీ వేంకటేశ్వరస్వామి మన రాష్ట్రంలోనే ఉండటం మనందరి అదృష్టం. కూచిపూడి గ్రామాన్ని ఇప్పటికే అభివృద్ధి పరచాము. మన వారసత్వ సంపదైన ఈ నృత్యాన్ని కులమతాలకు అతీతంగా అందరూ సాధన చేయాలి. అమరావతిలో శ్రీ వేంకటేశ్వరుడికి అద్భుతమైన కోవెలను తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మిస్తోంది. ఇదే తరహాలో రాజధానిలో బ్రహ్మాండమైన మసీదు, చర్చ్‌లను కూడా కట్టబోతున్నాం. సమర్థుడైన నాయకుడుంటేనే ఆశించిన అభివృద్ధి సాధ్యం. దివంగత ఎన్టీఆర్ రూపంలో రాష్ట్రానికి అద్భుత నేత లభించారు. వివేకానందుడు- ఎన్టీఆర్‌ల స్ఫూర్తితో రాష్ట్ర ప్రజలందరూ ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవంతో కలసికట్టుగా కదిలితే ప్రపంచానికే ఆంధ్రప్రదేశ్ చుక్కాని అవుతుంది. విజ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థకు కేంద్రం (నాలెడ్జ్ డ్రివెన్ ఎకానమీ హబ్)గా అమరావతిని మారుస్తాం' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

బినామీలకు 'లాగిన్' చెక్

- ప్రతి 20 నిమిషాలకు వేలి ముద్ర
- రేషన్ అక్రమాల కట్టడికి నిర్ణయం

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎంత ఆధునిక టెక్నాలజీ అమల్లోకి తెచ్చినా రేషన్ డీలర్లలో కొందరు అందులోని చిన్నపాటి లోపాలను తమకు అనుకూలంగా మలుచుకుని అక్రమాలకు పాల్పడుతున్నారు. డీలర్ల తీరును గుర్తించిన పౌరసరఫరాల శాఖ మరింత కట్టుదిట్టమైన విధానాలు తెస్తోంది. మొన్నటివరకూ రోజుకు ఒకసారి లేదా అవసరాన్ని బట్టి రెండుసార్లు లాగిన్ అయితే సరిపోయేది. దీంతో బినామీ డీలర్లతో రోజుకోసారి వేలిముద్ర వేయించుకుని అక్రమార్కులు జేబులు నింపుకొన్నారు. దీనిని గురించిన అధికారులు ఆ అవకాశం కూడా ఇవ్వకూడదనే ఉద్దేశంతో ప్రతి ఇరవై నిముషాలకోసారి ఈ-పోస్ యంత్రం ఆటోమేటిక్‌గా లాగాఫ్ అయ్యేలా కొత్త వెర్షన్ ప్రవేశపెట్టారు.

ఇదీ బినామీలు లెక్క!

రాష్ట్రంలో 29 వేల రేషన్ షాపులు ఉన్నాయి. అందులో సుమారు 4 వేల మంది.. బినామీ డీలర్లను అడ్డుపెట్టుకుని వ్యాపారం చేసుకుంటున్నారని గతంలో పౌరసరఫరాల శాఖ గుర్తించింది. ఆగస్టులో పౌరసరఫరాల శాఖ అందించిన వివరాల ప్రకారం జిల్లాల వారీగా... అనంతపురంలో 630, చిత్తూరులో 295, తూర్పుగోదావరిలో 88, గుంటూరులో 298, కృష్ణాలో 494, కర్నూలులో 405, నెల్లూరులో 273, ప్రకాశంలో 239, శ్రీకాకుళంలో 309, విశాఖపట్నంలో 268, విజయనగరంలో 246, పశ్చిమగోదావరిలో 326 షాపులు బినామీల పేర్లతో ఇతరులు నడుపుతున్నట్లు అంచనా వేశారు.

డీలర్ల కమీషన్ పెంపు

అమరావతి/చిలకలూరిపేట, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం రేషన్ డీలర్లపై వరాల జల్లు కురిపించింది. అటు కమీషన్ పెంపుతో పాటు, మంచి పనితీరు కనబరిచిన డీలర్లకు ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు శనివారం ప్రకటించారు. బియ్యంపై కమీషన్‌ను క్వింటాలుకు రూ.70 చేశారు. గౌరవ వేతనం కోసం కొంత కాలంగా డీలర్లు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కమీషన్‌ను రూ.100కు పెంచారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 29వేల మంది డీలర్లలో సుమారు 4వేల మంది 85శాతం సంతృప్తి స్థాయిని దాటారు. వీరందరికీ వచ్చేనెల నుంచి రూ.2వేలు ప్రోత్సాహకంగా ఇవ్వనున్నారు.

జాతీయ పార్టీగా రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రంట్

తిరుపతి, జనవరి 12: దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోని బ్రాహ్మణ సంఘాలను ఏకతాటి పైకి తెచ్చి బ్రాహ్మణులకు భరోసా, రక్షణ కల్పించడంతో పాటు వారి హక్కుల కోసం పోరాడేందుకు రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రంట్‌ను జాతీయ పార్టీగా ఏర్పాటు చేసినట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు కాశీభట్ల సత్యసాయినాథ శర్మ తెలిపారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు తదితర 12 డిమాండ్లతో ఫిబ్రవరి 6న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్మ నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

ఏపీలో మాదిగల అణచివేతకు కుట్ర: మంద కృష్ణ

ఒంగోలు, జనవరి 12: ఏపీలో మాదిగలను అణచివేసేందుకు కుట్ర జరుగుతున్నదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. ఏపీలో మాదిగలు తక్కువగా ఉన్నారంటూ కొందరు దుష్ప్రచారం చేస్తూ వర్గీకరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో శనివారం కృష్ణమాదిగ విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్రం ఉమ్మడిగా ఉన్న సమయంలో వర్గీకరణకు అనుకూలంగా లేఖలు ఇచ్చిన అన్ని రాజకీయ పార్టీలు ఇప్పుడు మాట మార్చాయన్నారు. ద్వంద్వవైఖరి అనుసరిస్తున్నాయన్నారు. తెలంగాణలో వర్గీకరణకు అనుకూలంగా, ఏపీలో వ్యతిరేకంగా వ్యవహ రిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో మాదిగ జాతి సత్తా చూపేందుకు వచ్చేనెల 19న అమరావతిలో పది లక్షల మంది మాదిగలతో విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, ఒంగోలు
ప్రకాశం జిల్లా భూసేకరణ ప్రకటన
ఫారం నెం. - VII

No. RC. B/74/2018 ది. 13-12-2018

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 25, సబ్‌రూల్ (1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా భూములను ప్రజాహిత ఉపయోగార్థం అనగా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ క్రింద 20 యల్ మైనర్‌లో 14యల్ మేజర్ ఇన్ బ్లాక్ కాలువ నిర్మాణంలోని భాగముగా మార్కాపురం మండలము శివరాంపురం గ్రామములోని కాలువ పోవుచున్నందున శ్రీయుత స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్, ఒంగోలు వారు భావించినందున, 2013 సంవత్సరం 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట శ్రీయుత స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు, ఒంగోలు వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజా ప్రయోజనముల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

శ్రీయుత స్పెషల్ డిప్యూటి కలెక్టరు (భూసేకరణ) ఆర్ అండ్ ఆర్ యూనిట్, మార్కాపురం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించిన ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా భూములు మరియు సుమారుగా వాటి విస్తీర్ణములను ప్రజా ప్రయోజనమునకై అనగా పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు క్రింద 11ఆర్ మైనర్‌లో 14యల్ మేజర్ ఇన్ బ్లాక్ కాలువ నిర్మాణము కొరకు భూమి అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

జిల్లా : ప్రకాశం మండలం : మార్కాపురం గ్రామము : శివరాంపురం

క్రమ సంఖ్య	సర్వే నెం.	పూర్తి విస్తీర్ణం య.సెం.	తరగతి/ భూస్థితి	భూసేకరణ క్రింద విస్తీర్ణం	సంబంధిత ఆసామి పేరు (పట్టాదారు) మరియు చిరునామా	సంబంధిత ఆసామి పేరు (అనుభవదారు) మరియు చిరునామా	సరిహద్దులు ఉ	ద	తూ	ప	చెట్లు మరియు కట్టడముల వివరాలు
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1.	41/5	2.84	సర్కారు పుంజ	0.06	శింగారెడ్డి అక్కమ్మ భర్త వీరారెడ్డి	శింగారెడ్డి వీరయ్య తండ్రి లక్ష్మయ్య	43	V.No. 88	42	41/4	వరిగ
2.	42/2	2.05	సర్కారు పుంజ	0.32	శింగారెడ్డి వీరయ్య తండ్రి లక్ష్మయ్య	శింగారెడ్డి వీరయ్య తండ్రి లక్ష్మయ్య	42/1	V.No. 88	42/3	41	వరిగ
3.	42/3	2.18	సర్కారు పుంజ	0.17	శింగారెడ్డి వీరయ్య తండ్రి లక్ష్మయ్య	శింగారెడ్డి వీరయ్య తండ్రి లక్ష్మయ్య	42/1	V.No. 88	42/4	42/2	వరిగ
	మొత్తం విస్తీర్ణము			0.55							

ఈ ప్రతిపాదిత భూసేకరణలో ఆర్ అండ్ ఆర్ సర్వే, సంబంధిత గ్రామములో ఇంటింటికి వెళ్ళి సర్వే చేయడం జరిగినది. నూతన భూసేకరణ మరియు పునరావాస పునఃస్థాపన, న్యాయమైన పారదర్శక నష్టపరిహారము పొందే హక్కు చట్టము-2013 ప్రకారము అర్హులైన నిర్వాసిత కుటుంబములు గాని ప్రభావిత కుటుంబములు కానీ లేవు.

ఈ భూముల ప్లాను శ్రీయుత ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), ఆర్ అండ్ ఆర్ విభాగము, మార్కాపురం వారి కార్యాలయంలో ఉంచడమైనది. దానికి ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైన తనిఖీ చేసుకోవచ్చును. ఈ భూసేకరణవలన నిర్వాసితులయినవారు ఎవ్వరును లేదు.

సం/- బి. హేమసుందర వెంకటరావు, M.A., M.L.,
స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, ఒంగోలు

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
www.scr.indianrailways.gov.in
టెండరు ప్రకటన నం.01-PCMD-2019, తేది:12.01.2019

భారత రాష్ట్రపతి తరఫున ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు 28.01.2019న 11.00 గం. వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా దిగువ పనుల కొరకు బహిరంగ టెండర్లు కోరుతున్నారు.

పని పేరు: PAN ఇండియా ప్రయోజనం కొరకు భారత రైల్వే అంతటా వర్తించే మెడికల్ శాఖ కోసం మొబైల్ యాప్ రూపకల్పన. **సుమారు విలువ:** రూ.87,66,000; **బయానా:** రూ. 1,75,300; **టెండరు ఫారం ధర :** రూ. 5,000/-.

తదుపరి వివరాలకు వెబ్‌సైట్ : www.ireps.gov.in దర్శించండి.
ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్/ సికింద్రాబాద్.

టెండరు ప్రకటన PUB/0022/19

భారత రాష్ట్రపతి తరఫున సిగ్నల్ & టెలికాం (ప్రాజెక్ట్స్), దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు బహిరంగ టెండరు / సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో దిగువ పనుల కొరకు ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.సం.:1: టెండరు నం:టెండరు నం:B-SG-P-T-8-15EI-2018-19, తేది:11.01.19; పని పేరు: దక్షిణ మధ్య రైల్వేలోని గుంతకల్ డివిజన్‌లో గుత్తి-పుల్లంపేట సెక్షన్ మధ్య RJP, NRE, BKPT, KPU, YGD, YA, MOO, RLL, PLU, JKO, KDP, VRN, TU, KMQA, RLO, 15 స్టేషన్ల వద్ద RDSO మార్గదర్శక సూత్రాల ప్రకారం వార్డ్‌స్టాండ్‌బై నుండి హాట్ స్టాండ్‌బై కన్ఫిగరేషన్ వరకు ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టం మార్పు చేయుట. (ఫేజ్-III). **టెండరు విలువ (రూ.) :** 59366384/-; **బయానా (రూ.):** 446800/-; ఒక్కొక్క **టెండరు బుక్‌లెట్ ధర:**రూ. 10,000/-; **పూర్తి చేయు కాలం:** పన్నెండు(12) నెలలు; **ముగింపు తేది & సమయం:** 11.02.2019 15.00 గం.లకు.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలకు వెబ్‌సైట్ : https://ireps.gov.in కు లాగిన్ అవండి.
2. బయానా మరియు టెండరు డాక్యుమెంట్ ధరను IREPSలో ఆన్‌లైన్‌లో లభించే నెట్‌బ్యాంకింగ్ / పేమెంట్ గేట్‌వే సదుపాయాల ద్వారా మాత్రమే చెల్లించాలి.
3. టెండరుదారులు తమ ఆఫర్లను టెండరు దాఖలు సమయం / బిడ్డింగ్ వ్యవధిలోగా ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను. ఇది టెండరు ముగింపుకు పదిహేను రోజులు ముందుగా ఉంటుంది. టెండరు డాక్యుమెంట్‌లో అదే తెలుపబడింది.
4. టెండరుదారులు టెండరు దాఖలు ప్రారంభ తేది / బిడ్డింగ్ వ్యవధి వరకు ఏదేని సవరణ (ఆన్‌లైన్ జారీ చేయబడినది మాత్రమే) కోసం చూడవలెను.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్), విజయవాడ
A0025

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

UNIVERSITY GRANTS COMMISSION
(Ministry of Human Resource Development)
Govt. of India
South Eastern Regional Office, APSFC Bldg. Abids, Chirag Ali Lane, Hyderbad-500001.
Ph:040-23204735, 23200208, Fax:040-23204734, mail : srinivasugc@gmail.com/ ugcsero@gmail.com

CAUTION NOTICE TO PUBLIC

General Public is hereby informed that the University Grants Commission has seven Regional Offices operating in (1) Hyderabad named as South Eastern Regional Office (2) Pune named as Western Regional Office (3) Bhopal named as Central Regional Office (4) Guwahati named as North Eastern Regional Office (5) Kolkata named as Eastern Regional Office (6) Bengaluru named as South Western Regional Office (7) Ghaziabad named as Northern Regional College Bureau.

The South Eastern Regional Office (SERO) is located only in Hyderabad (Address: 5-9-194, Chirag Ali Lane, IV Floor of APSFC Building, Hyderbad - 500001) catering to the Colleges located in the States of Andhra Pradesh, Telangana, Tamil Nadu, Pondicherry and Andaman & Nicobar Islands. There is no other Branch/ Regional/ Divisional Office in Operation in any parts of the States.

This notice is issued to the public as many complaints have been received in this office regarding operation of parallel office of SERO-UGC, Hyderabad in the name of CRAI - Sub Regional Office of SERO UGC, Hyderabad in Madurai, Salem, Tiruchirapalli by issuing appointment orders with forged signatures and using the official address of UGC-SERO, Hyderabad for which huge money has been collected by the persons running these fake offices. Public are hereby informed that operation of such offices/ activities and the jobs offered are fake and illegal.

The public is hereby warned to be careful and not to approach such fake offices in seeking Job appointments since the appointments for the UGC are made through advertisements and through Staff Selection Commission or other process of Government only as per norms.

Further, public having any confusion or wish to seek clarification may send email to ugcsero@gmail.com or call at **040-23204735/ 23200208**. Public is also requested to inform this office, such operation of fake offices in other parts of the state if any.

Sd/- Joint Secretary
UGC-SERO-Hyderabad

Public Notice

Claims settlement process for Andhra Pradesh cyclone victims

Future Generali India Life Insurance has set up a helpdesk to expedite the claim settlement process for Cyclone Victims from the state of Andhra Pradesh. Claimant(s) (Nominee/Legal Heir/Appointee) can use any of the following touch points for intimating a claim:

1. Visit your nearest Future Generali India Life Insurance Branch (Addresses mentioned below)
2. Call us on our toll-free customer service helpline no: 1800 102 2355
3. Send us an email at care@futuregenerali.in / claims.support@futuregenerali.in with the following subject line: Andhra Pradesh Cyclone Claim for Policy No. (123456789)
4. Intimate a claim using the company website: https://life.futuregenerali.in/claims/make-a-claim
5. Visit the nearest Appointed Nodal Officer for the region. Please refer to the Nodal Officer's details mentioned below:

Nodal Officer - Andhra Pradesh
Name: Vijay Kumar Moturi
Email: vijaykumar.moturi@futuregenerali.in
Mobile: 7799222888
Landline: 040-66038600/667
Address: Future Generali India Life Insurance Co. Ltd. 1st Floor, 7-1-21A, Opp. Lifestlye Bldg., Beside Vinn Hospital APDL Estates, Begumpet, Hyderabad – 500016

Location	Branch Office Address	Contact Person	Contact Number
Vijayawada	Future Generali India Life Insurance Company Limited CVR Chambers, 40-2-5, 4th Floor, Near Kalaniketan, Bunder Road, Vijayawada – 520010	Karuparthi Purnachandra Rao	9866473688
Rajahmundry	Future Generali India Life Insurance Company Limited 1st Floor Door No. 6-8-10/2 Niramarti Vari Street, T Nagar, Opp. Blue Dart Courier Office, Rajahmundry 533101	Balakrishna Tadi	9951807555
Visakhapatnam	Future Generali India Life Insurance Company Limited 1st floor, Flat no 202, Waltair Heights, Balaji Nagar, Siripuram, Vizag 530003	Durga Prasad P.	8019527821
Guntur	Future Generali India Life Insurance Company Limited 3rd Floor, 4-10-2, Naidupeta 3rd Lane, Koritepadu Main Road, Guntur – 522003	Chaitanya Kishore Parise	9849432182
Hyderabad	Future Generali India Life Insurance Company Limited 1st Floor, 7-1-21A, Opp. Lifestyle Bldg., Beside Vinn Hospital APDL Estates, Begumpet, Hyderabad - 500016	Vijay Kumar Moturi	7799222888

FUTURE GENERALI
TOTAL INSURANCE SOLUTIONS

Future Group's, Generali Group's and IITL Group's liability is restricted to the extent of their shareholding in Future Generali India Life Insurance Company Limited. Future Generali India Life Insurance Company Limited (IRDAI Regn. No.: 133) (CIN:U66010MH2006PLC165288). Regd. Office & Corporate Office address: Indiabulls Finance Centre, Tower 3, 6th Floor, Senapati Bapat Marg, Elphinstone Road (West), Mumbai - 400013. Fax: 022-4097 6600, Email: care@futuregenerali.in | Call us at 1800 102 2355 | Website: life.futuregenerali.in | ARN: ADVT/Comp/2018-19/Jan/285

BEWARE OF SPURIOUS / FRAUD PHONE CALLS! IRDAI is not involved in activities like selling insurance policies, announcing bonus or investment of premiums. Public receiving such phone calls are requested to lodge a police complaint.

TIRUPATI SMART CITY CORPORATION LIMITED
C/o Tirupati Municipal Corporation
13-29-M9-1-00, Tilak Road, East Tirupati, Pin Code - 517501
Chittoor District, Andhra Pradesh, India
Email : tsccltirupati@gmail.com

TENDER NOTICE DATED : JANUARY 11th, 2019

IFB No.	Name of the Work	IBM Value
62(02nd Call)/ 18-19/Smart City/TO, Dated January 11th, 2019	Tender for Remodeling of existing sewer network and laying of new sewer network and HSC's for the entire ABD area including Operation & Maintenance for 7 Years including Defect Liability Period [DLP] of 2 years under Smart City Mission.	Rs. 37,50,21,017/-
13(03rd Call)/ TSCCL/ Projects/ TO/2018-19, Dated : January 11th, 2019	Request for Proposal for "Engagement of Agency for Installation, Operation and Maintenance of Public Bike Sharing System university campuses and recreational areas" under implementation of the Smart City Mission in Tirupati"	

Tirupati Smart City Corporation Limited hereby issued this notice for the attention of all potential bidders for the above said RFPs and for other particulars please contact Municipal Engineer during office working hours and detailed Corrigendum can be downloaded from the e-procurement market place at **https://tender.apeprocurement.gov.in**

Sd/- V. VIJAY RAMA RAJU, Managing Director, Tirupati Smart City Corporation Limited, Tirupati

జన్మభూమికి జయం



ఇది రాష్ట్ర ప్రజల విజయం.. 61 శాతం మంది సంతృప్తి.. ఎన్నికల ముందు జరిపినా ఆదరించి ఆశీర్వదించారు

- నేనే తప్పు చేయనందునే చిన్న అపశ్రుతీ జరగలేదు
- సీఎస్ నుంచి ఉద్యోగిదాకా అందరూ పరిశ్రమించారు
- సభల్లో 5.65 లక్షల అర్జీలు
- 21 నుంచి జిల్లా అభివృద్ధి ప్రణాళికలు: ముఖ్యమంత్రి

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): జన్మభూమిని ప్రజలు ఆదరించి విజయవంతం చేశారని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది జన్మభూమిపై ప్రజా విజయమని గర్వంగా చెబుతున్నానన్నారు. "ఎన్నికల ముందు రాజకీయంగా ఎవరూ చేయని సాహసం చేసినా ప్రజలు ఆదరించారు. ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల్లో ఉన్న సంతృప్తికి నిదర్శనమే ఈ విజయం" అని వ్యాఖ్యానించారు. శనివారం ఉండవల్లిలోని ప్రజావేదికలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జన్మభూమి నిర్వహణ, ప్రజల నుంచి వచ్చిన వినతులు, వాటి పరిష్కారంతోపాటు భవిష్యత్ కార్యాచరణ గురించి చంద్రబాబు అనేక అంశాలు వెల్లడించారు. నాలుగున్నరేళ్లలో అనితర సాధ్యమైన సంక్షేమం, అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి తీసుకొచ్చానని, సంపదను సృష్టించి తిరిగి ప్రజలకు దాన్ని చేరవేశానని చెప్పారు. కొందరు ఉద్దేశ్యపూర్వకంగా జన్మభూమి లో గొడవలు చేద్దామనుకున్నా.. ప్రజలు అవకాశం కల్పించలేదన్నారు. ఈ విజయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి వీఆర్‌వో వరకు లక్షలాది మంది అధికారుల కష్టం ఉందని అభినందనలు తెలిపారు. వయాడక్ట్ అనే భావన అన్ని స్థాయుల్లో అమలు చేయడానికి జన్మభూమి స్ఫూర్తినిచ్చిందని వివరించారు. ఆయా అంశాలపై ముఖ్యమంత్రి ఏమన్నారంటే..

5.68 లక్షల వినతులు..

జన్మభూమి సందర్భంగా ప్రజల నుంచి 5,68,616 వినతులు వచ్చాయి. ఇందులో 33,888 పరిష్కరించాం. 3,69,708 వినతులను పరిశీలన చేస్తున్నాం. 1.16 లక్షల వినతులను ఇంకా పరిశీలన చేయాలి. అయితే, 48,457 వినతులను తిరస్కరించాం. ఎందుకు తిరస్కరించాల్సి వచ్చిందో లేఖలద్వారా దరఖాస్తుదారులకు వివరిస్తాం. ఒక వేళ ప్రభుత్వం చెప్పిన కారణం సరైనది కాదని వారు తిరిగి వివరాలు ఇస్తే తిరిగి ఆ వినతులను పరిశీలన చేస్తాం.

పవిత్ర కార్యంలా..

"10 రోజుల పాటు జన్మభూమి ప్రజల భాగస్వామ్యంతో ఓ పవిత్రకార్యంలా సాగింది. 12,986 గ్రామాలు, 3476 వార్డుల్లో గ్రామసభలు జరిగాయి. మొత్తంగా గ్రామసభల నిర్వహణ, ఇతర కార్యక్రమాల నిర్వహణ పేరిట 1.70 లక్షల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో దాదాపు 70 లక్షల మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆరోగ్య శిబిరాల్లో 12.26 లక్షల మందికి వైద్యచికిత్స అందించారు. పశువైద్య శిబిరాల నిర్వహణ ద్వారా 20 లక్షల పాడి పశువులకు వైద్యం అందించారు.

విద్యార్థుల పాత్ర భేష్..

జన్మభూమిలో విద్యార్థులు, వారి అధ్యాపకులు చాలా మంది పాత్ర పోషించారు. మొత్తం 8.50 లక్షల మంది పాల్గొన్నారు. ఇదొక చరిత్ర. గ్రామీణ ప్రాంతాలపై వారు పట్టుసాధించి పల్లెల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశారు.

మూడంచెల ప్రణాళికలు

గ్రామాలు, వార్డులు, జిల్లాలు, అంతిమంగా రాష్ట్రాభివృద్ధికి 2019-2024లో అమలుకు మూడంచెల ప్రణాళికలు తయారు చేశారు. గ్రామదర్శినిలో వీటన్నింటినిపై చర్చించారు. ఈనెల 11న ఒకే రోజున 16,382 గ్రామ, వార్డు అభివృద్ధి ప్రణాళికలను ఆమోదించారు. ఇవన్నీ ఆర్‌టీజీ వెబ్‌సైట్‌లో పొందుపరిచాం. 2019-2024 కాలంలో జిల్లాల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను రూపొందిస్తున్నాం. ఈ నెల 21 తర్వాత జిల్లాల వారీ గా విడుదల చేస్తాం. ఫిబ్రవరిలో రాష్ట్ర అభివృద్ధిపై విజన్ విడుదల చేస్తాం.

డిజిటల్ రికార్డులు..

గ్రామాల్లో ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాల వివరాలను డిజిటల్ రికార్డుల రూపంలో ప్రదర్శించాం. ఇంటివారీగా ప్రభుత్వం ఎవరెవరికో సం ఏం చేసింది? ఏ పథకం కింద ఎంత మంది లబ్ధిపొందారు? ఎవరెవరికి ఫించన్ వస్తోందన్న వివరాలను ప్రజల సమక్షంలోనే ఉంచడం ద్వారా అభివృద్ధి వివరాలను ప్రజలకు అందించాం.

'సంతృప్తి'గా ఉంది..

జన్మభూమి నిర్వహణపై ప్రజల సంతృప్తి ఎలా ఉంది? వారి అభిప్రాయాలు ఏమిటన్నదానిపై సమాచారం సేకరించాం. 77.97 శాతం మంది జన్మభూమి కార్యక్రమం బాగుందని చెప్పారు. 22.03 శాతం బాగోలేదని తమ అభిప్రాయాలు వెల్లడించారు. గ్రామ ప్రణాళికల రూపకల్పన, అమలు పై 71.22 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయగా, 22.13 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు, ఇది గొప్ప విషయం. ఇళ్లు, పింఛన్, గ్యాస్, బీమా వంటి సంక్షేమ పథకాల్లో నూటికి నూరు శాతం అర్హులైన వారికి మేలు చేస్తాం. సంతృప్తి స్థాయి తీసుకురావడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాం. ఇప్పటికే 9 స్కీముల్లో 100% ఫలితం సాధించాం.

సంతృప్త స్థాయికి వెళ్తాం

జన్మభూమి కార్యక్రమంపై వార్తాపత్రికలు, న్యూస్ చానెళ్లతోపాటు సామాజిక మాధ్యమాల్లోనూ అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తాయి. 80 శాతం సానుకూల వార్తలు వచ్చాయి. 20 శాతం వ్యతిరేక వార్తలు వచ్చాయి. కావాలని వ్యతిరేకంగా రాస్తే అది వారి విజ్ఞతకే వదిలివేస్తున్నాం.జన్మభూమిలో పాల్గొన్న వారిలో 17,800 మంది వీడియోలను అప్‌లోడ్ చేశారు. ఫేస్‌బుక్‌లో 3,994, ట్విటర్‌లో 3,744, ఇన్‌స్టాగ్రామ్‌లో 192 పోస్టింగ్స్ పెట్టగా, లక్షలాదిమంది వాటిని వీక్షించారు.

ఇంటింటికీ స్మార్ట్ ఫోన్


పేదలకు ఇస్తున్న పింఛన్‌ను రూ. 1000 నుంచి రూ. 2000కు పెంచాం. దివ్యాంగులకు పెంచాం. రెండు చేతులూ లేని దివ్యాంగులకు నెలకు రూ. 10వేల పింఛను ఇవ్వాలని వినతులు వచ్చాయి. ఈ వినతులను పరిశీలిస్తాను. ప్రతి ఒక్కరికీ ప్రతి సందర్భంలో అండగా నిలిచాను. మెరుగైన సంక్షేమం కోసం, పేదల ఆదాయం పెంచేందుకు ఇంకా మేలు చేస్తాం. ప్రతి ఇంటికీ స్మార్ట్‌ఫోన్ ఇవ్వబోతున్నాం. ఇప్పటికే వృత్తిదారులకు పనిముట్లు అందించాం. ప్రజల వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాను. పింఛన్ పెంచడం వల్ల వృద్ధుల ఆత్మగౌరవం పెరిగింది. నేను ఎవరో కొద్ది మంది కోటీశ్వరుల కోసం పనిచేయడం లేదు. పేదల మేలుకోరి వారి సంక్షేమం కోసమే పనిచేస్తున్నాను. విభజన అనంతరం రాష్ట్రాన్ని గాడిలోపెట్టాను. సంక్షేమంతోపాటు అభివృద్ధి, ఆర్థికాభివృద్ధిని తీసుకొచ్చాను. సంపదను సృష్టించడమే కాదు.. దాన్ని తిరిగి సంక్షేమ పథకాల ద్వారా ప్రజల వద్దకే చేరుస్తున్నాను.

కొలకలూరికి సన్మానం

"రాష్ట్రంలోని దళితులకు గౌరవప్రదమైన జీవితాన్ని ఆనాడు ఎన్టీఆర్, నేడు మా ప్రభుత్వం కల్పిస్తోంది. మాదిగ, మాలల అభివృద్ధికి సమాన ప్రాతిపదికన చర్యలు తీసుకున్నాం. ఈ పార్టీని, ప్రభుత్వాన్ని మళ్లీ గట్టెక్కించే బాధ్యత దళితులదే" అని సీఎం చంద్రబాబు అన్నారు. శనివారం రాత్రి ఉండవల్లిలోని ప్రజావేదికలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కొలకలూరి ఇనాక్‌ను సీఎం ఘనంగా సత్కరించారు. ఏపీ సాహిత్య అకాడమీ అధ్యక్షుడిగా నియమిస్తూ ఇనాక్‌కు పత్రాలను అందజేశారు.

భయపడే ఖర్మ పట్టలేదు

తమకు భయపడే పింఛను రూ.రెండు వేలు చేశారంటూ వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. జగన్ నవరత్నాలను కాపీ కొట్టాల్సిన అవసరం తమకు లేదన్నారు. "మాకు అంత ఖర్మ పట్టలేదు. వైఎస్ అధికారంలో ఉండగా పింఛను రూ.200 ఇచ్చారు. అది కూడా పదేళ్లు అదే మొత్తం ఇచ్చారు. మేం 2 వేలకు పెంచాం. రుణ మాఫీ సాధ్యం కాదన్నారు. చేసి చూపించాం. డ్వాక్రా సంఘాలకు పసుపు కుంకుమ కింద డబ్బులు ఇచ్చాం' అని వివరించారు. విపక్ష నేత జగన్ రూ.లక్ష కోట్లు దోచుకోవడమే కాకుండా ఐఏఎస్ అధికారులు, పారిశ్రామికవేత్తలను తన కేసుల్లో జైళ్లపాలు చేశారని, రాష్ట్రంపై అవినీతి మరక వేశారని మండిపడ్డారు. ఆ మరక చెరిపి ఒకేరోజు రాష్ట్రానికి రూ.లక్ష కోట్లు పెట్టుబడులు తెచ్చిన ఘనత తమకు దక్కిందని, అదానీ సంస్థ రూ.70 వేల కోట్లు, పేపర్ మిల్లు నిర్మాణానికి ఇండోనేషియా కంపెనీ రూ.24 వేల కోట్లు పెట్టడానికి ముందుకు వచ్చాయన్నారు. "వైసీపీ నేతల్లో నిస్పృహ పెరిగిపోయి జన్మభూమి సభల్లోగొడవలకు దిగారు. మీరు రోడ్డు మీదకు వస్తే మేం గట్టిగా ఉంటాం. ప్రజలు మిమ్మల్ని ఛీ కొట్టే పరిస్థితి వస్తుంది. మళ్లీ టీడీపీని ఎందుకు గెలిపించాలో గొంతెత్తి మేం చెప్పగలం. అగమ్యగోచరంగా ఉన్న రాష్ట్ర పరిస్థితిని మార్చి జాతీయ రహదారి పైకి తెచ్చాం. ఇప్పుడు ఎంత వేగంగానైనా పరిగెత్తించగలం. ఇదంతా చూసి, ఏం చేయాలో తెలియక జగన్ రాష్ట్రంలో 6 లక్షల కోట్ల అవినీతి జరిగిందని పుస్తకాలు వేస్తున్నారు. ఉన్న బడ్జెట్ ఎంత? ఉద్యోగుల జీతాలు, పింఛన్లలో కూడా అవినీతి జరుగుతుందా? వాళ్ల అయోమయానికి ఈ పుస్తకాలే నిదర్శనం" అని ఎద్దేవా చేశారు. కొండకు వెంట్రుక కట్టి లాగుదామని జగన్ అనుకొంటున్నారని.. వస్తే కొండ పోతే వెంట్రుక అన్నట్లుగా ఆయన పరిస్థితి ఉందన్నారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా సభ పెట్టి హోదా గురించి ఒక్క మాట మాట్లాడలేకపోయారని, మాట్లాడితే మోదీకి కోపం వస్తుందని ఆయన భయమని చంద్రబాబు అన్నారు. ఇప్పుడు కేసీఆర్‌తో కలిసి హోదా తెస్తామని అంటున్నారని, ఇద్దరూ కలిసి ఎప్పుడు తెస్తారో చెప్పాలన్నారు.



మోదీ ఆ రోజు ఎన్ఐఏను వ్యతిరేకించలేదా?

గుజరాత్ సీఎంగా ఉండగా తమ రాష్ట్రంలో జరిగిన సంఘటనలపై ఎన్ఐఏ దర్యాప్తును వ్యతిరేకించి తీర్మానాలు కూడా చేయించిన నరేంద్ర మోదీ ఇప్పుడు కోడికత్తి ఘటన కేసును ఆ సంస్థకు ఎలా అప్పగించారని చంద్రబాబు ప్రశ్నించారు. "రాష్ట్ర పరిధిలోని శాంతి భద్రతలపై మన పోలీసులను కాదని ఎన్ఐఏ ఎలా దర్యాప్తు చేస్తుంది? విమానాశ్రయం కేంద్రం భద్రతలో ఉన్నా, అక్కడ జరిగిన సంఘటనలపై విచారణ పరిధి రాష్ట్రాలదే. మీరు ముఖ్యమంత్రిగా ఉండగా ఏం మాట్లాడారు? మీ మీదకు వస్తే ఒకటి.. మీరు చేస్తే మరొకటా? జరిగిన సంఘటనపై కనీసం పోలీసు ఫిర్యాదు కూడా ఇవ్వని వ్యక్తికి సంబంధించిన ఘటనలో ఎన్ఐఏ ఎలా తలదూర్చుతుంది? ఈ రాష్ట్ర పౌరుడై ఉండి ఇక్కడ ఫిర్యాదు ఇవ్వడానికి నిరాకరించిన వ్యక్తి కేసు ఆ సంస్థకు ఎలా ఇస్తారు?' అని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై ప్రధానికి లేఖ రాశామని, కేంద్రం స్పందించకపోతే కోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అవినీతి జరుగుతోం ది కాబట్టే కేంద్ర సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని మోదీ చేసిన ఆరోపణలపై స్పందించారు. "మీ మీద ఆరోపణలు లేవా? రాఫెల్‌కు ఏం సమాధానం చె బుతారు? మీ దగ్గర టన్నుల కొద్దీ డబ్బు ఎక్కడి ది ? మీతో ఉంటే నీతివంతులం. విడిపోగానే అవినీతిపరులం అవుతామా? దాడులు మొదలవుతాయా? సీబీఐ డైరెక్టర్ అలోక్ వర్మపై వచ్చిన ఆరోపణల్లో వీసమెత్తు నిజం లేదని, అతనిపై కావాలని బురద చల్లారని సుప్రీం కోర్టు నియమించిన కమిటీకి అధ్యక్షత వహించిన పట్నాయక్ చేసిన ప్రకటనకు ప్రధాని ఏం సమాధానం చెబుతారు? మాపై అలాంటివి ఏమీ లేవే? మీరా మమ్మల్ని అనేది?' అని నిలదీశారు.

హోదా ఇవ్వకపోతే.. రాష్ట్రంలో కాలుపెట్టను



- రఘువీరా రెడ్డి శపథం
- వైసీపీ, జనసేన తేల్చుకోవాలి: శైలజానాథ్

అనంతపురం, మడకశిర, జనవరి 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విభజనతో పూర్తిగా ఉనికిని కోల్పోయిన కాంగ్రెస్ ప్రత్యేక హోదా ఇస్తామంటూ పదే పదే వాగ్దానం చేస్తూ తిరిగి బలంపుంజుకోవడానికి నిరంతరాయంగా ప్రయత్నిస్తోంది. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ కాంగ్రెస్ నేతలు స్వరం పెంచారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరా రెడ్డి అనంతపురం జిల్లా మడకశిరలో మీడియాతో మాట్లాడారు. "కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ ప్రధాని కాగానే నవ్యాంధ్రకు ప్రత్యేక హోదా వస్తుంది. అలా రానిపక్షంలో ఏపీలో అడుగుపెట్టను. రాష్ట్రానికి ఎంతో మేలు జరిగే ప్రత్యేక హోదా వాగ్దానం అమలు చేయకపోతే నా జీవితంలో స్వంత గ్రామమైన నీలకంఠాపురంలో సైతం అడుగుపెట్టను" అంటూ రఘువీరా సంచలనాత్మక శపథం పూనారు. ప్రత్యేక హోదా కావాలని ప్రాంతీయ పార్టీలు నిజాయితీగా భావిస్తుంటే ఎంపీ స్థానాలకి పోటీ చేయవద్దంటూ సూచించారు. శైలజానాథ్ అనంతపురంలో మాట్లాడుతూ "రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామన్న కాంగ్రెస్ పక్షమో... ఇస్తామని మోసం చేసిన మోదీ పక్షమో జనసేన, వైసీపీ అధినేతలు తేల్చుకోవాలి. తమ వైఖరిని విస్పష్టంగా ప్రకటించాలి." అని డిమాండ్ చేశారు.

దేశం ఇలాంటివెన్నో చూసింది: ప్రణబ్

న్యూఢిల్లీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి) 'ఈ దేశం ఇలాంటి పరిస్థితులనెన్నో చూసింది. ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొంది.. ఇప్పుడున్న పరిస్థితులతో ఏదో జరుగుతుందని ఆందోళన అవసరం లేదు' అని మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ అభిప్రాయపడ్డారు. దేశంలో అరాచకత్వం, వ్యవస్థల్ని కాలరాయడం పెరిగిపోతోందని, భయానక పరిస్థితులు ఏర్పడుతున్నాయని తాను గతవారం ప్రణబ్‌ను కలిసి చెప్పినప్పుడు ఆయన ముఖంలో చిరునవ్వు కనిపించిందని మాజీ ఎంపీ యలమంచిలి శివాజీ అన్నారు. 'ఇలాంటివెన్ని చూడలేదు శివాజీ. మన దేశ చరిత్ర, ప్రజల వివేకం తెలిసి కూడా ఇలా అంటావేంటి. చూస్తూ ఉండు. పరిస్థితులు ఎప్పుడూ ఒకేరకంగా ఉండవు..' అని ఆయన వ్యాఖ్యానించారని శివాజీ 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఇతర వ్యవస్థలతో పోలిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ బాగానే ఉందని ప్రణబ్ అభిప్రాయపడినట్లు తెలిపారు.

18న రాష్ట్రానికి అమిత్ షా

బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించబోతున్నారు. ఈ నెల 18న కడప జిల్లాలో పర్యటిస్తారని బీజేపీ వర్గాలు వెల్లడించాయి. దానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించేందుకు శనివారం ఢిల్లీలో బీజేపీ రాష్ట్ర నేతలు సమావేశమయ్యారు.

రోగిని కోమాలోకి నెట్టి.. పింఛను పెంపుపై సాయిరెడ్డి

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): నాలుగున్నరేళ్లు రాష్ట్రాన్ని రాబందులా పీక్కుతిని ఎన్నికల ముందు తాయిలాలు వేస్తున్నాడు. రోగిని కోమాలోకి పంపి వెంటిలేటర్ మీద పెట్టినట్లుంది చంద్రబాబు వ్యవహారం. జగన్ ప్రకటించిన రెండు వేల వృద్ధాప్య పింఛనును కాపీ కొట్టాడు. మీరెన్ని కొత్త ప్రకటనలు చేసినా నమ్మేవారు లేరు బాబూ" అంటూ వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి విమర్శించారు. సీఎం చంద్రబాబుపై ఆయన వరుస ట్వీట్లలో వ్యంగ్యోక్తులతో విరుచుకుపడ్డారు. చంద్రన్న కానుకలను పాచిపోయిన బెల్లం, మురిగిపోయిన నెయ్యి అంటూ విమర్శించారు. కుదరదని తెలిసినా కోడికత్తి కేసును ఎన్ఐఏ నుంచి తప్పించాలంటూ ప్రధానికి లేఖరాశాడంటూ ఆరోపించారు. అధికారం విషయంలో చంద్రబాబు కొడుకుని కూడా నమ్మడంటూ విజయసాయి ఎద్దేవా చేశారు.

దమ్ముంటే జగన్ కేంద్రంపై పోరాడాలి: టీడీపీ

గుంటూరు, విజయవాడ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): "జగన్‌కు దమ్ముంటే కేంద్రంపై పోరాడాలి. లేకపోతే మాతో కలిసి పోరాటానికి రావాలి. సీఎం చంద్రబాబుపై ప్రతిపక్షనేత వేసిన పుస్తకాన్ని భోగి మంటల్లో వేసుకోవాల్సిందే. గతంలో 'రాజా ఆఫ్ కరప్షన్' పుస్తకాన్ని మేం వేశాం. తాజాగా దానికి కౌంటర్‌గా జగన్ ఈ పుస్తకాన్ని తెచ్చారు" అని మంత్రి నక్కా ఆనందబాబు గుంటూరులో విమర్శించారు. "పేదలకు పింఛను రూపంలో ఇచ్చే మొత్తాన్ని సీఎం రూ.2 వేలకు పెంచడాన్ని జగన్, ఆయన పార్టీ సభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. సీఎంపై తప్పుడు ప్రచారం చేసే జగన్ 2014 ఎన్నికలకు ముందు అధికారదాహంతో అడ్డగోలుగా ఇచ్చిన హామీలపై బహిరంగ చర్చకు రావాలి." అని బుద్ధా వెంకన్న సవాల్ చేశారు.





ప్రకాశం జిల్లా గిద్దలూరు, కర్నూలులో సీఎం చంద్రబాబు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తున్న మహిళలు

నిరుపేదలకు భరోసా

- పింఛను సొమ్ము రెట్టింపు చేశాం
- హోదాను వ్యతిరేకించే టీఆర్ఎస్‌తో జగన్ మిలాఖత్
- ఓట్ల కోసం మోదీ 10% రిజర్వేషన్ల బిల్లు
- పార్టీ నేతలకు చంద్రబాబు పిలుపు

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): 'ఈ ఏడాది ఎన్టీఆర్ బయోపిక్ రావడం ఒక మైలురాయి. ఎన్టీఆర్ బయోపిక్ అందరికీ స్ఫూర్తినిస్తుంది. పేదల సంక్షేమానికి ఆద్యుడు ఎన్టీఆర్. ఆయన అతి గొప్ప మానవతావాది. ఎన్టీఆర్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ నెల 18న ఎన్టీఆర్ వర్ధంతి నిర్వహణపై ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో శనివారం ఉండవల్లిలోని తన నివాసం నుంచి సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 'ఈ నెల 18న ఎన్టీఆర్ 23వ వర్ధంతిని ఘనంగా జరపాలి. పేదల పండుగగా చేయాలి. లెజండరీ రక్తదాన శిబిరాలు, దంత, ఉచిత వైద్య శిబిరాలను విజయవంతం చేయాలి.' అని పిలుపునిచ్చారు. 'ఒకవైపు సంపద సృష్టిస్తున్నాం. మరోవైపు పేదలకు సంక్షేమం పెద్ద ఎత్తున చేస్తున్నాం. నాలుగున్నరేళ్లలో పింఛను 10రెట్లు చేశాం. రూ.200 నుంచి రూ.2వేలకు పెంచాం. దివ్యాంగులకు నెలకు రూ.3వేలు ఇస్తాం. డయాలసిస్ రోగులకు రూ.3,500 ఇస్తాం. రైతులకు 9గంటల కరెంటు సరఫరా ప్రకటించాం. అందరికీ స్మార్టు ఫోన్లు ఇస్తున్నాం. పేదలకు సంక్షేమంలో అగ్రగామిగా ఉన్నాం. ఎన్టీఆర్ వైద్యసేవ రెట్టింపు చేశాం. రూ.2.50 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాం. చంద్రన్న బీమా రూ.5లక్షల వరకు ఇస్తున్నాం. ఎన్టీఆర్ విదేశీ విద్య రూ.15 లక్షలకు పెంచాం. నెలకు రూ.వెయ్యి నిరుద్యోగ భృతి ఇస్తున్నాం. అర్హులకే సంక్షేమ పథకాల లబ్ధి అందాలి. ప్రభుత్వ లబ్ధి దుర్వినియోగం చేయరాదు.' అని సీఎం నొక్కి చెప్పారు.

పాదయాత్ర పవిత్రతను దెబ్బతీసిన జగన్

'జగన్మోహన్‌రెడ్డిది పాదయాత్ర కాదు. విలాస యాత్ర. పాదయాత్ర పవిత్రతను జగన్ దెబ్బతీశారు. ప్రత్యేక హోదా గురించి జగన్ మాట్లాడడం లేదు. కేసీఆర్‌తో కలిసి ఏపీకి హోదా సాధిస్తా అన్నాడు. టీఆర్ఎస్‌తో వైసీపీ లాలూచీకి జగన్ వ్యాఖ్యలే రుజువు. ఏపీకి హోదాను వ్యతిరేకించే టీఆర్ఎస్‌తో జగన్ మిలాఖత్ అయ్యారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై జగన్ ఏనాడూ నోరు తెరవడు. మోదీ అంటే భయపడేవాడు ఏపీకి న్యాయం చేస్తాడా? కేసీఆర్‌తో లాలూచీ పడేవాడు ఏపీకి న్యాయం చేస్తాడా?' అని సీఎం నిలదీశారు. బీజేపీ, వైసీపీ, టీఆర్ఎస్ పార్టీల కుమ్మక్కు గురించి ప్రజలకు చెప్పాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఓట్ల కోసం మోదీ 10% రిజర్వేషన్ల బిల్లు తెచ్చారు.' సీఎం ఆరోపించారు. కాగా, మాజీ ఎంపీ అల్లూరి సుభాష్ చంద్రబోస్ మృతి పట్ల సీఎం సంతాపాన్ని తెలియజేశారు.

సీఎం ఫ్లెక్సీలకు పాలు, పుష్పాలతో అభిషేకాలు

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్): పెన్షన్ వెయ్యి రూపాయల నుంచి రెండు వేలకు పెంచుతూ సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. కర్నూలు జిల్లాలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన సంక్రాంతి సంబరాలలో వృద్ధులు, పింఛనుదారులు సీఎం ఫ్లెక్సీకి పాలతో అభిషేకం నిర్వహించారు. ఊహించని విధంగా సంక్షేమ పథకాలను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తోందని ఈ సందర్భంగా డిప్యూ టీ సీఎం కేఈ కృష్ణమూర్తి అన్నారు. కార్యక్రమంలో వృద్ధులు, మహిళలు థ్యాంక్యూ సీఎంగారు అంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. అలాగే, పింఛన్‌లు రెట్టింపు చేయడంపై అనంతపురం జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర మాంసపు ఉత్పత్తుల కార్పొరేషన్ చైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబు చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు. పింఛన్ల పెంపుతో అన్ని వర్గాల ప్రజల గుండెల్లో సీఎం చంద్రబాబు చిరస్థాయిగా నిలిచిపోతారని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. శ్రీకాకుళంలో చంద్రబాబు చిత్రపటానికి ఎంపీ పాలాభిషేకం చేశారు. ప్రకాశం జిల్లా గిద్దలూరులో మహిళలు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నివాసానికి ర్యాలీగా వచ్చి అక్కడ చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ఈనాం భూమిని అక్రమంగా పంచేశారు

- సింహాచలం ఆలయ భూకేటాయింపులపై హైకోర్టు ఆగ్రహం
- పట్టాలు రద్దు.. అక్రమార్కులపై చర్యలకు ఆదేశం

అమరావతి, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సింహాచలంలోని శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చెందిన ఈనాం భూముల ఆక్రమణలపై హైకోర్టు కన్నెర్ర జేసింది. ఉన్నతాధికారులు కుమ్మక్కై 21 ఎకరాల భూములను అక్రమంగా పంపిణీ చేశారని గుర్తించిన రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం...ఈనాం భూముల్లో ఇచ్చిన పట్టాలను రద్దు చేయడంతోపాటు బాధ్యులందరిపైనా సివిల్, క్రిమినల్, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. పెందుర్తి మండలం వేపగుంట గ్రామం, సర్వే నం.30లో ఉన్న భూమిని 1948 నుంచి 1956 వరకు తమ పూర్వీకులు సాగుచేశారని, ఈనాం అబాలిష్ చట్టం ప్రకారం ఆ భూములపై తమకు శాశ్వత హక్కు కల్పించాలంటూ కొంతమంది గతంలో పెందుర్తి ఎమ్మార్వోను అభ్యర్థించారు. దీంతో 1989 సెప్టెంబరులో 21 ఎకరాల ఈనాం భూములకు ఎమ్మార్వో పాస్‌బుక్‌లు ఇచ్చారు. ఆర్డీవో కూడా పాస్‌బుక్‌లను ఆమోదించారు. ఈ నేపథ్యంలో ఆర్డీవో, ఎమ్మార్వో కుమ్మక్కై తప్పుడు రికార్డులు సృష్టించి అక్రమాలకు పాల్పడ్డారని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌తో పాటు మరో ఇద్దరు 2005లో హైకోర్టును ఆశ్రయించడంతో ఇటీవల ఈ తీర్పు ఇచ్చారు.

చేతల్లో ఏపీ!

(మూడో పేజీ తరువాయి)

ఇక్కడ రూ.లక్షన్నర చేశాం. ఎన్టీఆర్ వైద్య సేవ కింద పేదల వైద్యానికి ఇచ్చే మొత్తం రూ.రెండున్నర లక్షల నుంచి రూ.ఐదు లక్షలకు పెంచాం. రాష్ట్రంలో అన్ని ఇళ్లకు కరెంటు, గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. ఎన్ని సిమెంటు రోడ్లు వేశామో... ఎన్ని మరుగు దొడ్లు కట్టామో లెక్కే లేదు. పోలవరం 64 శాతం కట్టాం. ఐదు నదులను అనుసంధానించబోతున్నాం. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో కేసీఆర్ ఇవన్నీ చేశారా? కేంద్రం చేసిందా" అని ఆయన ప్రశ్నించారు. మనిషి మనిషిగా బతకడానికే పింఛను పెంచడం వంటి నిర్ణయాలు తీసుకొన్నామన్న ఆయన, ఇలాంటి ఆలోచనలు ప్రధాని మోదీకి ఎందుకు రావని, నిధులు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. 'ఉపాధి పథకం కింద రాష్ట్రానికి 3500 కోట్లు రావాలి. పోలవరం కింద 3700 కోట్లు రావాలి. రైతులకు రుణమాఫీ చేస్తే సహకరించకపోగా లోటు బడ్జెట్ కింద రాష్ట్రానికి రావాల్సిన డబ్బు కూడా కోత పెట్టారు. ఆంధ్రప్రదేశ్‌కు రూ.32 వేల కోట్లు ఇవ్వడానికి కేంద్రంలోని అధికారులు సిద్ధంగా ఉన్నారని, కాని ప్రధాని ఒప్పుకోవడం లేదని వార్తలు వచ్చినా, ఆయనను రాష్ట్ర బీజేపీ నేతలు ఎందుకు అడగరు? వాళ్ళూ అడగరు. జగన్ అంతకంటే అడగరు" అని ఆయన వ్యాఖ్యానించారు.

ఈవీఎంలపై పోరు ఆగదు

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై తమ పోరాటం కొనసాగుతుందని చంద్రబాబు చెప్పారు. మన దేశం కంటే ఎక్కువగా టెక్నాలజీని వినియోగించే దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఎన్నికల్లో యంత్రాలు వినియోగించడం లేదని, వాటిని దుర్వినియోగం చేసే అవకాశం ఉండటమే కారణమన్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్న రోజుల నుంచి ఈవీఎంలపై ఇదే వైఖరితో ఉన్నామని గుర్తుచేశారు. పది శాతం కొత్త రిజర్వేషన్లపై కేంద్రం ముందస్తుగా ఏ చర్చా లేకుండా, ఎవరినీ సిద్ధం చేయకుండా హడావుడిగా బిల్లు తెచ్చిందని ఒక ప్రశ్నకు సమాధానంగా చంద్రబాబు చెప్పారు. వాళ్లకు రాజకీయంగా అవసరమైనవి చేసుకొన్నారు తప్ప రాష్ట్రాల విజ్ఞప్తులు, అవసరాలు పట్టించుకోలేదని పెదవి విరిశారు. కాపు రిజర్వేషన్లపై ఇలాగే చేశారని, దానిపై ఏంచేయాలో ఆలోచిస్తున్నామని ఆయన తెలిపారు.

ముందో వెనకో అంతా కలుస్తారు..

ఉత్తరప్రదేశ్‌లో ఎస్పీ, బీఎస్పీ మైత్రిపై చంద్రబాబు స్పందిస్తూ...దేశంలో మూడు నాలుగు రకాల మిత్ర బృందాలు ఉంటాయని చెప్పారు. "కొందరు రాష్ట్రాల్లో పొత్తులు పెట్టుకొంటారు. మరికొందరు రాష్ట్రాల్లో పరస్పరం పోరాడినా జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేక కూటమిలో ఉంటారు. మరి కొందరు ఎన్నికల తర్వాత కలుస్తారు. ఇవి ప్రజాస్వామ్యంలో ఉండే అనివార్యతలు. ఒకప్పుడు దేశంలో లౌకిక అనివార్యత ఉండేది. దాని ప్రాతిపదికగా కలిసేవారు. ఇప్పుడు ప్రజాస్వామ్య అనివార్యత ఏర్పడింది. బీజేపీ దేశంలోని రాజ్యాంగ సంస్థలన్నీ తన గుప్పిట్లో పెట్టుకొని ఆటాడుతోంది. మీడియా, పార్టీలు, పారిశ్రామికవేత్తలు సహా అందరిలో భయం రేకెత్తిస్తోంది. దీనికి వ్యతిరేకంగా నాతో సహా అనేక మంది సీనియర్లు పోరాడుతున్నారు. అందరినీ కలిసి రావాలని కోరుతున్నాం. బీజేపీ తీరును అందరూ వ్యతిరేకిస్తున్నారు. ఎవరికి వీలైన రీతిలో కలిసి వస్తారు' అని ఆయన చెప్పారు. టీడీపీ అభ్యర్థుల మొదటి జాబితా ఎప్పుడు ప్రకటిస్తారన్న ప్రశ్నకు... మీరు మరీ హుషారుగా ఉన్నారంటూ దాటవేశారు.

క్వితోవాకు సిడ్నీ ట్రోఫీ

సిడ్నీ: చెక్ రిపబ్లిక్ స్టార్ పెట్రా క్విటోవా సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్ ఆరంభానికి ముందు అదరగొట్టింది. ఈ ముద్దుగుమ్మ సిడ్నీ ఇంటర్నేషనల్ ఓపెన్‌లో సింగిల్స్ చాంపియన్‌గా నిలిచింది. శనివారం జరిగిన హోరాహోరీ ఫైనల్లో ఐదోసీడ్ క్విటోవా 1-6, 7-5, 7-6(7/3)తో స్థానిక క్రీడాకారిణి ఆష్లే బార్టీని ఓడించి ట్రోఫీ అందుకుంది. క్విటోవాకు ఇది రెండో సిడ్నీ టైటిల్. అంతకుముందు 2015లో ఇక్కడ విజేతగా నిలిచింది.



ధోనీ @ 10,000

టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కెరీర్‌లో మరో అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. వన్డేల్లో పది వేల పరుగులు పూర్తి చేసిన ఐదో భారత క్రికెటర్‌గా ధోనీ రికార్డులకెక్కాడు. ఆస్ట్రేలియా జరిగిన తొలి వన్డే ముందు 9,999 పరుగులు చేసిన ధోనీ.. ఏడు బంతులాడి పదివేల పరుగులు పూర్తి చేశాడు. మొత్తం 330 వన్డేల్లో 49.75 సగటుతో 10,050 పరుగులు చేశాడు. అందులో 9 శతకాలు, 67 అర్ధ సెంచరీలు ఉన్నాయి. 2017లో ఇంగ్లండ్ టూర్‌లోనే మహీ పదివేల పరుగులు పూర్తి చేశాడు. అయితే, వాటిలో ఆసియా లెవన్ తరపున ఆడుతూ మూడు మ్యాచ్‌ల్లో చేసిన 174 పరుగులు కూడా ఉన్నాయి. కానీ, ఇప్పుడు భారత్ తరపున ఆ మార్క్‌ను చేరుకున్నాడు. సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ, రాహుల్ ద్రావిడ్, విరాట్ కోహ్లీ సరసన చేరాడు. మొత్తంగా పది వేల పరుగులు చేసిన 13వ ఆటగాడిగా ధోనీ నిలిచాడు.




ధోని (51)

రోహిత్ శతకొట్టినా..

- ఆస్ట్రేలియాదే తొలి వన్డే
- 34 పరుగులతో ఓడిన భారత్
- హాఫ్ సెంచరీతో రాణించిన మహీ

తొలుత బౌలర్లు విఫలమయ్యారు..తర్వాత టాప్, మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ చేతులెత్తేశారు..ఫలితంగా భారీ లక్ష్య ఛేదనలో స్కోరుబోర్డుపై రెండంకెల స్కోరు కూడా లేకుండానే భారత్ మూడు ప్రధాన వికెట్లు కోల్పోయింది..దాంతో చారిత్రక టెస్ట్ సిరీస్ విజయాన్ని ఆస్వాదిస్తున్న కోహ్లీసేనకు మొదటి వన్డేలో పరాజయం తప్పదని అభిమానులు నిరాశలో మునిగిన వేళ వైస్‌కెప్టెన్ రోహిత్ శర్మ కదం తొక్కాడు..ప్రత్యర్థి బౌలర్లను సిక్సర్లు, ఫోర్లతో ఎడాపెడా బాదేశాడు.. చాన్నాళ్ల తర్వాత హాఫ్ సెంచరీ చేసిన ధోనీ రోహిత్‌కు తోడుగా నిలవడంతో చేజారుతుందనుకున్న మ్యాచ్‌లో టీమిండియా రేసులో కొచ్చింది..అయితే కీలక దశలో రోహిత్‌ను అవుట్ చేసిన స్టోయినిస్ భారత్‌ను దెబ్బ తీశాడు.. మరోవైపు టెస్ట్‌లకంటే పూర్తి భిన్నంగా బ్యాట్స్‌మెన్, బౌలర్లు అదరగొట్టడంతో ఆస్ట్రేలియా స్ఫూర్తిదాయక విజయం అందుకుంది.


రోహిత్ శర్మ (133) (129 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో)

సిడ్నీ: మిషన్ వరల్డ్‌కప్‌లో భారత్ ఆదిలోనే కంగుతిన్నది. బౌలర్లు, బ్యాట్స్‌మెన్ సమష్టి రాణింపుతో టెస్ట్‌ల్లో అఖండ విజయం అందుకోగా... వన్డే సిరీస్‌లో మొదటి మ్యాచ్‌లో అదే సమష్టితత్వం కరవై మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 0-1తో వెనుకంజ వేయాల్సి వచ్చింది. శనివారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీసేన 34 పరుగుల తేడాతో పరాజయం చవిచూసింది. 289 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ నిర్ణీత ఓవర్లు ముగిసే సరికి 254/9 స్కోరే చేసింది. రోహిత్ శర్మ (129 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 133) అద్భుత సెంచరీ చేయగా, ధోనీ (96 బంతుల్లో 3 ఫోర్లు, సిక్సర్‌తో 51), భువనేశ్వర్ కుమార్ (23 బంతుల్లో 4 ఫోర్లతో 29 నాటౌట్) మినహా అంతా విఫలమయ్యారు. ఆసీస్ యువ పేసర్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ జ్యే రిచర్డ్‌సన్ (4/26) కెరీర్‌లో ఉత్తమ ప్రదర్శనతో అదరగొట్టాడు. అరంగేట్ర బౌలర్ బెహ్రెన్‌డార్ఫ్ (2/39), స్టోయినిస్ (2/66) రెండేసి వికెట్లు సాధించారు. అంతకుముందు ఆస్ట్రేలియా 50 ఓవర్లలో 5 వికెట్లకు 288 పరుగులు చేసింది. ఖవాజా (81 బంతుల్లో 6 ఫోర్లతో 59), షాన్ మార్ష్ (70 బంతుల్లో 4 ఫోర్లతో 54), హ్యాండ్స్‌కోంబ్ (61 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 73) హాఫ్ సెంచరీలతో మెరవగా, ఆల్‌రౌండర్ స్టోయినిస్ (43 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 47) చివర్లో ధాటిగా ఆడాడు. భారత బౌలర్లలో భువనేశ్వర్ (2/66), కుల్దీప్ యాదవ్ (2/54) చెరో రెండేసి వికెట్లు పడగొట్టారు. కాగా, రెండో వన్డే మంగళవారం అడిలైడ్‌లో జరగనుంది.

ఆరంభం ఘోరం..

లక్ష్యం ఓవర్‌కు ఆరు పరుగుల లోపే. గొప్ప ఫామ్‌లో ఉన్న కెప్టెన్ కోహ్లీ, ఆసియా కప్‌లో అదరగొట్టిన ధవన్, రాయుడు, వారికి జతగా రోహిత్ శర్మ ఉండనే ఉన్నాడు. దానికితోడు స్టార్క్, హాజెల్‌వుడ్, కమిన్స్ వంటి మేటి బౌలర్లు లేని ఆసీస్ బౌలింగ్ దళం. ఇంకేం..భారత్‌కు విజయం సులువే అనుకున్న వేళ పరిస్థితి ఒక్కసారి తారుమారైంది. మొదటి వన్డే ఆడుతున్న బెహ్రెన్‌డార్ఫ్ తన తొలి ఓవర్ ఆరో బంతికే ధవన్ (0) ఎల్బీగా బలిగొన్నాడు. అయినా దుర్భేద్యమైన బ్యాటింగ్ లైనప్ ఉండడంతో ఏంకాదులే అన్న భరోసా. కానీ రిచర్డ్‌సన్ భారత్‌కు కోలుకోని షాకిచ్చాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లో 138 కి.మీ.ల వేగంతో లెగ్‌స్టంప్‌పై అతడు వేసిన హాఫ్‌వాలీని ఆడే క్రమంలో స్క్వేర్‌లెగ్‌లో స్టోయినిస్‌కు కోహ్లీ క్యాచ్ ఇవ్వడంతో భారత అభిమానులు నిశ్చేష్టులయ్యారు. అంతటితో ఆగని రిచర్డ్‌సన్ మరో బంతి తర్వా త అంబటి రాయుడును కూడా ఎల్బీగా అవుట్ చేయడంతో 3/4తో భారత్ తీవ్ర ఇక్కట్లలో పడింది. అయితే ఈ ఎల్బీపై రోహిత్‌తో చాలాసేపు చర్చించిన రాయుడు రివ్యూ కోరినా అతడికి నిరాశ తప్పలేదు. ఈ దశలో అభిమానుల ఆశలను మోసుకొంటూ ధోనీ క్రీజులోకి వచ్చాడు. మరోవైపు బెహ్రెన్‌డార్ఫ్ బౌ లింగ్ డీప్‌స్క్వేర్‌లెగ్‌లో సిక్సర్ కొట్టిన రోహిత్ ఇన్నింగ్స్‌లో కదలిక తెచ్చే ప్రయత్నం చేశాడు. కానీ ఆసీస్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో భారత్ ఇన్నింగ్స్ చప్పగా సాగి 10 ఓవర్లు ముగిసే సరికి స్కోరు 21/3గానే ఉంది. 14వ ఓవర్లో సిడిల్ బౌలింగ్‌లో రోహిత్, 15వ ఓవర్లో లియాన్ బౌలింగ్‌లో ధోనీ సిక్సర్లు బాదడంతో స్కోరుబోర్డులో ఒకింత వేగం పెరిగింది. వీరిద్దరూ ఆచితూచి ఆడుతూ వీలుచిక్కినప్పుడు భారీ షాట్లు కొడుతూ ఇన్నింగ్స్‌ను నడిపించారు. ఈక్రమంలో రోహిత్-ధోనీ నాలుగో వికెట్‌కు 82 బంతుల్లో 50 పరుగులు, 26వ ఓవర్లో 100 పరుగుల భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. ఇదే ఓవర్లో శర్మ అర్ధసెంచరీ (52 బంతుల్లో), ఆపై ధోనీ వన్డేల్లో 68వ హాఫ్ సెంచరీ (93 బంతుల్లో) పూర్తి చేశారు. 32 ఓవర్లు ముగిసే సరికి 140/4తో భారత్ లక్ష్యం దిశగానే సాగుతున్నట్టు కనిపించింది. కానీ తర్వాతి ఓవర్లో బెహ్రెన్‌డార్ఫ్ మళ్లీ విజృంభించి ధోనీని ఎల్బీగా తిరుగుముఖం పట్టించాడు. దాంతో 137 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. 39వ ఓవర్లో సిడిల్ బౌలింగ్‌లో మూడు ఫోర్లు సంధించిన రోహిత్ ఇన్నింగ్స్‌లో మరింత ఊపు తేగా..40వ ఓవర్లో దినేశ్ కార్తీక్ (12) వెనుదిరిగాడు. ఇదే ఓవర్లో రోహిత్ వన్డేల్లో తన 22వ సెంచరీ పూర్తి చేశాడు. ఆపై రెచ్చిపోయిన రోహిత్..మాక్స్‌వెల్ బౌలింగ్‌లో ఫోర్, లియాన్ బౌలింగ్‌లో సిక్స్‌తో కదం తొక్కాడు. స్టోయినిస్ బౌలింగ్‌లో 6,4తో బ్యాట్ ఝుళిపించడంతో భారత్‌కు గెలుపు సాధ్యమేనని అనిపించింది. అయితే 45వ ఓవర్లో జడేజా అవుట్ కావడం తదుపరి ఓవర్లో రోహిత్ కూడా పెవిలియన్ చేరడంతో ఆశలు పూర్తిగా సన్నగిల్లాయి.. చివర్లో భువనేశ్వర్ వరుస ఫోర్లతో ధాటిగా ఆడినా ఫలితం లేకపోయింది.

సత్తా చాటిన మిడిలార్డర్

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆసీస్‌కు ఓపెనర్లు శుభారంభం ఇవ్వలేకపోయారు. ఫించ్ (6), క్యారీ (24)ల వికెట్లను 41 పరుగులకే చేజార్చుకుంది. అయితే ఖవాజా-మార్ష్ మూడో వికెట్‌కు 92 రన్స్ జోడించారు. అనంతరం మార్ష్-హ్యాండ్స్‌కోంబ్ 4వ వికెట్‌కు 53, హ్యాండ్స్‌కోంబ్-స్టోయినిస్ ఐదో వికెట్‌కు 68 పరుగులు జోడించడంతో ఆస్ట్రేలియా స్కోరు 250 పరుగులు దాటింది. ఆసీస్ చివరి 10 ఓవర్లలో 94 పరుగులు చేసిందంటే భారత బౌలింగ్ ఎంత పేలవంగా ఉందో అర్థమవుతుంది.

వన్డేల్లో అత్యధిక సెంచరీల వీరులు

ఆటగాడు	మ్యాచ్‌లు	సగటు	శతకాలు
సచిన్	463	44.83	49
విరాట్ కోహ్లీ	217	59.50	38
పాంటింగ్	375	42.03	30
జయసూర్య	445	32.36	28
ఆమ్లా	169	49.65	26
డివిల్లీర్స్	228	53.50	25
సంగక్కర	404	41.98	25
గేల్	284	37.12	23
రోహిత్ శర్మ	194	48.32	22


22 రోహిత్‌కు ఇది వన్డేల్లో 22వ శతకం. దీంతో సచిన్ టెండూల్కర్ (49), విరాట్ కోహ్లీ (38) తర్వాత వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్‌మన్‌గా గంగూలీ (22) రికార్డును రోహిత్ సమం చేశాడు.

7 ఆస్ట్రేలియాపై రోహిత్‌కిది 7వ శతకం. దీంతో సచిన్ టెండూల్కర్ (9 సెంచరీలు) తర్వాత కంగారూలపై అత్యధిక వన్డే సెంచరీలు కొట్టిన రెండో ఆటగాడిగా రోహిత్ నిలిచాడు.

4 ఆస్ట్రేలియా గడ్డపై రోహిత్‌కు ఇది నాలుగో వన్డే శతకం. దీంతో ఆసీస్‌లో మూడు సెంచరీలు కొట్టిన విండీస్ దిగ్గజం వివ్ రిచర్డ్స్ పేరిటఉన్న రికార్డును రోహిత్ బద్దలుకొట్టాడు.

ఆస్ట్రేలియా.. థౌజండ్ వాలా

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు ఈ గెలుపుతో అరుదైన ఘనతను అందుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో 1000వ విజయాన్ని నమోదుచేసిన తొలి జట్టుగా రికార్డు సృష్టించింది. ఈ మ్యాచ్‌తో వన్డేల్లో 558వ విజయాన్ని అందుకున్న ఆసీస్.. టెస్టుల్లో 384, టీ20ల్లో 58 మ్యాచ్‌లను గెలిచింది. దీంతో మూడు ఫార్మాట్లలో కలిపి ఆసీస్‌కు ఇది వెయ్యో విజయం. ఆస్ట్రేలియా తర్వాత ఇంగ్లండ్ 774 అంతర్జాతీయ విజయాలతో రెండోస్థానంలో ఉండగా.. 711 విజయాలతో భారత్ మూడోస్థానంలో కొనసాగుతోంది. కాగా 2017 జూన్ తర్వాత 20 వన్డేలాడిన ఆస్ట్రేలియాకు ఇది కేవలం నాలుగో విజయం.


రిచర్డ్‌సన్ (4/26)

స్కోరుబోర్డు

ఆస్ట్రేలియా: క్యారీ (సి) రోహిత్ (బి) కుల్దీప్ 24, ఫించ్ (బి) భువనేశ్వర్ 6, ఖవాజా (ఎల్బీ) జడేజా 59, షాన్ మార్ష్ (సి) షమీ (బి) కుల్దీప్ 54, హ్యాండ్స్‌కోంబ్ (సి) ధవన్ (బి) భువనేశ్వర్ 73, స్టోయినిస్ (నాటౌట్) 47, మాక్స్‌వెల్ (నాటౌట్) 11, **ఎక్స్‌ట్రాలు: 14, మొత్తం (50 ఓవర్లలో) 288/5; వికెట్లపతనం:** 1/8, 2/41, 3/133, 4/186, 5/254 **బౌలింగ్:** భువనేశ్వర్ 10-0-66-2, ఖలీల్ అహ్మద్ 8-0-55-0, షమి 10-0-46-0, కుల్దీప్ 10-0-54-2, జడేజా 10-0-48-1, రాయుడు 2-0-13-0

భారత్: రోహిత్ (సి) మాక్స్‌వెల్ (బి) స్టోయినిస్ 133, ధవన్ (ఎల్బీ) బెహ్రెన్‌డార్ఫ్ 0, కోహ్లీ (సి) స్టోయినిస్ (బి) రిచర్డ్‌సన్ 3, రాయుడు (ఎల్బీ) రిచర్డ్‌సన్ 0, ధోనీ (ఎల్బీ) బెహ్రెన్‌డార్ఫ్ 51, కార్తీక్ (బి) రిచర్డ్‌సన్ 12, జడేజా (సి) మార్ష్ (బి) రిచర్డ్‌సన్ 8, భువనేశ్వర్ (నాటౌట్) 29, కుల్దీప్ (సి) ఖవాజా (బి) సిడిల్ 3, షమీ (సి) మాక్స్‌వెల్ (బి) స్టోయినిస్ 1, **ఎక్స్‌ట్రాలు: 14, మొత్తం (50 ఓవర్లలో) 254/9; వికెట్లపతనం:** 1/1, 2/4, 3/4, 4/141, 5/176, 6/213, 7/221, 8/247, 9/254 **బౌలింగ్:** బెహ్రెన్‌డార్ఫ్ 10-2-39-2, రిచర్డ్‌సన్ 10-2-26-4, పీటర్ సిడిల్ 8-0-48-1, లియాన్ 10-1-50-0, స్టోయినిస్ 10-0-66-2, మాక్స్‌వెల్ 2-0-18-0

పాండ్యా, రాహుల్‌కు స్పాన్సర్లు రాం రాం!




న్యూఢిల్లీ: 'కాఫీ విత్ కరణ్ జోహార్' అనే టీవీ కార్యక్రమంలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసి భారత జట్టులో చోటు కోల్పోయిన హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్‌కు మరో షాక్ తగిలింది. పాండ్యాతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని జిలెట్ రేజర్ సంస్థ రద్దు చేసుకున్నట్టు ప్రకటించింది. అతడి వ్యాఖ్యల ప్రభావం తమ కంపెనీ ఉత్పత్తులపై పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. జిలెట్‌తో పాటు పాండ్యా మరో ఏడు సంస్థలకు ప్రచారకర్తగా ఉన్నాడు. ఇక, రాహుల్‌తో చేసుకున్న ఒప్పందాన్ని సమీక్షిస్తున్నట్టు ప్యూమా కంపెనీ పేర్కొంది. రాహుల్ ప్యూమాతో పాటు క్యూర్‌ఫిట్ (బెంగళూరు కేంద్రంగా) అనే ఫిట్‌నెస్ సంస్థకు కూడా ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నాడు.

చివరి రెండు వన్డేలకు మయాంక్, విజయ్ శంకర్

న్యూఢిల్లీ: వేటుపడిన క్రికెటర్లు లోకేశ్ రాహుల్, హార్దిక్ పాండ్యా స్థానాల్లో మయాంక్ అగర్వాల్, విజయ్ శంకర్‌లను ఎంపిక చేశారు. ఈ ఇద్దరిని ఆస్ట్రేలియాతో మిగిలిన రెండు వన్డేలకు జట్టులోకి తీసుకున్నట్టు బీసీసీఐ శనివారం ప్రకటించింది. త్వరలోనే వీరు జట్టుతో చేరనున్నట్టు బోర్డు అధికారి వెల్లడించారు. పరిమిత ఓవర్ల సిరీస్‌లో జాతీయ జట్టుకు ఆడనుండడం 27 ఏళ్ల మయాంక్‌కు ఇదే తొలిసారి. ఇటీవలే ఆస్ట్రేలియా సిరీస్‌తో టెస్టుల్లో అరంగేట్రం చేసిన మయాంక్.. మూడు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 195 పరుగులు చేసి రాణించాడు. ఇందులో రెండు అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఇక, తమిళనాడుకు చెందిన మిడిలార్డర్ బ్యాట్స్‌మన్ విజయ్ శంకర్ ఇప్పటికే జాతీయ జట్టు తరపున ఐదు టీ20లు ఆడాడు.

ఆధిక్యంలో దక్షిణాఫ్రికా

- పాక్‌తో మూడో టెస్ట్

జొహాన్నెస్‌బర్గ్: పేసర్ ఒలివర్ (5/51) దెబ్బకు దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఆఖరిదైన మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్థాన్ 185 పరుగులకే కుప్పకూలింది. దీంతో దక్షిణాఫ్రికాకు తొలి ఇన్నింగ్స్‌లో 77 పరుగుల ఆధిక్యం లభించింది. ఓవర్‌నైట్ స్కోరు 17/2తో రెండో రోజు బ్యాటింగ్ కొనసాగించిన పాక్‌ను ఆతిథ్య జట్టు పేసర్లు ఒలివర్, రబాడ (3/43) వణికించారు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ప్రొటీస్ రెండో రోజు ఆట ముగిసేసరికి 5 వికెట్లు కోల్పోయి 135 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 262 పరుగులు చేసింది. మొత్తంమీద దక్షిణాఫ్రికా 212 పరుగుల ఆధిక్యంలో ఉంది. చేతిలో మరో ఐదువికెట్లున్నాయి.

కార్తీక్‌కు పసిడి

- ఖేలో ఇండియా గేమ్స్

పుణె: ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో తెలంగాణ కుర్రోడు హెచ్. కార్తీక్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో బంగారు పతకం సొంతం చేసుకున్నాడు. శనివారం జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 89 కిలోల విభాగంలో 17 ఏళ్ల కార్తీక్ పసిడితో మెరిశాడు. హకీంపేటలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థి అయిన కార్తీక్ కోచ్ మాణిక్యాలరావు వద్ద శిక్షణ పొందుతున్నాడు.


కోచ్‌తో కార్తీక్

మార్చ్‌పాస్ట్ చేస్తున్న ఏపీ జట్టు



ఏపీ, తెలంగాణ శుభారంభం

సిద్దిపేట టౌన్ (ఆంధ్రజ్యోతి): పాఠశాల క్రీడాసమాఖ్య ఆధ్వర్యంలో జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్ శనివారం ప్రారంభమైంది. ఇక్కడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు టోర్నీని ప్రారంభించారు. తొలిరోజు పోటీల్లో ఆతిథ్య తెలంగాణ, ఆంధ్రప్ర దేశ్ జట్లు ముందంజ వేశాయి. అండర్-17 బాలికల్లో ఉత్తరాఖండ్‌పై తెలంగాణ, బాలురలో ఎన్‌వీఎస్‌పై ఏపీ జట్లు గెలుపొందాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో హరీష్ రావు మాట్లాడు తూ జాతీయ స్థాయి పోటీలకు సిద్దిపేట వేదిక కావడం తమకెంతో గర్వ కారణమని అన్నారు.

సెమీస్‌లో హంటర్స్ అవుట్

- పీబీఎల్ ఫైనల్లో ముంబై రాకెట్స్
- నేడు బెంగళూరుతో అమీతుమీ

రాత్రి 7 గం. నుంచి స్టార్ స్పోర్ట్స్-1 సెలెక్ట్-1లో

బెంగళూరు: ఏస్ షట్లర్ పీవీ సింధు రాణించినా.. డిఫెండింగ్ చాంప్ హైదరాబాద్ హంటర్స్ ఫైనల్‌కు చేరడంలో విఫలమైంది. ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్‌లో శనివారం జరిగిన సెమీస్‌లో హైదరాబాద్ హంటర్స్ 2-4తో ముంబై రాకెట్స్ చేతిలో పరాజయం పాలైంది. ఈ విజయంతో ము చ్చటగా మూడోసారి ఫైనల్ చేరిన ముంబై.. ఆదివారం జరిగే టైటిల్ ఫైట్‌లో బెంగళూరు రాప్టర్స్‌తో తలపడనుంది. ట్రంప్ మ్యాచ్‌గా ఎంచుకున్న మహిళల సింగిల్స్‌లో నెగ్గిన హంటర్స్ కెప్టెన్ పీవీ సింధు 2-3తో తన జట్టును మళ్లీ మ్యాచ్‌లోకి తెచ్చే ప్రయత్నం చేసింది. అయితే, తర్వాత జరిగిన పురుషుల సింగిల్స్‌లో ఆండ్రెస్ యాంటన్‌సెన్ చేతిలో లి హూన్ పరాజ యంతో హైదరాబాద్ ఓడింది. సింధు 15-6, 15-5తో శ్రియాన్సీ పరదేశిని వరుస గేముల్లో మట్టికరిపించింది. సింధు జోరు ముందు పరదేశి ఏమాత్రం నిలబడలేక పోయింది. తొలి గేమ్‌లో 7-6 ముందంజ వేసిన సింధు ఇక వెనక్కి తిరిగి చూడలేదు. వరుసగా 8 పాయింట్లు సాధించి 15-6తో గేమ్‌ను కైవసం చేసుకుంది. ఇక రెండో గేమ్‌లో పవర్‌ఫుల్ స్మాష్‌లతో విరుచుకుపడిన సింధు 15-5తో గేమ్‌తోపాటు మ్యాచ్‌నూ నెగ్గింది. తర్వాత జరిగిన పురుషుల రెండో సింగిల్స్‌లో ఆండ్రె స్ యాంటన్‌సెన్ 15-13, 15-6తో లి హూన్‌పై నెగ్గి ముంబైను గెలిపించాడు. అంతకుముందు జరిగిన పురుషుల డబుల్స్‌లో లి యంగ్ డె-కిమ్ జి జంగ్ 15-14, 15-12తో బోడిన్ ఇసారా-కిమ్ స ర్యాంగ్ జోడీపై నెగ్గి ముంబైకు శుభారంభం అందించారు. ట్రంప్‌గా ఎంచుకున్న పురుషుల సింగిల్స్‌లో సమీర్ వర్మ 15-8, 15-7తో మార్క్ కల్‌ఝౌపై గెలిచి ముంబైను 3-0 ఆధిక్యంలో నిలిపాడు.



సింధు

మహాకూటమి విఫలమే!

కాపలాదారు ఎవర్నీ వదలిపెట్టడు!: మోదీ

న్యూఢిల్లీ, జనవరి 12 (ఆంధ్రజ్యోతి): "ఈ కాపలాదారును ఎవరూ అడ్డుకోలేరు. అతను ఎవరినీ వదలడు. ఇప్పటికి చూసింది ప్రారంభం మాత్రమే" అని హెచ్చరికలు జారీ చేశారు. రెండ్రోజుల బీజేపీ జాతీయ మండలి సమావేశాల ముగింపు సందర్భంగా శనివారం రామ్‌లీలా మైదానంలో ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విపక్షాలపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. 'నా మనసు ఇవాళ ఎక్కువ మాట్లాడాలని అనుకుంటోంది. మీరు అనుమతిస్తారనుకుంటా' అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ.. దాదాపు గంటకు పైగా మాట్లాడారు. పార్టీ ప్రస్థానం నుంచి ప్రస్తుతం దేశంలో నెలకొన్ని పరిస్థితుల వరకు.. ప్రతి అంశాన్నీ లేవనెత్తారు. రెండు గదుల్లో, ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన ఒక పార్టీ ఇవాళ ఇక్కడ ఇంత విశాల రూపంలో జాతీయ మండలి సమావేశాలను జరుపుకోవడమే ఒక అద్భుతమని చెప్పారు. కేంద్రంలో, 16 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉండడానికి కార్యకర్తలు, నాయకుల కృషే కారణమని స్పష్టం చేశారు. అటల్, ఆడ్వాణీ, కుశాభావు, భండారీ వంటి నేతల సమష్టి నాయకత్వం వల్లే పార్టీ ఈ స్థాయికి వచ్చిందని తెలిపారు. 'మన బూత్ అన్నింటికంటే బలమైనది. అదే మన విజయానికి మంత్రం కావాలి. బూత్ స్థాయి నుంచి బలంగా పోరాడాలి' అని మోదీ పిలుపునిచ్చారు. ప్రతిపక్షాలకు బలహీన ప్రభుత్వం కావాలని.. వారి అవినీతికి అడ్డుపడకూడదని మోదీ ఆరోపించారు. దేశానికి బలమైన ప్రభుత్వం కావాలని బీజేపీ కోరుకుంటోందని చెప్పారు. మహాకూటమి ఇప్పటికే విఫలమైన ప్రయోగమని ఎద్దేవా చేశారు. యూపీలో ఎస్పీ-బీఎస్పీ జత కట్టిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

'అయోధ్య'కు పరిష్కారం వారికిష్టం లేదు

అయోధ్య అంశం పరిష్కారమవడం కాంగ్రెస్ పార్టీకి ఇష్టం లేదని మోదీ అన్నారు. కాంగ్రెస్ తన న్యాయవాదుల ద్వారా అయోధ్య కేసును అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. తప్పుడు ఆరోపణలతో ప్రధాన న్యాయమూర్తిని కూడా అభిశంసించేందుకు ప్రయత్నించిందన్నారు.

లోక్‌సభ ఎన్నికలే ప్రధానం: షా

మూడు రాష్ట్రాల్లో ఓడినంత మాత్రాన నిరుత్సాహపడొద్దని బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా పార్టీ కార్యకర్తలకు సూచించారు. లోక్‌సభ ఎన్నికలే పార్టీకి ప్రధానమని స్పష్టం చేశారు. పోలింగ్ రోజున ఉదయం 10.30 గంటల కల్లా కుటుంబ సభ్యులు, స్నేహితులు ఓటేసేలా చూడాలని కార్యకర్తలకు చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ గెలిస్తే పంచాయతీ నుంచి పార్లమెంటు దాకా సుదీర్ఘ కాలం పరిపాలించవచ్చన్నారు.

మచ్చలేని ప్రభుత్వం..

తమ ప్రభుత్వంపై ఇప్పటివరకు ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని మోదీ చెప్పారు. తొలిసారి రక్షణ వ్యవహారాల్లో దళారీ లేకుండా చేశామన్నారు. కాంగ్రెస్ హయాంలో మధ్య దళారులను విమానాల్లో రప్పించేవారన్నారు. 2004 నుంచి 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం దేశాన్ని అంధకారంలోకి నెట్టేసిందని.. ఆ పదేళ్లు అవినీతి, కుంభకోణాలు, ఆరోపణలతోనే సాగిందని చెప్పారు.కాంగ్రెస్ సృష్టించిన చీకటి రోజులు, భయానక వాతావరణం నుంచి తాము నాలుగున్నరేళ్లలో దేశాన్ని బయటకు తీసుకురాగలిగామని, ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించామని మోదీ చెప్పారు. రిజర్వేషన్ల వల్ల గతంలో ప్రయోజనం పొందని వారి హక్కులను కాపాడుతూనే అదనంగా ఆర్థిక బలహీన వర్గాలకు 10% రిజర్వేషన్ కల్పించామని మోదీ స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్ అన్ని సమస్యలకు పరిష్కారం కాదని.. దేశాన్ని వినూత్న దిశలోకి తీసుకెళ్లే ఒక నిర్ణయమని చెప్పారు. బేటీ బచావో, బేటీ పడావో కార్యక్రమాన్ని అవహేళన చేశారని ఆయన ఆరోపించారు.

కాంగ్రెస్‌కు, బీజేపీకి తేడా లేదు

ఆ రెండు పార్టీల విధానాలు ఒక్కటే.. రెండూ రక్షణ స్కాంలకు పాల్పడ్డాయి

- ఒకరిది ఎమర్జెన్సీ.. మరొకరిది అప్రకటితం
- మోదీ-షాలకు ఇక నిద్రలేని రాత్రులే
- అసెంబ్లీ ఎన్నికల్లోనూ పొత్తు: మాయ

లఖ్‌నవూ, జనవరి 12: "కాంగ్రెస్‌పై అన్ని వర్గాలూ అసంతృప్తితో ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్ విధానాలు ఒకటే. కాంగ్రెస్ ఎమర్జెన్సీని విధిస్తే.. బీజేపీ అప్రకటిత ఎమర్జెన్సీని అమలుచేస్తోంది. రెండూ రక్షణ కుంభకోణాలకు పాల్పడ్డాయి. బోఫోర్స్‌తో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోయినట్లే.. రాఫెల్‌తో బీజేపీ మట్టికొట్టుకుపోతుంది. గతంలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నాం. మా పార్టీ ఓట్లు ఆ పార్టీకి పడ్డాయి. కానీ, ఆ పార్టీ ఓట్లు బదిలీ కాలేదు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని మేం లాభపడింది లేదు. కానీ, ఎస్పీ-బీఎస్పీ మధ్య ఓట్ల బదిలీ పక్కాగా జరుగుతుంది" అని బీఎస్పీ అధినేత్రి మాయావతి విరుచుకుపడ్డారు. ఎస్పీతో పొత్తును ప్రకటించిన తర్వాత ఆమె అఖిలేశ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశాన్ని ఏళ్లతరబడి కాంగ్రెస్ పాలించిందని, దాని పాలనలో పేదరికం, నిరుద్యోగం, అవినీతి పెరిగాయని మండిపడ్డారు.



లఖ్‌నవ్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ, బీఎస్పీ నేతలు మాయావతి, అఖిలేష్‌యాదవ్

గురుశిష్యులకునిద్ర లేని రాత్రుళ్లే

యూపీలో ఎస్పీ-బీఎస్పీ పొత్తు గురుశిష్యుల (నరేంద్ర మోదీ, అమిత్ షా)కు నిద్ర లేని రాత్రుల్ని మిగులుస్తుందని మాయావతి వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని నామరూపాల్లేకుండా చేస్తామన్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లను చీల్చడమే ధ్యేయంగా ప్రగతిశీల సమాజ్‌వాదీని ఏర్పాటు చేసిన శివపాల్ యాదవ్‌పై బీజేపీ విచ్చలవిడిగా ఖర్చు చేస్తోందని, ఆ సొమ్ములన్నీ మురుగు కాల్వలో పోసినట్లేనని అన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లోనూ పొత్తు

ఎస్పీ-బీఎస్పీ పొత్తు సుదీర్ఘకాలం కొనసాగుతుందని మాయావతి ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమ పొత్తు కొనసాగుతుందని చెప్పారు.

మాయావతిని అవమానిస్తే నన్ను అవమానించినట్లే: అఖిలేశ్

మాయావతిని అవమానిస్తే తనను అవమానించినట్లేనని, ఆమెను గౌరవిస్తే తనను గౌరవించినట్లేనని అఖిలేశ్ వ్యాఖ్యానించారు. పశ్చిమ యూపీలో ఆర్ఎల్డీతో సీట్ల సర్దుబాటుపై సరైన సమయంలో స్పందిస్తామన్నారు. మీ కూటమికి మాయావతి ప్రధాని అభ్యర్థిగా ఉంటారా? అని ప్రశ్నించగా.. ఇప్పటికే యూపీ చాలామంది ప్రధాన మంత్రులను ఇచ్చిందని, తదుపరి ప్రధాని కూడా యూపీ నుంచే ఉంటారని చెప్పారు. తాను ఎవరికి మద్దతు ఇస్తానో మీరే చూస్తారని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. బీజేపీపై నిఘా వేసి ఉంచాలని కార్యకర్తలను కోరారు.



సీబీఐ ఎందుకు వద్దు?: మోదీ

న్యూఢిల్లీ, జనవరి 12 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం ఢిల్లీలో జరిగిన బీజేపీ జాతీయ సమావేశం వేదికగా.. చంద్రబాబు ప్రభుత్వం తీసుకొన్న ఇటీవలి నిర్ణయాలపై ధ్వజమెత్తారు. తమ రాష్ట్రాల్లోకి సీబీఐ ప్రవేశాన్ని నిరాకరించాలన్న చంద్రబాబు, మమతా బెనర్జీ సర్కారుల నిర్ణయంపై ఆయన పరుష వ్యాఖ్యలు చేశారు. "అంత భయపడేంత తప్పు వారు ఏం చేశారు? ఇప్పుడు సీబీఐని నిరాకరించారు.. రేపు మరికొన్ని సంస్థలను రానీయమంటారు.. సైన్యం, పోలీసులు, సుప్రీంకోర్టు, ఎన్నికల సంఘం, కాగ్.. ఇలా ప్రతిదీ వారి దృష్టిలో తప్పుడు సంస్థే. వారు మాత్రమే సచ్ఛీలురు" అని ఎద్దేవా చేశారు. తాను గుజరాత్ సీఎంగా ఉండగా, తొమ్మిది గంటలపాటు సిట్ కార్యాలయంలో విచారణను ఎదుర్కొన్నానని మోదీ గుర్తు చేశారు. ఆయనతో కలిసి వేదిక పంచుకొన్న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కూడా.. సీఎం చంద్రబాబు తదితర మూడో కూటమి నేతలను ఉద్దేశించి, తీవ్రభాషను ఉపయోగించారు. "కూటమికి నాయకులుగా ఎవరు ఉంటారు? బెంగాల్ దీదీయా (మమత), ఆంధ్రప్రదేశ్ బాబా (చంద్రబాబు), యూపీ బెహన్‌జీయా (మాయావతి)?" అని ఎద్దేవా చేశారు.

బహుజన సమాజ్‌వాదీ

యూపీలో కొత్త పొత్తు పొడుపు

లఖ్‌నవూ, జనవరి 12: సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ సింగ్ యాదవ్.. బీఎస్పీ అధినేత్రి మాయావతి... రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని శనివారం సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. యూపీలో మొత్తం 80 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. వాటిలో, యూపీఏ అధినేత్రి సోనియా ప్రాతినిధ్యం వహించే రాయ్‌బరేలీ, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహించే అమేఠీల్లో అభ్యర్థులను నిలపరాదని నిర్ణయించారు. మిత్రపక్షాలకు మరో రెండు సీట్లను కూడా వదిలేశారు. వాటి పేర్లను వెల్లడించలేదు. కానీ, ఆర్ఎల్డీతో చర్చలు సాగుతున్నట్లు తెలిసింది. మిగిలిన 76 సీట్లనూ చెరిసగం పంచుకున్నారు. ఒక్కో పార్టీ 38 సీట్లలో బరిలోకి దిగనున్నాయి. వాస్తవానికి, యూపీలో కాంగ్రెస్‌తో కలిసి కూటమి ఏర్పాటు చేస్తారని ప్రచారం జరిగింది. కానీ, కాంగ్రెస్‌ను పక్కనబెట్టి, ఎస్పీ, బీఎస్పీ మాత్రమే పొత్తు పెట్టుకున్నాయి. ఆ పార్టీ కంచుకోటలను మాత్రం వదిలేశాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో ఏకంగా 71 సీట్లను బీజేపీ; మరో రెండు సీట్లను దాని మిత్రపక్షం అప్నాదళ్ కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఎస్పీ ఐదు సీట్లలో; కాంగ్రెస్ రెండు సీట్లలో గెలిచినా.. బీఎస్పీ ఒక్కటంటే ఒక్క సీటును దక్కించుకోలేకపోయింది. అనంతరం, జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ మూడింట రెండు వంతుల మెజారిటీతో బీజేపీ ఘన విజయం సాధించింది. అక్కడి 375 సీట్లలో బీజేపీ 312 సీట్లను దక్కించుకుంటే.. ఎస్పీ 47; బీఎస్పీ కేవలం 19 సీట్లలోనే గెలిచాయి. దాంతో, ఎవరికివారు ఒంటరిగా బరిలోకి దిగితే, బీజేపీని ఓడించడం సాధ్యం కాదని ఎస్పీ, బీఎస్పీ, కాంగ్రెస్ నిర్ణయించాయి. ఆ తర్వాత లోక్‌సభ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ఎస్పీ-బీఎస్పీ పొత్తు పెట్టుకుని బరిలోకి దిగాయి. బీజేపీ కంచుకోట, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రాతినిధ్యం వహించిన గోరఖ్‌పూర్ సహా పూల్పూర్, కైరానాల్లో బీజేపీని మట్టి కరిపించాయి. దాంతో, బీజేపీని ఓడించడానికి లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడిగానే బరిలోకి దిగాలని ఆయా పార్టీలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా, ఇటీవల ఢిల్లీలో ఇరు పార్టీల నేతలూ చర్చలు జరిపారు. తమ పొత్తు ఖరారైనట్లు శనివారం ప్రకటించారు. ఆ రెండు పార్టీలూ కలిసి పోటీ చేయడం 25 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి. అయోధ్య ఉద్యమం తీవ్రస్థాయిలో జరిగిన 1993లోనూ ఈ రెండు పార్టీలూ పొత్తు పెట్టుకున్నాయి.

పొత్తుకు స్వాగతం : మమత

న్యూఢిల్లీ, జనవరి 12 : ఎస్పీ, బీఎస్పీ పొత్తును పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్వాగతించారు. ఈ మేరకు ఆమె ట్విటర్‌లో పేర్కొన్నారు. యూపీలో ఎస్పీ, బీఎస్పీ కలిస్తే బీజేపీని మట్టికరిపించవచ్చని ఇంతకుముందు తాను చేసిన సూచనను ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు.

21 నెలలుగా సంద్రంలోనే

- ముగ్గురు భారతీయ నౌకా సిబ్బంది దుస్థితి
- కేంద్రానికి లేఖలు రాసినా స్పందన కరువు

హైదరాబాద్, జనవరి 12: ఇద్దరు ఆంధ్రులు సహా ముగ్గురు భారతీయ నౌకా సిబ్బంది సముద్రంలో చిక్కుకుపోయారు. ఇంధనం సరఫరా చేసే వీరి నౌక ఎంటీ తమీమ్‌ను గత 21 నెలలుగా షార్జాలో లంగరు వేసి నిలిపి ఉంచారు. వారిని ఇంటికి పంపించేందుకు యాజమాన్యం అనుమతి ఇవ్వకపోవడంతో వారు స్వదేశానికి తిరిగి రాలేక నౌకలోనే దుర్భర స్థితిలో జీవితం గడుపుతున్నారు. గత 17 నెలలుగా వారికి జీతాలు కూడా ఇవ్వట్లేదు. దుబాయికి చెందిన ఎలైట్ వే మెరైన్ సర్వీసెస్ వీరిని ఉద్యోగాల్లో నియమించింది. బాధితులు ఏపీలోని శ్రీకాకుళానికి చెందిన నౌక చీఫ్ ఇంజనీర్ గొర్రెపోతు వెంకటరావు, నావికుడు చింతాడ కూర్మారావు, యూపీకి చెందిన నౌకా చీఫ్ ఆఫీసర్ ధ్రువ చంద్ర. 'చాలా దుర్భర పరిస్థితి. నౌక కూడా మంచి కండిషన్‌లో లేదు. రాత్రులు లైట్లు వెలిగించేందుకూ నౌకలో తగినంత ఇంధనం లేక చీకట్లోనే నిద్రిస్తున్నాం' అని ఓ ఆంగ్ల పత్రికకు ఫోన్‌లో వారు తెలిపారు. వారు ప్రధానమంత్రి కార్యాలయానికి, విదేశాంగమంత్రి సుష్మాస్వరాజ్‌కు, కేంద్ర నౌకాయాన, విదేశాంగ మంత్రిత్వశాఖలకు లేఖలు రాసినా ఇప్పటి వరకు ఏ విధమైన సాయమూ చేయలేదు. 'వండుకోడానికి కొన్ని ఆహారపదార్థాలు ఇచ్చారు. కనిష్ఠ ఆహారంతో జీవితం వెళ్లదీస్తున్నాం. సముద్రంలో ఇరుక్కుపోయాం. ఇళ్లకు వెళ్లిపోయేందుకు అనుమతి ఇవ్వట్లేదు. కోర్టు పరిధిలో ఉందంటూ యాజమాన్యం స్పందించట్లేదు' అని కూర్మారావు చెప్పారు. నౌకలో అగ్నిప్రమాదం కూడా జరిగినట్టు తెలిసింది. అయితే వారు దాన్ని ఆర్పివేయగలిగారు. 'అగ్నిమాపక పరికరాలు కూడా సరైన కండిషన్‌లో లేవు. మా మనుగడ ప్రశ్నార్థకంగా ఉంది' అని ధ్రువ చంద్ర పేర్కొన్నారు. అంతర్జాతీయ హక్కుల సంస్థ 'జస్టిస్ అప్‌హెల్డ్'కు చెందిన షాహీన్ సయ్యద్ ఈ వ్యవహారాన్ని యూఏఈ అధికారులతోపాటు, భారత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. 'వారేమీ యుద్ధ ఖైదీలు కాదు. ఏ తప్పూ చేయకుండానే సముద్రంలో ఇరుక్కుపోయిన బాధితులు' అని సయ్యద్ పేర్కొన్నారు.



పులివెందుల చర్చిలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థన చేస్తున్న జగన్

ప్రజల ఆదరాభిమానాలు మరువలేను: జగన్

- సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు
- వైఎస్సార్ ఘాట్‌లో తండ్రికి నివాళులు

పులివెందుల, జనవరి 12: "రాష్ట్ర ప్రజలు మా కుటుంబంపై చూపుతున్న ఆదరాభిమానాలను మేం ఎప్పటికీ మరిచిపోలేం. వారందరికీ మా కుటుంబం వెన్నుదన్నుగా నిలుస్తుంది" అని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రజాసంకల్ప యాత్ర చేపట్టిన జగన్ సుమారు 14 నెలల తరువాత తిరిగి పులివెందుల వచ్చారు. దీనితో ఆయన ఇంటి నుంచి సీఎస్ఐ చర్చి వరకూ ప్రజలు పెద్ద ఎత్తున కూడారు. సీఎస్ఐ చర్చిలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. అనంతరం ఇడుపులపాయకు బయలుదేరి వెళ్లారు. తల్లి విజయలక్ష్మి, సోదరి షర్మిల, సతీమణి భారతి, మాజీ ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తదితర కుటుంబ సభ్యులు, నేతలతో కలిసి వైఎస్సార్ ఘాట్ వద్దకు చేరుకున్నారు. తండ్రి సమాధికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. అప్పటికే అక్కడకు చేరుకున్న అనంతపురం జిల్లా మాజీ ఎమ్మెల్యే గురునాథరెడ్డి, పలువురు మండల స్థాయి నేతలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ జగన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

వ్యర్థం.. వ్యర్థం కాదిక!


ఇస్రో సరికొత్త ప్రయోగం.. మరో పనికి ఉపయోగపడేలా రాకెట్ తుది దశ పరికరం

- రోదసిలోనే 6నెలలపాటు వినియోగం
- పీఎస్ఎల్వీ-సీ44తో శ్రీకారం
- ఈ నెల24న దూసుకెళ్లనున్న రాకెట్

శ్రీహరికోట, జనవరి 12: కక్ష్యలోకి ఉపగ్రహాలను ప్రవేశపెట్టిన తర్వాత రాకెట్‌లోని తుది దశ పరికరం అంతరిక్షంలోనే వ్యర్థంగా మిగిలిపోతుంది. ఇకపై అలా జరగకుండా ఆ పరికరం మరో పనికి ఉపయోగపడే అద్భుత కార్యక్రమానికి ఇస్రో శ్రీకారం చుట్టింది. ఆ వ్యర్థాలే ఖగోళ ప్రయోగాలు, పరీక్షలకు వేదికగా చేసుకోబోతుంది. దీనికి పీఎస్ఎల్వీ రాకెట్‌ను శాస్త్రవేత్తలు ఎంపిక చేసుకున్నారు. నెల్లూరు జిల్లాలోని షార్ కేంద్రం నుంచి ఈ నెల 24వ తేదీన ప్రయోగించే పీఎస్ఎల్వీ-సీ44 రాకెట్‌తో దీనికి నాంది పలుకుతున్నారు. ఈ రాకెట్ ద్వారా మైక్రోశాట్ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేరవేస్తారు. అనంతరం ఈ రాకెట్ చివరి దశ పరికరాన్ని కూడా అదే కక్ష్యలో ఉండేలా 6 నెలలపాటు నియంత్రిస్తారు. విద్యార్థులు, శాస్త్రవేత్తలు, దీని ఆధారంగా అంతరిక్ష పరిశోధనలు చేసుకునే వీలు కల్పించనున్నట్లు ఇస్రో చైర్మన్ డాక్టర్ కె.శివన్ తెలిపారు.

రాకెట్ పని తీరు ఇలా..!

పీఎస్ఎల్వీ రాకెట్ 4 దశలతో పని చేస్తుంది. ఒకటి, మూడు దశలు ఘన ఇంధనంతో, రెండు, నాలుగు దశలు ద్రవ ఇంధనంతో రాకెట్‌ను అంతరిక్షంలోకి దూసుకెళ్లేలా చేస్తాయి. ఒక్కో దశ తన పని పూర్తిచేసుకుని విడిపోతూ ఉంటుంది. ఒకటి నుంచి మూడు దశల పరికరాలు విడిపోయి భూ వాతావరణంలోకి ప్రవేశించి దగ్ధమవుతాయి. రాకెట్‌లో కీలకమైన చివరి దశ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి చేర్చి విడిపోతుంది. ఈ పరికరం అంతరిక్షంలోనే వ్యర్థంగా ఉంటూ కొద్ది కొద్దిగా కిందకు జారి చివరకు భూ వాతావరణంలోకి ప్రవేశించగానే దగ్ధమవుతుంది. తాజా ప్రణాళికలో భాగంగా పీఎస్ఎల్వీ-సీ44 రాకెట్ నాలుగో దశలో ఇస్రో చిన్నమార్పు చేసింది. విద్యుదుత్పత్తి చేసే ఓ సోలార్ ప్యానల్‌తో పాటు బ్యాటరీలను ఇందులో పొందుపరిచింది. ఫలితంగా ఉపగ్రహాన్ని విడిచిపెట్టిన తర్వాత ఈ 4వదశ భూకేంద్రాలతో అనుసంధానమై ఉంటుంది. 6 నెలలపాటు కక్ష్యలోనే ఉంటుంది. ఖగోళ పరిశోధనలు చేసే విద్యార్థులతోపాటు శాస్త్రవేత్తలు ఈ నాలుగో దశ రాకెట్ పరికరంతో రోదసిలోని వాతావరణం, భూ గురుత్వాకర్షణ శక్తిపై పరీక్షలు చేసే వీలు కల్పిస్తారు. అమెరికాలోని ప్రైవేట్ ఏజెన్సీ స్పేస్ ఎక్స్ ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉంది.



'సోమశిల'కు అటవీ అనుమతులు

న్యూఢిల్లీ, జనవరి 12(ఆంధ్రజ్యోతి): సోమశిల ప్రాజెక్టుకు ఎట్టకేలకు కేంద్ర అటవీ శాఖ క్లియరెన్స్ లభించింది. 1016 హెక్టార్ల అటవీ భూమిని కాల్వల తవ్వకానికి ఉపయోగించుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సూత్రప్రాయంగా ఆమోదించాలని అటవీ సలహా మండలి (ఎఫ్ఏసీ) కేంద్ర పర్యావరణ, అటవీ శాఖకు సిఫారసు చేసింది. ఈ ప్రాజెక్టును 1980కు ముందే ప్రారంభించామని, 1996-97లో ప్రాజెక్టుకు ప్రతిపాదించిన భూముల్లోని కొంత భాగంలో వన్యప్రాణి అభయారణ్యానికి ప్రకటించారని తెలిపింది. ఈమేరకు రాష్ట్ర అటవీ శాఖకు చెందిన అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటివ్, రాష్ట్ర అటవీ సలహా మండలితో సంప్రదింపులు జరిపాక 1016 హెక్టార్ల భూమిని ప్రాజెక్టు కోసం వినియోగించుకోడానికి అనుమతులు ఇవ్వాలని కమిటీ స్పష్టం చేసింది. అయితే, ఈ ప్రాజెక్టును 1980కు ముందే ప్రారంభించినట్టు ఏపీ ప్రభుత్వం పేర్కొన్నందున.. అందుకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని కోరింది. లేకుంటే అటవీ సంరక్షణ చట్టం నిబంధనలను ఉల్లంఘించినట్లు పరిగణించి, జరిమానా విధిస్తామని హెచ్చరించింది. అభయారణ్యంలో చేపట్టే ప్రాజెక్టు విలువకు ఐదు రెట్లు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. 1016 హెక్టార్ల భూమికి అటవీ అనుమతుల కోసం 12 ఏళ్లపాటు వేచి చూడాల్సి వచ్చింది. 2007లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపింది. తాజాగా అటవీ సలహా మండలి ముందుకు ప్రతిపాదనలు రాగా... సూత్రప్రాయంగా ఆమోదించాలని నిర్ణయం తీసుకుంది.

అమ్మితే అరువు.. ఉంచితే బరువు!

(మూడో పేజీ తరువాయి)

మిగిలింది. ముఖ్యంగా ఇటు కృష్ణా డెల్టా, అటు గోదావరి డెల్టాల్లో రైతులకు కష్టమొచ్చింది. పట్టిసీమ పుణ్యమా అని.. కృష్ణా డెల్టాలో విరివిగా పండిన వరి ధాన్యాన్ని సంక్రాంతికి ఇంటికి తెద్దామనుకున్న అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లినట్లయింది. బీపీటీ, స్వర్ణ, 1061, 1074 రకాలు అధికంగా సాగు చేసిన కృష్ణా,గోదావరి డెల్టాల్లో వేసిన వరి కుప్పలు వానకు తడిసి, ధాన్యం రంగు మారింది. ఇప్పటికీ ఆవిరెత్తి ఉన్న వరి పనలను చూసి రైతులు బావురుమంటున్నారు. వర్షాలకు తడిసి, రంగు మారిన ధాన్యాన్ని అమ్ముకోలేకపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ వరి ధాన్యం క్వింటా రూ.1770, సాధారణ రకం రూ.1750గా మద్దతు ధర ప్రకటించింది. ఆ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని 75కిలోల బస్తా రూ.1275కు కొనుగోలు చేస్తున్నారు. రంగు మారిన ధాన్యాన్ని మాత్రం రూ.వెయ్యికి కూడా కొనే నాథుడే లేదని, బస్తా రూ.700-900ల మధ్య అడుగుతున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా కౌలురైతుల పరిస్థితి దారుణంగా ఉంది. కౌలు మొత్తాలు చెల్లించాల్సి ఉండడంతో.. వ్యాపారులు అడిగిన ధరకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. ఇదే అలుసుగా కొందరు మిల్లర్లు ధాన్యాన్ని అతి తక్కువ ధరకు అడుగుతున్నారని రైతులు వాపోతున్నారు. ధాన్యం తీసుకుంటాంగానీ.. సొమ్ము ఆలస్యంగా మరికొందరు చెబుతున్నారని రైతులంటున్నారు. ఇప్పటికే నూర్పిళ్లు చేసిన రైతులు రంగుమారిన ధాన్యాన్ని నిల్వ చేస్తే తర్వాత అసలెవరూ కొనరని భయపడుతున్నారు. దీంతో అరువుకు అమ్మలేక, అలా అని నిల్వ ఉంచుకోలేక రైతులు సతమతమవుతున్నారు. కృష్ణా డెల్టాలో 2018లో పట్టిసీమ జలాలతో సార్వా సాగు ఆశాజనకంగా సాగింది. ఎకరానికి 45 బస్తాల పైబడి దిగుబడి వస్తోంది. కానీ పెథాయ్ తుఫాన్‌కు ముందు కోసి కుప్పలేసిన వరి వర్షాలకు కొంత తడిసింది. ఇలా ఒక్క కృష్ణా జిల్లాలోనే 60నుంచి70వేల హెక్టార్ల వరి పంట తడిసిందని అంచనా వేస్తున్నారు. ధాన్యం రంగు తగ్గుదల 3% వరకు ప్రభుత్వ సంస్థలు కొనుగోలు చేస్తుంటాయి. కానీ కృష్ణా డెల్టాలో ధాన్యం తగ్గుదల 40-50% పైనే ఉంటోందని కొందరు వ్యాపారులు చెబుతున్నారు. ప్రభుత్వరంగ సంస్థలు గానీ, ప్రైవేటు వర్తకులు గానీ ధాన్యం కొనే దిక్కులేక అన్నదాతలు అలమటిస్తున్నారు. తడిసిన కుప్పల్లో ధాన్యం రంగు మారుతుందన్న భయంతో ఉన్న కొంత మంది రైతులు ఆదరాబాదరాగా కుప్పలు నూర్చి మిల్లులకు తరలిస్తున్నారు. సంక్రాంతి తర్వాత దాదాపు అందరూ నూర్చేస్తారని చెబుతున్నారు. కాగా, పెథాయ్ తుఫాన్ వల్ల తడిసి రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వ రంగ సంస్థలు కొనాలని రాష్ట్ర తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



ట్రంప్‌పై పోటీ చేస్తా: తులసి

వాషింగ్టన్, జనవరి 12: రానున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తాను డెమోక్రటిక్ పార్టీ తరపున పోటీచేస్తానని అమెరికా కాంగ్రెస్‌లో మొదటి హిందూ చట్టసభ్యురాలు తులసీగ్యాబార్డ్ ప్రకటించారు. 2020లో జరగనున్న ఎన్నికల్లో తాను డోనాల్డ్ ట్రంప్‌పై పోటీ పోటీచేస్తానని.. తన అభ్యర్థిత్వం వివరాలను మరో వారంలో ప్రకటిస్తానని ఆమె శనివారం వెల్లడించారు. ఆమె తండ్రి మైక్‌గ్యాబార్డ్ కేథలిక్ కాగా.. తల్లి కరోల్ పోర్టర్ గ్యాబార్డ్ హిందువు. 37 ఏళ్ల తులసి జన్మతః హిందువు కాకున్నా.. చిన్నతనంలోనే హిందూమతాన్ని స్వీకరించారు. ఇరాక్ యుద్ధం సమయంలో ఆమె అమెరికా సేనల తరపున పోరాడారు. 2012లో హవాయి నుంచి మొదటిసారి చట్టసభ్యురాలిగా ఎన్నికయ్యారు. అమెరికా కాంగ్రెస్‌లో అడుగు పెట్టిన తొలి హిందువుగా గుర్తింపు పొందారు. భగవద్గీతపై ప్రమాణం చేసి, ఆమె సెనెటర్‌గా బాధ్యతలు స్వీకరించారు. హవాయి నుంచి వరుసగా నాలుగు సార్లు ఎన్నికయ్యారు. భగవద్గీత ద్వారా తనకు ప్రశాంతత లభిస్తుందని ఆమె తరచూ చెబుతుంటారు. భారత ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు.. ఆయనకు భగవద్గీతను బహుమతిగా అందజేశారామె. అధ్యక్ష ఎన్నికల్లో తులసి విజయం సాధిస్తే.. మొదటి క్రైస్తవేతర అధ్యక్షురాలిగా గుర్తింపు పొందనున్నారు.

కోటా బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

- చట్టంగా మారిన 10% రిజర్వేషన్

న్యూఢిల్లీ, జనవరి 12: ఆర్థిక బలహీన వర్గాలకు 10% రిజర్వేషన్ బిల్లు చట్టరూపం దాల్చింది. ఈ బిల్లుకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శనివారం ఆమోదముద్ర వేశారు. ఈ బిల్లును పార్లమెంటులోని ఉభయ సభలు ఇటీవల భారీ మెజారిటీతో ఆమోదించిన విషయం తెలిసిందే. దీన్ని మోదీ సర్కారు ఎన్నికల ఎత్తుగడగా విపక్షాలు మండిపడ్డాయి. దేశంలో నిరుద్యోగం తీవ్రంగా ఉండటం, వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి నిరుద్యోగుల నుంచే సమస్యలు ఎదురవుతాయన్న నివేదికల వల్లే ఈ నిర్ణయమని ఆరోపించాయి.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., printed at Aamoda Press, H.No.5-9-287/10 & 11, Plot No. 53 & 54, Prasanth Towers, Rajeev Gandhi Nagar, Moosapet, Balanagar (Mandal), Kukatpally Municipality, Ranga Reddy District and Published at Plot No.76, Ashwini Layout, Huda Heights, Road No.70, Jubilee Hills, Hyderabad-500033. Editor: K. Srinivas. Fax No. 23558288, Phone No: 23558233 / 44 / 55, Regd. No.H/HD 674, RNI No.44903 / 86. Managing Director: Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.